అమృతాంజనము
ఒక్క నాటులను చప్పున తగ్గించే చల్లని మందు

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాద్ గురువారం 28-5-87 సంపుటం : 74 సంచిక : 57 పుటలు : 8 వెల : 90 పైసలు

అడ్మిషన్లు ప్రారంభమైనవి/ స్కూలు పునఃప్రారంభం: 10-6-87
శ్రీవిద్యావిహార్ (రజిస్టర్డు)
SRI VIDYA VIHAR PUBLIC SCHOOL [REGD]
(ఆదర్శ గురుకుల విద్యాసంస్థలు)
లలితానందనగర్, రింగ్‌రోడ్, గుంటూరు-522006. Ph. 31084(ఆఫీ)3977(రెసి)
బ్రాంచి దాసరివారితోట, సూర్యారావుపేట విజయవాడ-2
* ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో నర్సరీ నుండి 10 వతరగతి వరకు *
ఇంకమా కోరుకొండ సైనిక స్కూలు
సహోదయా పాఠశాలలు, పబ్లిక్ స్కూళ్ళ
స్కాలర్‌షిప్ పరీక్షలు, డెహరాడూన్
మిలటరీ స్కూలు, రాష్ట్ర గురుకుల పాఠశాలల
ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ/
* స్థానికులకు బస్ సౌకర్యము కలదు/
రజతోత్సవ సంవత్సరము [1962-1987]

ఫెయిర్ ఫాక్స్‌తో ఒప్పందం రద్దు

న్యూఢిల్లీ, మే 27 :

మాజీ ఆర్థిక, రక్షణ మంత్రి శ్రీ వి. పి. సింగ్ కేంద్ర మంత్రి వర్గం' నుంచి నిష్క్రమించడానికి కారణమైన వివాదంలో ప్రముఖ పాత్ర వహించిన అమెరికన్ డిటెక్టివ్ సంస్థ 'ఫెయిర్ ఫాక్స్'లో వున్న ఒప్పందాన్ని రేపా సంబంధాన్ని రద్దు చేసినట్టు ప్రభుత్వం బుధవారం నాడు ప్రకటించింది.

'ఫెయిర్ ఫాక్స్'తో 'ఒప్పందం' అని చెప్తున్న సంబంధాన్ని తక్షణం రద్దు చేస్తున్నట్టు ఆర్థిక మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది.

ఈ నిర్ణయాన్ని ఆ సంస్థకు కేబుల్ ద్వారా తెలియచేశామని అధికార ప్రతినిధి ఒకడు చెప్పాడు.

'ఫెయిర్ ఫాక్స్' సంస్థ నుంచిగాని దాని అధికారులనుంచిగాని ఇప్పటివరకు ప్రభుత్వానికి ఎలాంటి సహకారం అందలేదని రికార్డుల పరిశీలనలో వెల్లడయిందని అమెరికన్ రసాయనాల కంపెనీ, డూపాంట్,నుంచి తమకు అందిన కొన్ని డాక్యుమెంట్లను మాత్రమే 'ఫెయిర్‌ఫాక్స్'ధారత ప్రభుత్వానికి పంపిందని ఆర్థిక మంత్రిత్వశాఖ తన పత్రికా ప్రకటనలో వివరించింది.

విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు పన్నులు ఎగవేయడం గురించి సమాచారం సేకరణకు ప్రభుత్వం 'ఫెయిర్ ఫాక్స్'ను నియమించినట్టు చెప్తున్నారు. 'ఫెయిర్ ఫాక్స్'తో ప్రభుత్వం పెట్టుకున్న 'సంబంధం ఎటువంటిది అనే అంశంపై కూడా వివాదం నడిచింది.

'ఫెయిర్ ఫాక్స్' కంపెనీ అధ్యక్షుడు శ్రీ మైకేల్ హెచ్‌మన్ ఉరఫ్ డా॥ హోంపితోగాని, శ్రీ గార్డన్ అండ్రూ మెకెల్‌తోగాని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కుదుర్చుకున్న, లేదా కుదుర్చుకున్నారనిచెప్తున్న సంబంధాన్ని కూడా ప్రభుత్వం రద్దు చేసింది.

'ఫెయిర్‌ఫాక్స్'తో ఒప్పందం పార్లమెంటు ఉభయ సభల్లో, దేశంలో పెద్ద అలజడి సృష్టించింది. ఒప్పందానికి కారకుడయిన అధికారి శ్రీ భూరేలాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నుంచి బదిలీ చేశారు. ఆర్థిక మంత్రి ఈ ఒప్పందానికి తన వంతు బాధ్యతను అంగీకరిస్తున్నానని శ్రీ వి. పి. సింగ్ పార్లమెంటులో చెప్పారు.

ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ బ్రహ్మదత్ పార్లమెంటులో చప్పున సమాధానమిస్తూ, 'ఫెయిర్ ఫాక్స్'ను ప్రభుత్వం అధికారికంగా దర్యాప్తుకు నియమించలేదని 'ఇన్‌ఫార్మర్'గా మాత్రమే తీసుకున్నదని అన్నారు.

'ఫెయిర్‌ఫాక్స్' వ్యవహారంగురించి విచారణకు నియమించబడిన శకర్దార్ కమీషన్ ఈ సంస్థతో ప్రభుత్వం కుదుర్చుకున్న 'అవగాహన' ఏలాంటిది అనే అంశం కూడా నిర్ధారించవలసి వున్నది.

హెచ్‌మన్ ఖండన

'డూపాంట్' కంపెనీ నుంచి అందిన కొన్ని డాక్యుమెంట్లు సంపదు మినహా 'ఫెయిర్‌ఫాక్స్' భారత ప్రభుత్వానికి పేరే ఏ సమాచారమూ పంపలేదని ఢిల్లీలో వెలువడిన ప్రకటనను ఫెయిర్‌ఫాక్స్ అధ్యక్షుడు శ్రీ హెచ్‌మన్ ఖండించారు. ఎంతో ప్రాముఖ్యం గల సమాచారం తాము అందిస్తూ వచ్చామని ఆయన అన్నారు. 'ఫెయిర్ ఫాక్స్'ను భారత ప్రభుత్వం నియమించలేదని 'ఇన్‌ఫార్మర్'గా మాత్రమే తీసుకున్నదని భారత ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ బ్రహ్మదత్ ఇటీవల పార్లమెంటులో చేసిన ప్రకటనను శ్రీ హెచ్‌మన్ మళ్ళీ ఖండించారు. భారత ప్రభుత్వం దర్యాప్తు నిమిత్తం తమను నియమించినట్టు రికార్డు చూస్తే తెలుస్తుందని ఆయన అన్నారు.

2వ రోజు 38మంది గైరు హాజరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 27 :

'మినీమహానాడు' రెండవ రోజు సమావేశానికి ఘట్టయ్య ఎనిమిదిమంది శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు హాజరవలేదు. హాజరవని ఈ సభ్యుల ప్రాధాన్యతను భవిష్యత్‌లో క్రమంగా తగ్గించి ఏదో ఒక తీరుగా చర్యతీసికోవాలని పార్టీ నాయకత్వం యోచిస్తోంది.

బుధవారం సాయంకాలం తెలుగు విజయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూనే ఇవాళ్టి అజెండెన్స్ తెప్పించండి అని శ్రీ ఎన్‌టిఆర్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రబాబు నాయుడును ఆదేశించాడు. దాంతో వెంటనే కార్యదర్శి శ్రీ అరవం మోహనరావు హాజరుకాని సభ్యులు ఆచితాను శ్రీ చంద్రబాబు కివ్వగా ఆయన దానిని శ్రీ ఎన్‌టిఆర్‌కు అందజేశాడు.

ఆ జాబితాలో "హాజరుకానిసభ్యులు 38 మంది" అని రాసి వుంది. అందులోనే స్పీకర్ జి. నారాయణరావు, డిప్యూటీ స్పీకర్ శ్రీ సూర్యనారాయణరాజు పేర్లు రాసి వుండగా శ్రీ చంద్రబాబు కొట్టివేశారు.

ఇది ఇలావుండగా హాజరు కాని పార్లమెంటు సభ్యులో సర్వ శ్రీ పూసపాటి అనందగజపతిరాజు బి. బుర్లిరామయ్య, దెబ్బాడపాటిరెడ్డి విదేశాలకు వెళ్ళారట). బి. సత్యనారాయణ రెడ్డి, అయ్యపురెడ్డి, పద్దూరు సుబ్బారెడ్డి, గొట్టె భూపతి, శ్రీమతి టి. కల్పనాదేవీతో సహా మరికొందరు వున్నారు.

ఇదే విధంగా కడప జిల్లా నుంచి శాసన సభ్యుడు శ్రీ రమురామిరెడ్డి, కర్నూలు జిల్లా నుంచి శ్రీ బుడ్డా వెంగళరెడ్డి, వరంగల్ జిల్లా నుంచి శ్రీయుతులు బి. రాజయ్య, అజ్మీరా చందూలాల్‌తో పలువురు శాసనసభ్యులు హాజరవలేదు.

సైర్‌హాజరైన వారికి వచ్చేఎన్నికల్లో టికెట్లు ఇవ్వరాదనే నిర్ణయాన్ని నాయకత్వం తీసికోనున్నట్లు తెలిసింది.

శ్రీలంకకుభారత్ తీవ్ర హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 27 :

ఉప్పాన ద్వీపకల్పంపై శ్రీలంక భద్రతదళాలు జరిపే నూతన సైనిక దాడి పరిణామాలు ఘోరంగా వుంటాయని భారత్ బుధవారం శ్రీలంక ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

శ్రీలంక ప్రభుత్వం తన దాడిని ఆపివేసేట్లు మూడవసారిగా తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం.జి. రామచంద్రన్ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీని కోరాడు.

ఉప్పాన్పై త్రివిధ బలాల దాడి వలన 120 మందికి పైగా చనిపోయినట్లు అంచనా.

సంప్రదింపులు జరుపుతూ వ్యక్తం చేస్తూ ప్రకటనలు చేసినా కూడా తమిళ ప్రాంతం ఉప్పాన్పై ప్రభుత్వదళాలు క్రొత్తగా ప్రారంభించిన దాడి పిదేశ వస్త్రం ప్రాముఖ్యం పెరుగుతోందనడానికి నిదర్శనంగా భారత ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొన్నది. దీనివలన ఆ ప్రాంతంలో శాంతి స్థిరత్వాలకు చెడద ఏర్పడుతోందని తెలిసింది.

కొంతకాలంగా చర్య మూలంగా భారతీయ శరణార్థులవలన యింకా ఎక్కువ పుడుతుందని అందోళన తెలుపుతూ యిప్పటికి 130 పేలు మంది ఆత్రయం పొందారని వివరించింది.

సంప్రతింపుల పంథానే అనుసరిస్తూ మని యిదివరలో అధికార ప్రకటనలు చేసినప్పటికి ఉప్పాన్ ద్వీపకల్పంలో శ్రీలంక భద్రతదళాలు పెద్ద ఎత్తున దాడులు జరపడాన్ని భారత్ తీవ్రంగా ఖండించిందని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

శ్రీలంక తీసుకున్న ఈ నూతన చర్యవల్ల భారత్‌లో ఈవరకే వున్న 130పేలు మంది కాందిశీకులకు తోడు మరింతమంది కాందిశీకులు వచ్చి చేరుతారని భారత్ తన ఆందోళనను వెల్లడించింది.

శ్రీలంక ప్రభుత్వ చర్య వల్ల పాడుకు సంబంధించే రష్టాలు, నష్టం వల్ల భారత్ తన తీవ్ర ఆందోళనను, విచారాన్ని వెల్లడించింది.

జైల్‌సింగ్‌తో సంజీవరెడ్డి సమావేశం

న్యూఢిల్లీ, మే 27 :

మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవ రెడ్డి బుధవారం రాష్ట్రపతి శ్రీ జైల్ సింగ్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

వారి సమావేశం అరగంటసేపు జరిగింది. శ్రీ సంజీవరెడ్డి మంగళవారం ఇక్కడికి వచ్చారు.

దేశీయాంగమంత్రి శ్రీ బూటాసింగ్ కూడా రాష్ట్రపతిని కలుసుకుని అల్లర్లు జరుగుతున్న మీరట్, ఢిల్లీల లోని ప్రస్తుత పరిస్థితిని గురించి తెలియచేశారు.

చండీగర్, మే 27 :

హర్యానాలో జింద్ జిల్లాకు చెందిన సదర్దాన్ శాసన సభ నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 103 మందిఅభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

8మందికి ఉద్వాసన ?

మంత్రివర్గంలో మార్పులపై తర్జన భర్జన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మే 27 :

సహకార సంస్థల ఎన్నికలు పూర్తయిన తర్వాతగానీ లేదా ఆలోపు గానీ రాష్ట్ర మంత్రివర్గంలో మార్పులు చేర్పులు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. 'మినీ మహానాడు' ఒకవైపు జరుగుతుండగానే మరోవైపు తె. దే. పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి శ్రీఎన్టీ రామారావు, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు, మరికొందరు పార్టీ ప్రముఖులు లోటి ఈ విషయమై చర్చించినట్లు తెలిసింది.

సుమారు 8 మంది మంత్రులను మంత్రివర్గం నుంచి తొలగించి ఇటీవల రాజీనామా చేసిన శ్రీ గారి ముద్దుకృష్ణమనాయుడులో సహా మరికొందరు కొత్త వారిని చేర్చుకోవాలని ఆయన యోచిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి పెట్టిలించి నప్పుడు పార్టీ ప్రధాన కార్యదర్శిలో సహా మరికొందరు పార్టీ ప్రముఖులు సుముఖతను వ్యక్తం చేశారట.

మంత్రివర్గంలో ఎలాటి మార్పులు చేర్పులు జరిగినప్పటికి ఇందులోకులాలే ప్రాధాన్యత వహించే అవకాశం లేకపోలేదని తె.దే.పార్టీ వర్గాలద్వారా తెలిసింది.

ఇటీవలికాలంలో కొందరు మంత్రుల తీరు తెన్నులపై ఆయా జిల్లా శాఖల నుంచి అనేక విర్యాదులు రావటం మూలాన ప్రస్తుత మంత్రివర్గం నుంచి కొందరని తొలగించాలని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇప్పటివరకు పార్టీలో జరిగిన తర్జన భర్జనలనుబట్టి సహకార శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి కాకరి ప్రతిభా భారతి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ జి. రామారావు, గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ రాజేశం గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి, వెనుకబడిన తరగతుల శాఖ మంత్రి శ్రీ బండారు రత్నసభాపతి తదితరులను ప్రస్తుత మంత్రివర్గం నుంచి తొలగించాలనుకుంటున్నట్లు తెలిసింది.

ఆయితే పురపాలకశాఖ మంత్రి శ్రీ కిమిడి కళావెంకట్రావును మంత్రి వర్గంలో వుంచుకోవాలా వద్దా అనే విషయమై తర్జన భర్జనలు జరుపుతున్నారట.

ఇది ఇలావుండగా మంత్రివర్గంలోకి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి తీసికోవలసిన వాళ్లలో ముగ్గురు పేర్లను పరిశీలిస్తున్నారు. శ్రీ విద్యాధరరావు, శ్రీ కె. శ్రీనివాసరావు, శ్రీరామచంద్ర రాజు పేర్లు పరిశీలనలో వున్నాయనీ, వీరిలో ఎవరినో ఒకరిని మాత్రం మంత్రివర్గంలోకి తీసికోవాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారని పార్టీ వర్గాల ద్వారా వినికిడి.

గుంటూరు జిల్లాలో దాదాపుగా బలహీన పడిపోయిన తమ పార్టీకి తిరిగి జీవం పోయాలనే ఉద్దేశంలో తె.దే. అధినేత వున్నారు. గుంటూరు జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ శ్రీమతి దొడ్డవ నేని ఇందిరకు సమవుజ్జీ అయిన వ్యక్తిగా శ్రీ అన్నాబత్తుని సత్యనారాయణను భావించి మంత్రివర్గంలో తీసికొనే అవకాశం లేకపోలేదనీ, అదే తీరుగా నరసారావుపేటలో శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వర్గానికి దీటయిన వ్యక్తిగా శ్రీ కె. శివప్రసాద్‌ను భావించి మంత్రివర్గంలో తీసికోవాలనుకుంటున్నారని తెలిసింది. ఏది ఎప్పైనప్పటికి ఈసారి గుంటూరు జిల్లా నుంచి ఇద్దరిని మంత్రివర్గంలో తీసికుంటాడు.

కాగా శ్రీ రాజేశంగౌడ్ స్థానే కరీంనగర్ జిల్లా నుంచి శ్రీ ఆనందరావుకు మంత్రి పదవి ఇవ్వాలని అనుకుంటున్నాడు. వరంగల్ జిల్లాలో ఇటీవల శ్రీయుత రాజారావుపై పార్టీ కార్యకర్తల నుంచి ఫిర్యాదులు అందటంతో శ్రీ నిమ్మరాజిరెడ్డిని మంత్రివర్గంలో తీసికోవాలని యోచిస్తున్నాడు.

కాగా కడప జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు శ్రీ రాజగోపాల రెడ్డి, శ్రీ రత్న సభాపతి స్థానంలో మైదుకూరు శాసన సభ్యుణ్ణి మంత్రి వర్గంలోకి తీసికోవాలనుకుంటున్నట్లు తెలిసింది.

కృష్ణా జిల్లా నుంచి ఈసారి వెనుకబడిన తరగతుల వర్గం నుంచి ఒకరిని మంత్రివర్గంలోకి తీసికోవాలనీ, శ్రీకరణం రామచంద్రరావు నుంచి పంచాయితీరాజ్ శాఖను తప్పించి కీలకమైన శాఖను అప్పగించాలనుకుంటున్నట్లు తెలిసింది. కాగా శ్రీ వసంత నాగేశ్వరరావును హౌం నుంచి వ్యవసాయశాఖకు గానీ, పంచాయితీరాజ్ శాఖకు గానీ మార్చవచ్చు.

'ప్రజా సేవకే నా జీవితం అంకితం'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 27:

"నేనెందుకు పుట్టానో నాకేతెలియదు ఈ జీవితం ఎటువెళ్ళతుందో నాకే తెలియదు నేను రాజకీయాలలో ప్రవేశించడమనేది విధి ప్రేరణయే" ఈ వేదాంతధోరణిని వ్యక్తంచేసిందిఎవరో కాదు సాక్షాత్తు అడుకోట్ల ఆంధ్రుల ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నందమూరి తారకరామారావు.

గురువారం ఎన్‌టిఆర్‌కు 64 సంవత్సరాలు నిండుతాయి. ఈ విషయాన్ని పార్టీ నాయకులొకరు గండిపేటలో మహానాడు సమావేశాల రెండవరోజు సాయంకాలం శ్రీ ఎన్‌టిఆర్ దృష్టికి తీసుకురాగా అక్కడే నిలిచిఉన్న పత్రికావిలేకరుల వైపు తిరిగి తాను పుట్టిన రోజు జరుపుకోనని చెబుతూ "ప్రజలకు సేవ చేయడమే నా జన్మకు సాఫల్యం, గౌతమబుద్ధుడు ఎంతో సేవ చేశాడు. ఆయన మహా మనిషి. మనం చేస్తున్నది శాశ్వతం కాదు. మనం చేసింది మన తరువాత తరాలవారికి ఆదర్శంకావాలన్నదేనాజీవిత ఆశయం" అని శ్రీ ఎన్‌టిఆర్ అన్నారు.

వాతావరణం

హైదరాబాద్ :

గరిష్ఠ ఉష్ణోగ్రత	37	సె.డి.
కనిష్ఠ ఉష్ణోగ్రత	26	,,
గాలిలో తేమ	34	శాతం
విజయవాడ	39	సె.డి.
నిజామాబాదు	40	,,
కడప	40	,,
నల్గొండ	38	,,

ఓవర్ డ్రాఫ్ట్‌ల సౌకర్యం రద్దుపట్ల నిరసన

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, మే 27:

రాష్ట్ర ప్రభుత్వానికున్న ఓవర్ డ్రాఫ్టు సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం తొలగించి, ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రవత్తిడిని కలిగించటంపట్ల తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తూ 'మినీ మహానాడు' ఒక తీర్మానాన్ని ప్రతిపాదించింది.

వివిధ సమస్యలపై నిపుణ నిర్ణయక సభ రూపొందించిన ముసాయిదా తీర్మానాలను తె.దే.పార్టీ అధినేత, ముఖ్యమంత్రి శ్రీ ఎన్‌టిరామారావు బుధవారం సాయంకాలం 'తెలుగు విజయం'లో పత్రికా ప్రతినిధులకు విడుదల చేశారు.

ఓవర్ డ్రాఫ్టు విషయమైన ప్రతిపాదించిన తీర్మానంలో-సమర్థవంతంగా ముందుకు సాగిపోవడానికి వీలుగా తక్షణమే ఓవర్ డ్రాఫ్టు సౌకర్యాని పునరుద్ధరించవలసిందని కేంద్రాన్ని మినీ మహానాడు కోరింది.

కేవలం కేంద్రం అధికారంలో వున్న పార్టీ ప్రయోజనాలకు ఉపయోగపడే రీతిలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని బ్యాంకింగ్ విభాగం రాష్ట్ర ప్రభుత్వాలతో నిమిత్తం లేకుండానే రుణ మేళాలను నిర్వహిస్తున్నదని సమావేశం అతీర్మానంలో పేర్కొన్నది.

అవకతవకలకు దారి తీస్తున్న ఈ రుణ మేళాలను నిర్వహించే సమయాన రాష్ట్ర ప్రభుత్వాలను, స్థానిక సంస్థలను పరిగణనలోకి తీసుకురావాలని సమావేశం కేంద్రాన్ని కోరింది.

విద్యా విధానం గూర్చి రూపొందించిన ముసాయిదా తీర్మానంలో పరీక్షలకు ముందే ప్రశ్న పత్రాలు లీకవటం పట్ల నైతిక భాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి ఉన్నత రాజకీయ నైతిక ప్రమాణాన్ని నెలకొల్పారని శ్రీ గారి ముద్దుకృష్ణమ నాయుడిని ప్రశంసించటం జరిగింది.

'అర్జనలో విద్యా సమర్పణ' విద్యా విధానంలో తెలుగుదేశానికి పరిపూర్ణమైన విశ్వాసం విద్యార్థి దశ నుంచే తన సంపాదనతో తాను చదువుకునే వర్తతికి అలవాటు పడిన విద్యార్థులు తల్లి దండ్రులకు భారం కాకపోవటమే కాక ఆత్మ విశ్వాసం గల విద్యార్థులుగా రూపొందుతున్నారని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. దీనికి తాను స్కాలర్ షిప్ విధానంలో అవసరమైన మార్పులు రావాలని, సీనియర్ విద్యార్థులు, జూనియర్ తరగతులలో విద్యా బోధన చేయటం వంటి పద్ధతులు రూపొందించాలని ఈ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

మాతృభాషలో విద్యాబోధన సమర్థవంతంగా అమలు పరచడానికి తగిన చర్యలు తీసికోవలసిందిగా ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

హరిజన-గిరిజన వర్గాలకుఅందిస్తున్న సహాయంతోపాటు గణనీయ సంఖ్యలో వున్న వెనుకబడిన తరగతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పాటుపడాలనీ, ఈ మేరకు ఒక జాతీయవరమైన అవగాహనకు రావాలని మినీమహానాడు కేంద్రాన్ని కోరింది.

తె.దే పార్టీ పురోభివృద్ధికి పాటుపడి ఇటీవల చనిపోయిన శాసనసభ్యులకు, మాజీ శాసనసభ్యులకు సంతాప తీర్మానాలను ప్రతిపాదించారు.

శ్రీలంక మారణహోమం రూపుమాపాలి

ప్రవాస భారతీయుల బాగోగులు చూడాల్సిన బాధ్యత కేంద్రానిదే అంటూ శ్రీలంకలో జరుగుతున్న మారణహోమం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించింది.

పంచాయతీ వ్యవస్థలో మార్పులకు ఉపసంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 27 :

గ్రామపంచాయతీ వ్యవస్థలో తీసుకురావలసిన మార్పులనుగురించి పరిశీలించి, నివేదిక సమర్పించడానికి తెలుగుదేశం పార్టీ స్థాయిలో ఒక ఉపసంఘాన్ని నియమించాలని నిర్ణయించినట్లు తె.దే. పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు బుధవారం ఉదయం చెప్పారు.

మినీమహానాడు సందర్భంగా రెండవ రోజు ఉదయం తెలుగు విజయంలో జరిగిన చర్చలను శ్రీ రామారావు వివరించడం వివరిస్తూ ఉపసంఘాన్ని గురువారం ప్రకటించగలమని అన్నారు.

తెలుగుదేశం పార్టీ హయంలో పరిపాలన వికేంద్రీకరణ ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతున్నదని, గాంధీజీ ఆశించిన గ్రామ స్వరాజ్యానికి అనుగుణంగా, మండల ప్రజాపరిషత్‌లను విశేషాధికారాలు, చదరంగ సమర్పణ జరుగుతున్నాయని శ్రీ రామారావు చెప్పారు.

గ్రామపంచాయితీలు నిజమైన ప్రజాస్వామ్యానికి ప్రతీకలుగా చేయవలసిన అవసరం గురించి బుధవారం సమావేశంలో పలువురు సూచనలు చేశారని అయన అన్నారు.

గ్రామ పంచాయితీ వ్యవస్థలో యదార్థిత కొనసాగించడం, ఆర్థికంగా స్వయం సమృద్ధం కాగల పంచాయితీల ఏర్పాటు, పాలనాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు గురించి పలువురు సూచనలు చేశారని అయన అన్నారు.

మత సామరస్యానికి, మత సమన్వయానికి తె.దే. కట్టుబడి వుందని శ్రీ రామారావు అన్నారు. నెల్లూరులో మత కల్లోలాలుజరిగినప్పుడు మహాత్మాగాంధి స్వయంగా లక్కడకు వెళ్లగా ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి మీరట్‌లో ఎంత అల్లర్లు జరిగినప్పటికీ, లక్కడకు వెళ్లకుండా, తన విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించడంలేదని అన్నారు. శ్రీ ఉపేంద్ర తదితర ప్రతిపక్ష నాయకులు మీరట్ వెళ్లడం సమంజసమని శ్రీ రామారావు అన్నారు.

కాంగ్రెస్‌పార్టీ మతసామరస్యాన్ని వోట్లకోసం ఉపయోగించుకుంటున్నదని శ్రీ రామారావు ఆరోపించారు.

అల్పసంఖ్యాకవర్గాల రక్షణ పాలక పక్షం ధ్యేయం కావాలని అన్నారు. శ్రీరామ జన్మభూమి నిర్ధారణ ఎందుకు రాద్దాంతం చేస్తున్నారని అయన ప్రశ్నించారు.

అనంతరం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత గ్రామపంచాయితీ వ్యవస్థను పార్టీలో అధిక సంఖ్యాకులు వ్యతిరేకించారని అన్నారు.

జిల్లా, మండల, ప్రజా పరిషత్‌లకు ఆంధ్రప్రదేశ్‌లో యిచ్చిన అధికారాలు మరెక్కడా లేవని శ్రీ చంద్రబాబు అన్నారు.

జిల్లా, మండల ప్రజా పరిషత్తుల విధులు, బాధ్యతలు, నిధులు గురించిన సమస్యను శ్రీ చంద్రబాబునాయుడు ప్రారంభించారు. మంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి, మంత్రి శ్రీ కె. జనారెడ్డి, శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి (మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షులు) శ్రీ పర్వతం శ్రీరామమూర్తి (ఎం.ఎ) శ్రీ కె. విద్యాసాగరరావు (ఎం.ఎల్.ఎ) చర్చలో పాల్గొన్నారు.

మత సామరస్యంపై జరిగినచర్చను తె.దే పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ వి. ఉపేంద్ర ప్రారంభించారు. శ్రీమహ్మద్ అహ్మద్ షరీఫ్ చర్చలో పాల్గొన్నారు.

ప్రాథమిక స్థాయిస్థానిక సంస్థలపై చర్చను ప్రకాశంజిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీగుత్తా వెంకట సుబ్బయ్య ప్రారంభించారు. సర్వశ్రీచేకూరికాయ్య (పశ్చిమజిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు) పుట్టపాగరాధాకృష్ణ (ఎం.పి)మల్లాది శివ నారాయణ, పి. మహేంద్రనాథ్ (మంత్రి) కె.వివేకానంద్(ఎంఎల్.ఎ) కె. ఎర్రంనాయుడు (ఎం. ఎల్. ఎ) చర్చలో పాల్గొన్నారు.

ప్రాథమిక స్థాయి పంచాయతీ సంస్థల పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన తీర్మానాన్ని శ్రీ మిండే పద్మనాభం ప్రతిపాదిస్తూ ఈ విషయంలో సిఫారసులు చేయడానికి నియమించబడే సంఘం తన నివేదికను 30-6-87 లోగా అందజేయాలని పేర్కొన్నారు.

మంత్రి రాజీనామా

చండీగర్, మే 27 :

బన్సీలాల్ మంత్రివర్గంలో అభివృద్ధి,పంచాయతీ శాఖల మంత్రిగా కర్నల్ రాంసింగ్ ఉప పదవికి రాజీనామా ఇచ్చారు. అయన రాజీనామాను గవర్నరు శ్రీ ఎస్.ఎం.హెచ్. బర్నీ ఆమోదించారు.

కర్నల్ రాంసింగ్‌కు ఎన్నికలలో పోటీ చేయడానికి కాంగ్రెస్ (ఐ) టికెట్టు లభించలేదు. గతంలో మాదిరిగానే అయన ఇండిపెండెంటుగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.



ప్రపంచ సుందరి సినిలియా బాలాకో

సింగపూర్, మే 27 :

ప్రపంచ సుందరిగా ఎన్నికైన చిలీ యువతి సినిలియా బాలాకో అంతర్జాతీయ శాంతి, సదవగాహనం కోసం పిలుపు యిచ్చింది.

రెండుగంటలపాటు సాగిన అందాల పోటీలో సినిలియా ప్రపంచ సుందరిగా ఎన్నికైంది. 1986వ పంచత్సరానికి యీ స్థానం పొందిన కారకాస్ యువతి బార్బారా సెకేసియస్‌కైడ్ తన ప్రపంచ సుందరీ కిరీటాన్ని సినిలియాకు అలంకరించింది. 67మందిని పరాజయులను చేసి ఆనందంతో కన్నీళ్లు కారిస్తున్న 22ఏళ్ల సినిలియా "అంతర్జాతీయ శాంతి, సదవగాహనంకోసం ప్రార్థిస్తున్నాను. ప్రపంచంలో యుద్ధాలే వుండకూడదు. మానవులపై అందరికీ వుమ్మకంగా ఆహారం లభించాలని కోరుకుంటున్నాను" అన్నది.

దక్షిణ అమెరికానుండి ప్రపంచ సుందరిగా ఎన్నికైన 9వ యువతి యీమె. చిలీనుండి ఎన్నికైన ప్రథమ యువతికూడా యీమె. రెండవ స్థానాన్ని 18 ఏళ్ళ మిస్ ఇటలీ రాబర్టాకపువా, మూడవ స్థానాన్ని 18 ఏళ్ళ మిస్ వెనుజులా మేరియా కోలెరో పొందారు, 17 నుండి 24 ఏళ్ళ మధ్య కల యీ పోటీ దాదుంటరూ ఈవెనింగ్ డ్రెస్‌లు, స్విమ్ సూట్లు ధరించారు. వీరందరిలో ప్రథమ స్థానం పొందిన సినిలియాకు 225000 డాలర్లుపైగా నగదు బహుమతులు లభించాయి. వీటిలో స్పోర్ట్స్‌కారు, పక్రాలనగలు, మింక్‌కోట్, చెప్పుల వార్డ్ రోబ్‌లు, క్రీడాదుస్తులు, ఈవెనింగ్ గౌన్లు, 81,000 డాలర్లు నగదు వున్నాయి.

ఈ అందాల పోటీపై వివాదం కూడా వచ్చింది. మహిళోద్యమ కార్యకర్తలు మానవదేహాన్ని వ్యాపారాత్మకంగా ప్రదర్శించటంగా దీనిని విమర్శించారు. పోటీ దాదుంతో ఇంటర్వ్యూలపై ఆంక్షలు విధించటాన్ని జర్నలిస్టులు విమర్శించారు. ఈ పోటీలో పాల్గొనటానికి కొన్ని నెలల వయస్సు తక్కువనే కారణంతో 17 ఏళ్ళ మిస్ స్కాట్‌లాండ్ ఎలిన్ కాటర్సన్‌ను వెనక్కి పంపారు.

30 వరకు నీళ్లరైలు రాదు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, మే 27 :

విజయవాడ నుంచి కృష్ణానది నుంచి నీటి ఇంటవగరాంబ రైల్వే టాంకర్లద్వారా బుధవారం నాటి వగరానికి రావడంలేదని రైల్వే శాఖ అధికారి ఒకరు తెలిపారు. కృష్ణానది నుంచి నీటిని రైల్వే టాంకర్లలోకి పంపివేయడానికి పైపులైన్లు పంపునెట్లు చేసే కార్యక్రమం ఈ రోజుకు కూడా పూర్తి కానందున బుధవారం నీటి టాంకర్లు ఇక్కడకు రావటం సాధ్యం కాదని ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావు, మున్సిపల్ పరిపాలనా శాఖ మంత్రి శ్రీ కె. కళావెంకటరావు మంగళవారం నాటి సాయంత్రం గండిపేట మిసీ మహానాడు సమావేశంలో బుధవారం నాటి విజయవాడ నుంచి రైళ్ళ టాంకర్ల ద్వారా తాలిరైలు వగరానికి చేరుతుంటుందని తెలిపారు.

విజయవాడ నుంచి కృష్ణా జలాల నీరును రైల్వేటాంకర్ల ద్వారా ఎప్పుడు పంపినా తీసుకుంటానికి నిర్ధారం ఉన్నట్లు నగరమెట్రోపాలిటన్ వాటర్‌వర్క్స్‌శాఖ మంగళవారం రైల్వే శాఖకు తెలిపింది.

రైల్వేటాంకర్లను శుభ్రంచేయడంలో జాప్యం జరిగిందని కూడా రైల్వే అధికారులు ఈరోజు రాక పోవడానికి గల కారణాలను తెలుపుతున్నారు. ఇప్పటి వరకు 70టాంకర్ల వరకు పరిశుభ్రం చేసారని ఇంకా శుభ్రం చేయవలసివని ఉన్నాయని ఒక అధికారి తెలిపారు.

కృష్ణానది నుంచి నీటిని రైల్వే టాంకర్లలోకి పంప చేయడానికిపంపు నెట్లు పైపులైన్లు వేసే కార్యక్రమం నిరోజు కూడా జరగవచ్చునని, ఈ పనులన్ని పూర్తి చేయడానికి రెండు రోజులు పట్టవచ్చునని రైల్వే అధికారులు అంటున్నారు.

ముఖ్యమంత్రి ప్రకటన

జంట నగరాలకు రైల్వే టాంకర్ల ద్వారా ఈ నెల 30వ తేదీన విజయవాడ కృష్ణానది నుంచి నగరానికి తాలి రైలు చేరుకుంటుందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు బుధవారంనాడు గండిపేట తెలుగువిజయం కార్యాలయంలో తెలిపారు.

చట్టవ్యతిరేక చర్యపై దర్యాప్తు జరపండి

కాకినాడ, మే 27 :

స్థానిక ప్రగతి రచన మహిళా సంఘం మంత్రి విజయమనోహరవలకు విరుద్ధంగా పత్రికలను లగించిన ఉదంతంపై జాయింట్ కలెక్టరుతో దర్యాప్తు జరపించాలని ఈ సంఘం మాజీ అధ్యక్షురు శ్రీ ఎన్. పండరి కోరారు.

ప్రభుత్వం, ప్రతిపక్షాల సమిష్టి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 27 :

ఈద్ ఉల్ ఫితర్ పండుగనుశాంతియుతంగా సుహృద్భావంతో జరుపుకునేట్లు చూడాలని ప్రభుత్వం, ప్రతిపక్షాలు అన్ని మతాల ప్రజలకు, అన్ని రాజకీయపక్షాలకు సమిష్టిగా విజ్ఞప్తి చేశాయి.

దేశీయాంగ మంత్రి శ్రీ బూటా సింగ్ మీరట్, ఢిల్లీ, ఇతర చోట్ల జరుగుతున్న మతకల్లోలాల పరిణామ ఉత్పన్నమైన పరిస్థితిని గూర్చి చర్చించడానికి వివిధ రాజకీయ పక్షాల నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానంతరం సమిష్టి విజ్ఞప్తి జారీ చేయబడింది.

ఈ విజ్ఞప్తి ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. ఇటీవల జరిగిన దురదృష్టకరమైన సంఘటనలు మత సామరస్యాన్ని దెబ్బ తీశాయని, మత సామరస్యాన్ని కాపాడటానికి పకల చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి పేర్కొన్నది.

అల్లర్లు పుకార్లు లేపడిసే కొద్ది మందిని ఏకాకులను చేయడంలో సామాన్య ప్రజలు సహకరించాలని విజ్ఞప్తిపత్రం కోరింది.

అల్లర్లు జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని, అల్లర్లు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలలో భద్రతదళాలు తగినంత సంఖ్యలో అందుబాటులో ఉండాలని సమావేశంలో పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

భద్రతా దళాలలో అన్ని మతాల వారికి దమాషా ప్రాతినిధ్యం ఉండాలనే జాతీయ సమైక్యతా తీర్మానంకూడా సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది.

కేంద్రానికి సంబంధించినంతవరకు భద్రతాదళాల కొత్త యూనిట్లను చేర్చుకునేటప్పుడు జాతీయ సమైక్యతా మండలి నిపార్సులను దృష్టిలో పెట్టుకోవడం జరుగుతున్నదని దేశీయాంగ మంత్రి తెల్పారు. రాష్ట్రాలను కూడా అవసరమైన చర్యలను తీసుకోవలసిందిగా కోరామని ఆయన చెప్పారు.

ఈ సమావేశం నిన్ననే జరగవలసింది కాని మీరట్‌లో అల్లర్లు జరిగిన ప్రాంతాలను సందర్శించడానికి యు. పి. ప్రభుత్వం ప్రతిపక్షాలను ఆహ్వానించడంకు నిరాకరించటం సమావేశాన్ని బహిష్కరించాలని ప్రతిపక్ష నాయకులు నిర్ణయించుకోవడంతో సమావేశాన్ని వాయిదా వేయవలసి వచ్చింది. తర్వాత వారి సమావేశానికి హాజరయ్యేట్టు ఒప్పించి ఈ రోజు సమావేశం జరిపారు.

13 రాజకీయ పక్షాల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ హెచ్. కె. ఎల్. భగత్ కూడా సమావేశానికి హాజరయ్యారు.

వి. పి. సింగ్‌కు అవరోధం

లక్నో, మే 27 :

నగరంలోని బెగం హజ్రత్ మహల్ పార్క్‌లో బుధవారం సాయంత్రం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సభలో మాజీ రక్షణ మంత్రి శ్రీ వి.పి. సింగ్ ప్రసంగించకుండా అధికారులు నిరోధించారు.

ఈ సభను నిషేధించినట్లు, శ్రీ వి. పి. సింగ్ సభాస్థలం వద్దకు కారులో రాగానే పోలీసు అధికారులు చెప్పారు. శ్రీ సింగ్ వెంటనే అక్కడ నుంచి వెళ్ళిపోయారు.

పెద్దఎత్తున పోలీసు బందోబస్తు జరిగినా, గుంపులను పోలీసులు చెదరగొట్టినా వివిధ హోద్దాలుంటిన ఉద్యోగులు ఉపాధ్యాయులు సభాస్థలంవద్దకు చొచ్చుకువచ్చారు.

శ్రీ వి. పి. సింగ్ అక్కడకువచ్చినప్పుడు ప్రజలు పెద్దఎత్తున హర్షధ్వానాలు చేశారు.

ఉద్యోగుల రాలీని ప్రభుత్వంముందే నిషేధించింది. అలాగే మతపరమైన సమావేశాలను ఇలాంటి నిషేధం ఏదీ వర్తించదు కాబట్టి బేగం హజ్రత్ పార్కులో 'రాజా ఇఫ్తార్' విందు సమావేశానికి అనుమతి యివ్వాలని ఉద్యోగుల నాయకులు కోరారు. ఇందుకు కూడా ప్రభుత్వం తిరస్కరించింది.

ప్రభుత్వం మంగళవారం రాత్రి ముందే రాలీ నిర్వహణకుంను అరెస్టు చేయడం మొదలు పెట్టింది. బుధవారం ఉదయం శ్రీ వి.పి.సింగుకు స్వాగతం పలికేందుకు చార్‌బాగ్ రైల్వే స్టేషన్‌కు వెళ్ళిన పలువురిని అరెస్టు చేశాడు.సాయంత్రం సభాస్థలివద్ద మరోఅరవై మందినిఅరెస్టు చేశాడు. ఉత్తర ప్రదేశ్ తధ్యమిక శిక్షణ్ సంఘ అధ్యక్షుడు, శాసన మండల సభ్యులు శ్రీ మాధవ సింగ్ కూడా రైల్వే స్టేషన్ వద్ద అరెస్టయ్యారు.

కోర్నెం సాధనకు ఉద్యోగులు తలపెట్టిన రాలీని శ్రీ వి. పి. సింగ్‌ను పిలవడంలో ఇది రాష్ట్ర ప్రభుత్వానికి రాజకీయ సమస్య మారింది.

మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. పి. సింగ్ బుధవారం ఉదయం ఇక్కడికి వచ్చినప్పుడు రైల్వే స్టేషన్‌లో అయనకు ఘనస్వాగతం లభించింది. ఉత్తర ప్రదేశ్ హోంశాఖ సహాయ మంత్రి శ్రీ సురేందర్‌సింగ్ చౌహాన్, పన్నెండు మందికిపైగా శాసనసభ్యులు, పలువురు కాంగ్రెస్ (ఐ) నాయకులు అయనకు స్వాగతం పలికినవారిలో ఉన్నారు.

శ్రీ వి.పి. సింగ్ ఆతర్వాత తన నివాసంలో పత్రికావిలేకరులతో మాట్లాడుతూ కేంద్రమంత్రి వర్గంలోఎలాంటి స్థానానికి తాను అంగీకరించబోనని స్పష్టంచేశారు.

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, మే 27 :

ఇంతవరకు సాంఘిక సంక్షేమ శాఖలో భాగంగా ఉన్న వికలాంగుల సంక్షేమ విభాగాన్ని యిటీవల కొత్తగా సృష్టించిన మహిళా శిశు సంక్షేమశాఖకు బదిలీచేస్తూ ప్రభుత్వం నెలరోజుల క్రితం జి.వోను జారీ చేసింది కాని మహిళా సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి పత్తి పద్మజ్మ పైలను కారణంగా ఈ విభాగం ఏ శాఖకూ చెందకుండా త్రిశంకు స్వర్గంలా ఊగుతూంది. ఈ విభాగాన్ని సాంఘిక సంక్షేమశాఖ నుంచి ఎందుకు తొలగించారో తెలియదు కాని యీనెల రోజులుగా యీ విభాగం కార్యకలాపాలు పూర్తిగా స్తంభించి పోయాయి. ఈ విభాగాన్ని తిరిగి సాంఘిక సంక్షేమ శాఖకు బదిలీ చేయడానికి మంత్రి మొదట అంగీకరించి ఫైలుపై సంతకంకూడా చేశారు. కాని ఆతర్వాత ఏం జరిగిందో? కార్డు రోజుల తర్వాత మంత్రిగారు అఫైల్‌ను తిరిగితెప్పించుకొని, బంధించి దాచినట్లు తెలుస్తోంది.

మహిళలు, మాతృమూర్తులు. వారి పద్ద వికలాంగులను మరింత సంక్షేమం అని ప్రభుత్వం భావించి, ఈ విభాగాన్ని మహిళా సంక్షేమశాఖకు బదిలీచేసిందేమో చెప్పలేము కాని వికలాంగులు. మాత్రం మహిళాశాఖ పెత్తనం 'అత్త పోరుగా' భావించి తమను అశాఖనుంచి విముక్తి చేసి, సాంఘిక సంక్షేమం లోనే ఉంచవలసిందని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసి యున్నారు. ఆ విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి ఏమి వ్రాశారో తెలియదు. కాని ఆ కాగితం సచివాలయంలో సాంఘిక సంక్షేమశాఖకు అక్కడి నుంచి మహిళా సంక్షేమశాఖా మంత్రికి వెళ్ళింది. వికలాంగుల సంక్షేమ విభాగాన్ని సాంఘిక సంక్షేమ శాఖలోనే ఉంచడానికి అంగీకరిస్తూ మంత్రి సంతకంకూడా చేశారట. కాని రెండు రోజులలో ఆ ఫైలు మళ్ళీ మంత్రిగారు తిరిగి తెప్పించుకొన్నారు. ఇది జరిగి 15రోజులు అవుతున్నా, ఫైలు మాత్రం మంత్రిగారినుంచి కదలలేదు. మంత్రి ఎవరైనా తమ నిర్ణయాన్ని పునః పరిశీలించవచ్చు, ఫైల్ తెప్పించుకొని తిరిగివ్రాయవచ్చు కాని నాన్చడం మాత్రం మంచిది కాదు. వికలాంగుల సంక్షేమ విభాగంలో అసలే ఎన్నో సమస్యలు అంధోకవలు. అదీకాక జూన్ 8వ తేదీన అంధులకు బోధించే ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని ఈ విభాగం వారు కేంద్రప్రభుత్వ సహాయంతో ప్రారంభిస్తున్నారు. అందుకు అహ్వానాలు, ఇతర ఏర్పాట్లు జరగాలికదా! ఏ మంత్రి వయినా పిలవాలంటే ఎవరిని పిలవాలో కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది.

ఈ విభాగం ఏ శాఖలో ఉన్నట్లో తెలియక అధికారులు ఫైల్సును ఏ మంత్రికి పంపడంలేదని, అవి అలా పేరుకుపోయాన్నాయనితెలుస్తోంది.మావన్నీ సత్వరనిర్ణయాలే అని చెప్పు కొన్నే ప్రభుత్వమే వికలాంగుల సంక్షేమం పట్ల ఇంతనిర్లక్ష్యం ఎలా వహిస్తోందో తెలియదు.

వికలాంగులకు మహిళా శిశు సంక్షేమశాఖ నిజంగా "అత్తగారేనా"

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, మే 27 :

తెలుగుదేశం పార్టీ మిసీ మహానాడు ప్రారంభ సమావేశానికి కొందరు మంత్రులు, శాసనసభ్యులు గైర్‌హాజరైన వార్త సంచలనం సృష్టించింది.

కొందరు ప్రముఖులు ఈసమావేశానికి హాజరు కానందువల్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు ఆగ్రహావేశాలను వ్యక్తం చేయడంతో గైర్‌హాజరైన వారిలో భయాందోళనలు

గైర్‌హాజర్‌పై సంజాయిషీలు

చెలరేగి పార్టీ అధ్యక్షుడికి వారు సంజాయిషీ చెప్పుకోవాల్సిన్నట్లు తెలిసింది.

నిన్న ఈ సమావేశానికి హాజరు కాని పెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ బి. రత్న సభాపతి బుధవారం గండిపేట వచ్చారు. అతి రోగ్యం దృష్ట్యా ఆయన చర్చలలో పాల్గొనకుండా ఒక గదిలో విశ్రాంతి తీసుకోవడం కనిపించింది.

దేవాదాయశాఖ మంత్రి శ్రీ ఎన్. యతిరాజారావు జ్వరం కారణంగా సమావేశానికు రాలేక పోయినట్లు సంజాయిషీ పంపినట్లు తెలిసింది.

ఇలాఉండగా పాంకేతిక శాఖమంత్రి శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రక్తపోటుతో విశాఖపట్టణం ఆసుపత్రిలో చేరినట్లు ఒక మంత్రి ఈ పత్రికికి చెప్పారు.

మాజీ మంత్రి శ్రీగారిముద్దుకృష్ణమ్మ నాయుడు నిన్న మధ్యాహ్నం నుంచి సమావేశంలో పాల్గొంటున్నారు.

జూన్ 4న ఆర్టీసి సిబ్బందిప్రదర్శనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 27 :

దీర్ఘకాలంగా అపరిష్కృతంగాఉన్న డిమాండ్ల పరిష్కారానికి ఆర్.టి.సి. సిబ్బంది వచ్చేనెల 4వ తేదీన విశాఖపట్నం, విజయవాడ, కరీంనగర్, నెల్లూరు, కడప పట్టణాలతో సహా జంట నగరాలలో ప్రదర్శనలు నిర్వహిస్తామని ఎ.పి.ఆర్.టి.సి. సేవనల్ మజదూర్ యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ పి. రామమోహనరావు బుధవారం పత్రికా విలేకరులకు తెలిపారు.

ఎ.పి.ఎస్.ఆర్.టి.సి యాజమాన్యం సిబ్బంది కోర్కెల విషయంలో నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తున్నారని సమస్యల పరిష్కారానికి యాజమాన్యానికి సమ్మె నోటీసు కూడా ఈ నెల 14వ తేదీన ఇచ్చామని సమస్యల పరిష్కారానికి యాజమాన్యం చొరవ తీసుకోకపోతే రెండురోజుల సమ్మె అనివార్యమని ఆయన అన్నారు.

ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. సేవనల్ మజదూర్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ పేర్ని కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆర్.టి.సి. సిబ్బంది కోర్కెలు న్యాయసమ్మతమైనవని, మోటారు వాహనాల చట్టం ప్రకారం డ్రైవర్లు కండక్టర్ల పని గంటలు నిర్ధారించబడ్డాయని అయితే చాలా జిల్లాలలో ఈ పని గంటలు 8 నుంచి 16 గంటలవరకు ఉంటున్నాయని రాత్రిపేళలలో బస్సులు నిలుపుదల చేసే స్టేషన్లలో విశ్రాంతి గదులులేవని ఆయన తెల్పారు.

ప్రభుత్వ ఇతర కార్పొరేషన్లతో పోల్చిచూస్తే ఆర్.టి.సి సిబ్బంది వేతన చెల్లింపులు తక్కువగా ఉన్నాయని, ఇంటి అద్దె అలవెన్సు సి.ఎ అలవెన్సులు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఇస్తామని ఆర్.టి.సి. యాజమాన్యం హామీ ఇచ్చినప్పటికి అమలు చేయలేదని ఆయన అన్నారు.

నెహ్రూ వర్ధంతి

న్యూఢిల్లీ, మే 27 :

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 23వ వర్ధంతి సందర్భంగా రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్, ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ బుధవారంనాడు ఆయన సమాధిని దర్శించి పుష్పగుచ్చాలు ఉంచారు.

సభలు-సమావేశాలు

సాయంకాలం 6-30కి ఆంధ్ర సారస్వత పరిషత్తు హాలులో సురవరం ప్రతాపరెడ్డి రామాయణ విశేషాలు, హిందువుల పండుగలు, గ్రంథాల అవిష్కరణ, అవిష్కర్త డా. సి.నారాయణ రెడ్డి.

అరెస్టుచేసి లేదని చెప్పడం దేనికి ?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 27 :

ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న అల్లర్ల విచారణకు తీసుకోవలసిన చర్యల గూర్చి కేంద్ర హోంమంత్రి ఏర్పాటుచేసే ప్రతిపక్ష నాయకుల సమావేశానికి తెలుగుదేశంపార్టీ హాజరు కాబోదని ఆపార్టీ పార్లమెంటరీ నాయకుడు శ్రీ పి. ఉపేంద్ర స్పష్టం చేశారు.

గండిపేటలోని తెలుగు విజయంలో బుధవారం శ్రీ ఉపేంద్ర పత్రికల వారితో మాట్లాడుతూ, ఉత్తరప్రదేశ్‌లోని మీరట్, తదితర చోట్ల అల్లర్లు జరుగుతున్న ప్రాంతాలలో ప్రాణభీతితో పర్యటించలేని విరికి వ్యక్తి శ్రీ రాజీవ్‌గాంధి అని విమర్శించారు.

శ్రీ ఉపేంద్రతో బాటు 9మంది ప్రతిపక్షనాయకులు మీరట్ సమీపంలోని మలియన్ గ్రామానికి వెళ్ళబోగా అరెస్టు అయినట్లు వచ్చినవార్తను అనంతరం వారిని అరెస్టు చేయలేదని మీరట్ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ చేసిన ప్రకటన గూర్చి పత్రికలవాడు శ్రీ ఉపేంద్రను అడగ్గా, జరిగిన ఉదంతాన్ని ఇలా చెప్పాడు.

ప్రతిపక్షంకు చెందిన 9 మంది సభ్యుల బృందం ఈ నెల 25 న మీరట్‌లోని సర్క్యూట్ హౌస్‌లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని కలుసుకొని తాము మలియన్ గ్రామాన్ని సందర్శించ దలిచినట్లు చెప్పగా ఆయన అందుకు అంగీకరించినట్లు శ్రీ ఉపేంద్ర చెప్పారు. తమతోబాటు సీనియర్ పోలీస్ సూపరింటెండెంటును, జిల్లా మేజిస్ట్రేట్‌ను వెళ్ళవలసిందిగా ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే బయలుదేరే ముందు ఆ ఇద్దరు అధికారులు విడిగా ముఖ్యమంత్రినే కలుసుకొని వచ్చి ఆ గ్రామానికి రోడ్ సరిగా లేదనీ, పైగా అక్కడ మిలిటరీ కర్ఫ్యూ అమలులో ఉన్నదని చెప్పి, తమను గూడా ఆ గ్రామం పోవద్దని కోరినట్లు శ్రీఉపేంద్ర చెప్పాడు.

ఏదేనైనా తాము ఆ గ్రామం వెళ్ళి తీరతామని చెప్పి తాము ఆ గ్రామానికి చేదుకోగా, గ్రామ శివార్లలోని సాయుధ పోలీసులు తమను గ్రామంలో ప్రవేశించనివ్వవద్దని ఆదేశాలు వచ్చాయంటూ నిలిపివేసి వెనక్కు వెళ్ళవలసిందిగా కోరారన్నాడు.

అయితే తాము వెనక్కిపోయేది లేదనీ, అరెస్టు చేస్తే పోలీసు వాహనాలలో పోలీస్‌స్టేషన్‌కు లేదా మెజిస్ట్రేట్ వద్దకు తీసుకువెళ్ళమని తాము పట్టుబట్టగా చివరకు పోలీసు వాహనాలలో తమను మీరట్‌లోని ట్రాన్స్‌పోర్ట్ నగర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి ఆ రాత్రి అక్కడ నిర్బంధించినట్లు శ్రీ ఉపేంద్ర వివరించాడు.

"అపోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ మినహా ఉన్నతాధికారులు ఎవరూలేరు. ఆరాత్రి మాకు భోజన వసతులేమీ చేయలేదు. మరునాడు ఉదయం 10-30 గంటలకు అదనపు జిల్లామేజిస్ట్రేట్ వచ్చి మీరు వెళ్ళవచ్చునన్నారు. మమ్మల్ని విడుదల చేస్తున్నారా అని అడగ్గా మిమ్మల్ని అరెస్టు చేయలేదని ఆయన జవాబిచ్చారు" అని ఆయన చెప్పారు.

"అరెస్టు చేయకపోతే ఎందుకు 15 గంటలపాటు నిర్బంధంలో ఉంచారు? నిర్బంధ కాలాన్ని ఏ రకంగా వివరిస్తారు? పార్లమెంటు సభ్యులను అరెస్టు చేసే ముందు లోక్‌సభ (రాజ్యసభ అధ్యక్షుల అనుమతి తీసుకొన్నారా? లేని పక్షంలో అది హక్కుల భంగం క్రిందకు వస్తుంది" అని ఆయన అన్నాడు.

తమను అరెస్ట్ చేసి చేయలేదని చెప్పేంత వరికి ప్రభుత్వమా అని ఆయన ప్రశ్నించాడు.

మిలియన్ గ్రామంలో ప్రొవిన్షియల్ ఆర్మ్డ్ కాన్‌స్టేబుల్స్ దారుణమైన ఉనకోతకు పాల్పడ్డారని, వారు అనేక మందిని హత్యచేసి 160 ఇళ్ళపై దాడులుచేసి, ఇళ్ళను తగులబెట్టారని శ్రీ ఉపేంద్ర చెప్పాడు.

వారు చేసిన ఘాతుకాలను వివరించవలసిందిగా పత్రికల వారు కోరగా, న్యాయ విచారణలో అవిషయాలు తెలుపుతామని ఆయన చెప్పారు.

కడపజిల్లాకు ఆరుకోట్ల నిధులు: సి. ఎం. కు వినతి

కడప, మే 27 :

కడప జిల్లాలో కరువు నివారణ పనుల కోసం ఆరుకోట్ల నిధులు కేటాయించాలని జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ సి.ఎం. బలరామిరెడ్డి ముఖ్యమంత్రికి యిచ్చిన వినతి పత్రంలో కోరాడు.

శ్రీ బలరామిరెడ్డి చివరణ ప్రకారం మంచినీటి సమస్య తాత్కాలిక పేస్కారాలికిగాను జిల్లాలోని 50 మండలాలకు కలిపి 15వందల గొట్టపు బావులు వెంటనే తవ్వించాలి. ఇందుకోసం మూడుకోట్ల రూపాయలు అవసరం. రక్షిత మంచినీటి పథకాలకు రెండు లక్షలు, పశువుల మేతకు పది లక్షలు కావాలి. నేయ్యపు బావులలో గొట్టపు బావులు చేయడానికి కోటి 50 లక్షలు అవసరం.

అంగనూడు, బాలెన్సింగు రిజర్వాయరు నిర్మాణం, పిల్లి కాలువకు సిమెంటు లైనింగ్, కె.సి. కాలు కింది ఆయకట్టు స్థిరీకరణ, పులివెందుల బ్రాంచి కాలువ పని పూర్తి చేయాలని శ్రీ బలరామిరెడ్డి కోరాడు. చిత్రావతి బాలెన్సింగు రిజర్వాయరు, బుగ్గవంక చెయ్యేరు ప్రాజెక్టులకు అవసరమైన నిధులు కేటాయింపు, సైలవరం దాంకు కృష్ణాజలాల తరలింపు, శ్రీశైలం కు దిగువన కడపదాకా పొడిగింపు వంటి సమస్యలను కూడా ఆయన వినతిపత్రంలో ఉటంకించాడు. (కం)

చెవుడుకు కొత్త పరికరం

న్యూఢిల్లీ, మే 27

సూదిమొన పరిమాణంలో వుండే ఎలెక్ట్రోడ్‌ను హంగరీ వైద్యులు కనుగొన్నారు. వినపడిని చెవికిది ప్రత్యామ్నాయంగా వుంటుంది. ఈ పాధనాన్ని చెవిలో అమర్చుతారు. ఇది బయట మంచి ధ్వని సంకేతాలను అందుకొని జాటిని మెదడులోకి పంపిస్తుంది. "న్యూస్ ప్రంహంగరీ" యీ వార్త ప్రచురించింది.

బుడాపెస్ట్ వైద్య విశ్వవిద్యాలయం వద్ద దీనిని రూపొందించాడు. ఏడుగురు చెవిటి వారికి దీనిని అమర్చి పరీక్షించి చూశారు. నూరు శాతం ఫలితం కనపించింది.

ఎలెక్ట్రోడ్ అంటెనాలను శస్త్రచికిత్సద్వారా చెవిలో వుంచుతారు. ట్రాన్స్‌మిటరు రిసీవరు గుండెపై పెడతారు. అరదుపన్న ధ్వనిని ఎలెక్ట్రోడ్ కాన్ని విద్యుత్ కణాలుగా మార్చి మెదడులోకి పంపిస్తుంది.

చెవిటివారు యీ చికిత్స ద్వారా పూర్తిగా కోలుకోవడానికి సుమారు ఏడాది కాలం పట్టవచ్చు.

నీటితీరువా హెచ్చింపు పై పున: పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 27:

రాష్ట్రంలో శాశ్వత నీటి వనరులపై ఆధారపడిన పంట భూములపై ప్రభుత్వం నీటి తీరువా పన్ను ఎంతమేరకు విధించాలనేది పరిశీలిస్తున్నామని ఈ విషయంలో త్వరలో నిర్ణయం తీసుకుంటామని ముఖ్య మంత్రి శ్రీ ఎన్టీ రామారావు గండిపేటలో మిసీ మహానాడు రెండవ రోజు సమీక్షసమావేశాల అనంతరం పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు.

ప్రాజెక్టులపై ఆధారపడిపండిస్తున్న భూములపై న్యాయబద్ధమైన నీటి పన్ను ఉండాలని మహానాడు సభ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించిందని ఆయన తెలిపారు.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నీటి తీరువాను పెంచుతూ జారీచేసిన ఉత్తర్వులను ఈ సభ పరిశీలించింది. పెరిగిన పిటీతీరువావలన రైతులపై పడిన అదనపు భారాన్ని, గమనించి శరాల మరియు అనావారీ పన్నులను విస్మరించి ఆదనిక పద్ధతులలో న్యాయ సమ్మతంగా నీటి తీరువా రేటును పున:పరిశీలించి పవరించవలసిందిగా ఈ సభ ప్రభుత్వాన్ని కోరింది.

యువతకు ఉపాధి

రాష్ట్రంలో యువతను నిర్మాణాత్మక కార్యక్రమాలలో వినియోగించడానికి గాను వారు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లోపాల్గొనే విధంగా వారికి ప్రత్యేక ఉపాధి కార్యక్రమాలనుచేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నామని తోరింగులు. ఎలక్ట్రికల్ పర్వీసింగు రిపేర్లు లాంటివి నేర్చుకోవడం ద్వారా వారికి ఉపాధిలభిస్తుందని ముఖ్యమంత్రి అన్నాడు.

తెలుగు యువతనుతీర్చిదిద్దాలనేముఖ్య ఉద్దేశంతో క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలను స్ఫూర్తితోఅమలుచేయడానికి మండల పరిధిలో సాంస్కృతిక కార్యక్రమాలను చేపడతామని ఆయన చెప్పారు.

ప్రాచీనకళలను ప్రోత్సహించాలనే ఆలోచనతో ఈ విషయంపై ఈసభలో చర్చించామని ఆయన చెప్పారు.

క్రీడా సాంస్కృతికి కార్యక్రమాల ద్వారా యువకులలో నూతన స్ఫూర్తిని ఉత్తేజాన్ని పెంపొందించడానికి ఈ సమావేశం ఆదేశిస్తుంది. రానున్న మహానాడు లోపుగా గ్రామ మండల జిల్లా స్థాయిలో క్రీడా వ్యాయామ సాంస్కృతిక వ్యాసరచన పత్రృత్వ పోటీలను నిర్వహించడానికితగిన కార్యక్రమం రూపొందించవలసిందిగా తెలుగు యువత రాష్ట్ర కార్యవర్గాన్ని ఈ సమావేశం ఆదేశిస్తుంది.

సహకార రుణాలపై వడ్డీ మాఫీ

అతివృష్టి, అనావృష్టి వరదలులాంటి ప్రకృతి వైపరీత్యాలతోసతమతమవుతూ పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక సకాలంలో టణాలు చెల్లించలేక వడ్డీలపై వడ్డీలు పెరుగుతూ తమ సర్వస్వాన్ని కోల్పోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలనే సత్సంకల్పంతో తెలుగుదేశం ప్రభుత్వం సహకార రుణాలపై 90 కోట్ల రూపాయం వడ్డీని మాఫీ చేసింది. తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యను సమావేశం తన ముసాయిదా తీర్మానంలో అభినందించింది.

స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో తెదే పార్టీ 18 జిల్లా ప్రజా పరిషత్‌లలోను 632 మండలాలలో 40 పురపాలక సంఘాలలోను విజయాన్ని సాధించింది. 1983 అసెంబ్లీ ఎన్నికలలో పార్టీపై చూపిన అభిమానాన్ని విశ్వాసాన్ని మరోక్కసారి ప్రజలు వ్యక్తం చేసారు. ఎన్టీఆర్ నాయకత్వంలో తెదే పార్టీ ప్రజలు ఉంచిన విశ్వాస

జి.డి.ఆర్. సుంద్రిసుందరి డిప్యూటీ చేర్మన్ శ్రీ రూడాల్ఫ్‌హాల్డ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును 25 నత్కలునుకొని ముచ్చటిస్తున్న దృశ్యం.

జలమార్గాల పట్ల శ్రద్ధ చూపాలి : రంగా

రాజమండ్రి, మే 27 : ఇక్కడి రైల్వే క్వార్టర్స్‌లో రైల్వేస్కూలు-ఓవర్ బ్రిడ్జి సమీపంలో సుమారు రు.10 లక్షల వ్యయంతో రాల అందంగా, విశాలంగా రైల్వే వారు నిర్మించిన "రాజరాజ నరేంద్ర కల్యాణ మండపాన్ని లోక్‌సభ కాంగ్రెస్ (ఐ) పార్టీ ఉప నాయకుడు, ప్రొఫెసర్ శ్రీ ఎన్.జి.రంగా ప్రారంభించారు.

రాజమండ్రి స్టేషన్ అధునీకరించబడ్డ భవనాలు కూడా శ్రీ రంగా ప్రారంభించారు.

ఈ కల్యాణ మండపానికి రాజరాజ నరేంద్రుని పేరు పెట్టడం సముచితంగా వుందని యిక్కడ పెళ్ళిళ్ళు చేసుకొనే నూతన దంపతులు రాజరాజ నరేంద్రుని సంస్మరించుకోవాలని శ్రీ రంగాజీ ఆకాంక్షించారు. కేవలం రైలు రవాణాపైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయంగా జలమార్గ అభివృద్ధి పట్ల ప్రభుత్వం శ్రద్ధ చూపుతోందని, భద్రాచలం కూనవరం వంటి ఎగువ ప్రాంతాలనుండి గోదావరిద్వారా కాలువలోకి స్టీం లాంచీలు పడిచే రోజులు వస్తాయని, కాకినాడ కోటిపల్లి రైల్వేలైను పునరుద్ధరణకు కృషి చేయగలనని శ్రీ రంగా అన్నారు.

పూర్వం తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు ఏంతో ఉపయోగపడ్డ కాకినాడ కోటిపల్లి రైలుమార్గాన్ని పునరుద్ధరించటంలో రైల్వేవారు ఎంతమాత్రం కాలం వింయంచేయరాదని, లాభాలకోసం కాక రైల్వే, రంగి రవాణాలు ప్రజానేవే పరమావధిగా నడపాలని, రాజమండ్రి నుండి హౌరా మెయిల్ కోటా పెంచాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ చంద్రుడు శ్రీహరిరావు కోరారు.

సత్యసాయి గుడుపులం వద్దగల గేటును తీసివేసి ఓవర్‌బ్రిడ్జి నిర్మించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ చల్లా అప్పారావు కైల్వేవారిని కోరారు.

రాజమండ్రి స్టేషన్ అభివృద్ధికు ప్రముఖుల మూలంగా రోజుకు ఒక లక్ష రూపాయలు, సరుకు రవాణా వల్ల మరో లక్షరూపాయల ఆదాయం వస్తోందని, రూ. 6లక్షలతో గూడ్సుషెడ్‌వద్ద ఓపెన్ ప్లాట్‌ఫారంకు కవర్ ఏర్పాటు చేస్తున్నామని, కడియం, ద్వారపూడి స్టేషన్ల అభివృద్ధికి మొత్తం అయిదు లక్షల రూపాయలు మంజూరు అయినట్లు డివిజనల్ రైల్వే మేనేజరు శ్రీ ఎం. రామారావు తెల్పారు.

భారతదేశంలోని 9 రైల్వే డివిజన్లలోనూ దక్షిణమధ్య రైల్వే అనేక రంగాలలో ముందు ఉన్నదని ప్రయాణీకుల సౌకర్యాలను కలుగచేయటంలో ద.మ. రైల్వేవినుకబడేవుందని, కానివిజయవాడ డివిజన్ మాత్రం శ్రీ ఎం. రామారావువిశేష కృషి వలిరంగా అభివృద్ధి సాధించిందని చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు సి. రాజ గోపాలదాసి రాజరాజ నరేంద్ర కల్యాణమండప ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ తెలియచేశారు.

విజయవాడ డివిజన్‌లో రాజమండ్రి స్టేషన్ ప్రముఖమైనదని రిల్లీ అదనపు కోటా, మద్రాసు-హౌరా మెయిల్ కోటా త్వరలో పెంచగలమని శ్రీ రాజగోపాలదాసి చెప్పారు.

అతిథులకు శ్రీ ఎం. రామారావు మెమెంటోలు అందజేయగా శ్రీ రాజగోపాలదాసి శ్రీ రామారావుకు యిచ్చారు.

శ్రీ బొమ్మన సుబ్బారావు శ్రీ ఆర్. ఎం. శ్రీ రామారావును పట్టు శాలువాతో సత్కరించారు.

శ్రీ ఎ.టి. యస్. శ్రీ వెంచలయ్య వందన సమర్పణ గావించారు.

నాటి రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు దక్కుగా నిర్వహించబడ్డాయి.

రంగాకి సన్మానం

రాజమండ్రి, మే 25 : పట్టణాల పురోభివృద్ధికి రాష్ట్రం కేంద్రం అనేకాలు ప్రజలకేమానికి ఎంతమాత్రం మంచిది కాదని, ప్రజలకు ఉపకరించే వివిధ పథకాల పరిధాలకు రాజకీయ రంగుపూయుట మంచిదికాదని, పట్టణ పురపాలకసంఘం తనకు చేసిన పౌర సన్మానాన్ని స్వీకరిస్తు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్.జి. రంగా అన్నారు.

బడుగు వర్గాల పునరావాస నిర్మాణాలకు అటవీ భూమిని యివ్వటంలోను అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణంలోను సహకరించాలని వైస్‌చైర్మన్ శ్రీ అప్పారావు శ్రీ రంగాను కోరారు.

అధ్యక్షతవహించిన శ్రీ చల్లా అప్పారావు శ్రీరంగాకు సన్మానంచేసి సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీయుతులు ఇమంది శ్రీరాములు,గొల్లపల్లి రావు,పోతుల సత్యనారాయణ, చిప్పాడ సత్యం, కంకరరావు, ఏడిద గణేశ్వరరావు, వెంకటేశ్వరరావు ప్రభృతులు పూలమాలలతో శ్రీరంగాను సత్కరించారు.

ఎర్.వి. శ్రీ దుండు శ్రీహరిరావు మాజీపార్లమెంటు సభ్యుడు శ్రీ చల్లా బలరామరాజు యీ పౌర సన్మానసభలో పాల్గొన్నారు.

మున్సిపల్ కమీషనర్ శ్రీ ఎం. ప్రసాదరావు వందన సమర్పణ చేశారు.

బందిపోట్లకు దక్షిణాఫ్రికా అమెరికా సహాయం

కాండా, మే 27 :

అంగోలాను అవ్యవస్థితం చేయటానికి అక్కడి 'యునిటా' బందిపోట్లను దక్షిణాఫ్రికా ప్రభుత్వం స్ట్రింగర్ మినిసిలలో సహా ఆయుధాలు, ఆర్థిక సహాయం అందించటాన్ని ఐక్యరాజ్యసమితి నమీబియా మండలి తీవ్రంగా ఖండించింది.

కాండాలో యీ మండలి జరిపిన అయిదురోజుల సమావేశం అనంతరం చేసిన ప్రకటనలో సమితి తీర్మానాలను ఉల్లంఘించి నమీబియాలోని సమితి భూభాగం ద్వారా యీ ఆయుధాలను సరఫరా చేస్తున్నారని ఆరోపించాడు. నమీబియా ప్రజల స్వాతంత్ర్య పోరాటం కోసం అంగోలా తన ప్రజలు, ఆస్తులను "అపూర్వ త్యాగం" చేస్తోందని యీ తీర్మానంలో అన్నారు.

నమీబియా మండలి 20వ వార్షికోత్సవంలో అంగోలా అధ్యక్షుడు శ్రీ సాంటోస్ మాట్లాడుతూ నమీబియా స్వాతంత్ర్యం కోసం తమ దేశం ఎలాటి కష్టాన్నయినా ఎదుర్కొంటుందని అన్నారు.

అంగోలాపై దక్షిణాఫ్రికా జాత్యహంకార పాలకుల నిరంతర దాడులను ఖండిస్తూ నమీబియా ఆక్రమణను కొనసాగించటానికే వారు అంగోలాను అస్థిరత్వం పాలు చేయటానికి యత్నిస్తున్నారని తీర్మానంలో ఆరోపించారు. "యునిటా" బందిపోట్లకు దక్షిణాఫ్రికా, అమెరికా ప్రభుత్వాలు సహాయం నమీబియా ప్రజలను అణచివేయటానికేనని ఆరోపించారు. బోత్వానా, మొజాంబిక్, జాంబియా, జింబాబ్వేలపై దాడులను కూడా వీరు ఖండించారు.

"ఈ దాడులు అంతర్జాతీయ చట్టాన్ని భద్రతా మండలి తీర్మానాలను ఉల్లంఘించి సాగిస్తున్న తీవ్రవాదానికి ప్రతీకలు" అని విమర్శించారు. పొరుగున వున్న స్వతంత్ర దేశాలపై దాడులు సాగించటానికిగాను కాప్రివి ప్రాంతాన్ని స్థావరంగా మార్చటం పట్ల ప్రపంచ ప్రజలు తమ నిరసన తెలపాలని యీ తీర్మానంలో కోరారు.

నమీబియా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న "స్వాపో"కు యీ మండలి మద్దతు ప్రకటించింది. స్వాపో, అఫ్రికా రాష్ట్రాలు పరామర్శ చేయటానికి వీలుగా ఈ అయిదురోజుల సమావేశానికి 200మంది ప్రతినిధులు హాజరైనారు.

స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, మానవ హక్కుల కోసం పోరాడుతున్న ప్రజలు ప్రపంచంలో ఏ మూలనున్న వారికి సహకారాన్ని సమీకరించాలని యీ మండలి తీర్మానించింది.

మాస్కోకు భారత ఎలక్ట్రానిక్ బృందం

న్యూఢిల్లీ, మే 27 :

ఐదవ భారత-సోవియట్ కంప్యూటర్స్ ఎలక్ట్రానిక్స్ వర్క్‌షాప్‌లో పాల్గొనేందుకు ఎలక్ట్రానిక్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి శ్రీ కె.వి.పి. నంబియార్ నాయకత్వంలో ఐదుగురు సభ్యులున్న ప్రతినిధి బృందం మాస్కోకు వెళ్ళింది.

ఈ వర్క్‌షాప్‌లో ఉభయదేశాల ప్రతినిధులు కంప్యూటర్స్, ఎలక్ట్రానిక్స్ రంగంలో పరస్పర వాణిజ్య సాంకేతిక ఉత్పాదకముల గురించి దీర్ఘకాలిక సహకారంపై చర్చలు జరుపుతారు. రష్యా తరపున శ్రీయస్. వి. గోర్బుకోవ్ నాయకత్వం వహిస్తారు. ఈ పర్యటన ద్వారా ఉభయ దేశాలమధ్య కంప్యూటర్ ఎలక్ట్రానిక్ రంగంలో మంచి పరిణామాలు రాగలవని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

రాజీవ్‌కు బండారీ మద్దతు

గాంగ్‌టక్, మే 27 :

కొన్ని విచ్ఛిన్నకర శక్తులు దేశాన్ని అస్వ్యవస్థితం చేయటానికి చేస్తున్న ప్రయత్నాంపట్ల సిక్కిం ముఖ్యమంత్రి శ్రీ నర్‌బహదూర్ భండారీ ఆందోళన వ్యక్తంచేశారు.

వీరికివిదేశశక్తులు సహకరిస్తున్నాయని విమర్శిస్తూయీసంక్షోభాన్నిఎదుర్కొనటం ప్రధాని శ్రీ రాజీవ్‌చేపట్టే ఏ చర్యకైనా తాను సహకరిస్తానని ఆయన అన్నారు.

సిక్కింలో సిక్కిం సంగ్రామ పరిషత్ పాలనావార్షికోత్సవ ర్యాలీలో ప్రసంగిస్తూ భండారీ, ప్రభుత్వం కాంగ్రెస్‌పట్ల యిష్టంలేనివారిని దేశద్రోహులుగా చూడటం పట్ల ప్రపంచ ప్రజలు తమ నిరసన తెలపాలని యీ తీర్మానంలో కోరారు.

నమీబియా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న "స్వాపో"కు యీ మండలి మద్దతు ప్రకటించింది. స్వాపో, అఫ్రికా రాష్ట్రాలు పరామర్శ చేయటానికి వీలుగా ఈ అయిదురోజుల సమావేశానికి 200మంది ప్రతినిధులు హాజరైనారు.

స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, మానవ హక్కుల కోసం పోరాడుతున్న ప్రజలు ప్రపంచంలో ఏ మూలనున్న వారికి సహకారాన్ని సమీకరించాలని యీ మండలి తీర్మానించింది.

ఇటలీ ఎన్నికలలో నగ్న సుందరి పోటీ

రోమ్, మే 27 : ఇటలీలో నగ్న సుందరిగా పేరుగాంచిన మిస్ఇలోనా స్టాలర్ తన అందచందాలను, యవ్వనసంపదను ఉపయోగించి పార్లమెంటు ఎన్నికలలో గెలవాలని నిర్ణయించింది.

36 సంవత్సరాల వయస్సుగల ఈ ప్రౌఢయువతి అందాలరాశి, అంగ సౌష్టవం, మరులుగొలిపేయవ్వనం ఆమెకు పెట్టని ఆభరణాలుగా వున్నాయి.

ఈఇలనామణి ఇటీవల పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఇలా అంది.

గుర్రపు బగ్గీమీద రోమ్ నగరవీధులలో ఊరేగుతాను. నగ్నవక్షస్థలాన్ని ప్రదర్శిస్తూ ప్రజలకు కనువిందు చేస్తాను. అంతేకాదు, యువఓటర్లందరికీ తీయని ముద్దులు పంచిపెడతాను. అంతేకాదండోయ్ కరపత్రాలవంటి వేమీఇవ్వను; హామీలు అంతకంటే ఇవ్వను. మరి ఇచ్చేదేమిటో తెలుసా నా నగ్నచిత్రాలు. వీటినే ఆనందంతో అందరికీ పంచుతాను.

వచ్చే నెలలో ఇటలీ పార్లమెంటుకు ఎన్నికలో జరుగుతున్నాయి. హంగరీ నుంచి ఇటలీవచ్చి స్థిరపడిన మిస్ స్టాలర్ రాడికల్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నది.

చెవి మింగిన కుక్క

లాపుంటే, మే 27 : ప్రపంచంలో అనేక వింతలు జరుగుతుంటాయి. అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో ఇటీవల ఓ వింత సంఘటన జరిగింది. ఇంతకూ ఏమిటావింత విశేషం?

ఒక బాలుని చెవిని ఒక కుక్క కొరికి మింగివేసింది. ఆ కుక్కను వైద్యులు చంపి, దాని పొట్టకోసి, చెవి బయటకుతీసి ఆ బాలునికి శస్త్రచికిత్సద్వారా ఆ చెవినిఅతికించేశారు.

లాపుంటే అనే చిన్న పట్టణంలోని ఒక ఆసుపత్రిలో వైద్యులు ఈ శస్త్రచికిత్సద్వారా విజయంసాధించారు. ఆకుర్రవాడు ఇప్పుడు క్షేమంగావున్నాడని వైద్యులు చెప్పారు.

ఈ కుర్రవాడు భోజన వేడుకుంటగా, ప్రక్కంటిలోవున్న రెండు కుక్కలు మీదకు లంఘించికరచాయి. చెవి తెగిపోయింది. నలుగురు పోగై ఆ బాలుడిని కాపాడాడు అయితేనేం చెవి కనబడలేదు. రెండు కుక్కల మూతులకు రక్తంవుంది. ఇంతకీ చెవి ఏమైనట్లు? ఆనువత్రిలో వైద్యులకు ఈ మిహంవ వచ్చింది. వెంటనే, కరచిన రెండుకుక్కల్ని తెప్పించాడు.

రెండింటిలో ఏదో ఒక కుక్క, కుర్రవాని చెవిని మింగేసి వుండాలని భావించాడు. వెంటనే ఏమీ ఆలోచించకుండా ఆ రెండు కుక్కల్ని హతమార్చాడు. కడుపు కోసి పెద్దగా ఒక కుక్క కడుపులో చెవి కనబడింది. ఆ వెంటనే బాలునికి శస్త్రచికిత్సచేసి, చెవిని అతికించాడు.

ఇంత రాంద జరిగినోగాని ఆకుర్రవాడికి తన చెవి దక్కలేదు

రాకెట్ కూలడానికి కారణాలు తెలుసుకోవడం అసాధ్యం : రావు

న్యూఢిల్లీ, మే 27 :

శ్రీహరికోట నుంచి ఇటీవల ప్రయోగించిన వ్యోమనౌక ఎ.ఎస్.ఎల్.వి కూలిపోవడానికి బచ్చితమైన కారణాలేమిటో తెలిసే అవకాశం లేదని అంతరిక్ష సంఘం అధ్యక్షులు డాక్టర్ యు.ఆర్. రావు చెప్పారు.

ఈప్రమాదం జరిగిన తీరుపై విశ్లేషణ మాత్రం జరుగుతున్నదని, కూలిపోయిన వ్యోమ నౌకను సాగరగర్భం నుండివెలికితీసే ఆలోచన ఏదీ లేదని ఆయన తెలిపారు.

రెండో విశకగా దేశంలోనే తయారయ్యే ఇన్సాట్-2 ఉపగ్రహాలు ఇన్సాట్-1 కంటె సైజులో రెండింతలు పెద్దవిగా ఉండగలవని ఆయన తెలిపారు. ఇన్సాట్ రెండోరకం ఉపగ్రహాలలో మొదటి దానిని 1990లో ప్రయోగించనున్నట్లు ఆయన చెప్పారు.

అంతరిక్ష ప్రయోగ వాహక నౌకలకు, క్షిపణులకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాల ఎగుమతిపై ఏడు దేశాలు ఈనెల 16వ తేదీన ప్రకటించిన ఆంక్షల వల్ల మన అంతరిక్ష పథకం దెబ్బతినే సూచన లున్నట్లు ఆయన వెల్లడించారు.

అయితే ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని సొంతంగా అభివృద్ధి చేసుకోగలమని తాము గట్టిగా విశ్వసిస్తున్నామని ఆయన చెప్పారు.

అఖిల భారత గ్రామీణ ఈతల పోటీలకు ఎంపికలు

హైదరాబాద్, మే 27 :

చండీగఢ్‌లో జూన్ 26 నుండి 28 వరకు జరిగే అఖిలభారత గ్రామీణ ఈతల పోటీలో రాష్ట్రం నుండి జట్టును పంపడానికి రాష్ట్ర క్రీడా మండలి జూన్ 8న సెలక్షను చేస్తుంది. 9 నుండి ఎంపికయినవారికి శిక్షణ ఇస్తుంది. ఈ శిక్షణ చండీగఢ్ వెళ్ళే వరకు ఉంటుంది.



చెట్టుచేమలున్న మా సీమలోనే మండు వేసవితాపం ఇంతగాతుందే, మరిసీమం మనుషులెలా వేగుతున్నారో కదా

అభిప్రాయభేదాలు చర్చల ద్వారానే పరిష్కారం : జైల్‌సింగ్

మద్రాసు, మే 26:

దేశ సమైక్యతను విచ్ఛిన్నం చేయటానికి ప్రయత్నిస్తున్న శక్తులే దేశానికి నిజమైన శత్రువులని రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ అన్నారు.

దేశంలో వివిధ భాషలు, వివిధ మతాలూవున్నా ఒక సమైక్యతా సూత్రం ప్రజలను కలిపి వుంచిందని, అసూత్రాన్ని విచ్ఛిన్నం చేయటానికి కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని రాష్ట్రపతి విమర్శించారు.

స్థానిక పంజాబీ సంఘ ఆధ్వర్యంలో నెంకొల్పిన 'అన్నా అదర్శ మహిళా కళాశాల'ను ప్రారంభిస్తూ ఆయన ప్రసంగించారు. అభిప్రాయ భేదాలను పరిష్కరించుకోవటమే ప్రజాస్వామ్యానికి ఆధారభూమిక అని, దీని కోసం దేశాన్ని పణంగా పెట్టరాదని ఆయన ఉద్బోధించారు. అభిప్రాయ భేదాలను చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని, ఆయన అన్నారు.

భారతీయులకు వారి మాతృ భాషతో సమిత్వం లేకుండా దేశంలో ఏ ప్రాంతంలోనైనా నివసించే హక్కు వుందని అయితే వారు స్థానిక ప్రజలతో కలిసి మెలిసి వుంటూ ప్రజా సంక్షేమ సాధ్యాన్ని అభివృద్ధికి తమవంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని రాష్ట్రపతి చెప్పారు.

తమిళనాడులో 75కి పైగా విద్యా సంస్థలను నిర్వహిస్తున్న పంజాబీ ఎసోసియేషన్‌ను ఆయనఅభినందించారు.

నేటిమహిళలు ప్రాచీన భారతదేశంలోని మహిళలు పొందిన స్థానాన్ని పొందటంలేదని ఆయన విచారంవ్యక్తం చేశారు. "ఎక్కడ మహిళలు గౌరవింపబడతారో, అత్యంత ఆదరాన్ని పొందుతారో ఆ సమాజం భాగ్యవంతమవుతుంది. సుస్థిరంగా అభివృద్ధి పథంలో పయనిస్తుంది. వందలేళ్ల జానిసత్వంలో భారతీయ మహిళాస్థానం దిగజారిపోయింది. సమాజంలో మహిళ స్థానాన్ని తిరిగి పూర్వంలోవలె అత్యున్నత స్థాయికి తీసుకు వెళ్లాలి" అని శ్రీ జైల్‌సింగ్ చెప్పారు.

మహిళా విద్యపట్ల మరింత శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. 1974లో మహిళల అక్షరాస్యతా శాతం కేవలం 0.8శాతం కాగా నేడు 24 శాతానికి పెరిగిందని, అయితే యింకా యీ మార్గంలో చేయవలసిందిఎంతో వుందని ఆయన చెప్పారు. "మహిళలు పోలీసు, శాస్త్ర, సాంకేతిక పాలనా శాఖల వంటి వాటిలో ఉద్యోగాలు చేస్తున్నారు. కాని మహిళల జనాభాతో పోలిస్తే ఉద్యోగినుల సంఖ్య అత్యల్పం" అని శ్రీజైల్‌సింగ్ అన్నారు. విద్యా సంస్థలు శాంతి, దేశసమగ్రత, విశ్వజనీయతలను పాదుకొలిపే దూతలని అయన అభివర్ణించారు.

తమిళనాడు గవర్నర్ శ్రీ బురానా, అర్థికమంత్రి శ్రీ నెడుంజెళియన్ మహిళావిద్యాలయంలో పంజాబీ ఎసోసియేషన్ కృషిని ప్రశంసించారు. కొత్తగా ప్రారంభించిన యీ కళాశాలలో 47 తరగతి గదులున్నాయి. 1450 మంది విద్యార్థినులను చేర్చుకుంటారు. ఈ భవన నిర్మాణానికి రు. 1 కోటి వ్యయమైంది.

ఆఫ్రికా నిధికి మారిషస్ విరాళం రు5 లక్షలు

హరారే, మే 27 :

ఆఫ్రికానిధికి మారిషస్ 40వేల అమెరికాడాలర్లు అనగా రు.5 లక్షలు ప్రకటించింది. ప్రధానమంత్రి శ్రీఅనిరుద్ధ జగన్నాథ్ పోర్ట్‌లూయిస వద్ద జరిగిన ఒక సభలో ప్రకటించాడు.

భారతప్రభుత్వ రేడియో - సమాచార శాఖ మంత్రి శ్రీఅజిత్ పంజా కూడా యీ సభలో పాల్గొన్నాడు. ఆఫ్రికా ఐక్యతా సంస్థ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా యీ సభ ఏర్పాటయింది.

విరుదు సెప్టెంబర్‌లో హరారేవద్ద జరిగిన విజయధరాజ్యాల సభలో యీ నిధి నెలకొల్పారు. గత జనవరిలో న్యూఢిల్లీలో నిధికి చెల్లింపులు ప్రారంభమయాయి. దక్షిణ యిటీవలే 10 కోట్ల డాలర్లు ప్రకటించింది.

శ్రీ పాంజా ప్రసంగిస్తూ మహాత్మా గాంధి, నెహ్రూ, ఇందిరాగాంధి ఆఫ్రికాలో వలసలకు విముక్తికి, జాతి వివక్షతపై పోరాటానికి చేసిన సేవలను ప్రస్తావించారు.

ఆఫ్రికా దేశాలతో సంబంధాల వృద్ధికి శ్రీ రాజీవ్ గాంధి తగు చోర్వాహం యిచ్చారని, దక్షిణాఫ్రికాలో పోరాటాలకు మద్దతుగా ప్రపంచ ప్రజాభిప్రాయ సమీకరణ గావించారని చెప్పారు. ఆఫ్రికానిధి 9 రాజ్యాల కమిటీ ఆధ్వర్యాన కృషి సాగిస్తోందని, భారత్ దీనికి చైర్మన్‌గా వున్నదని తెలిపారు.

శ్రీ పాంజా గౌరవార్థం శ్రీ జగన్నాథ్ విందు యిచ్చారు. మారిషస్ రియూనియన్ దీవులలో భారతీయ సంతతిత్రోత్సవాలకు 8 మంది సభ్యులతో ఒక ప్రతినిధివర్గం కూడా వచ్చింది.

భారత్-మారిషస్ మధ్య గల ప్రత్యేక సంబంధాలను శ్రీ జగన్నాథ్ ప్రస్తావించారు. శ్రీ పాంజా మారిషస్‌లో ఐదు రోజులుంటారు.

డోబ్రినిన్‌కు రాజీవ్ విందు

న్యూఢిల్లీ, మే 27:

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి రష్యా కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటి కార్యదర్శి శ్రీ అంటోలీదోబ్రినిన్‌కు విందు ఇచ్చారు.

వారు ఈప్రాంతంలో నెలకొన్న పరిస్థితిని గురించి, తదితర అనేక విషయాల గురించి చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

అంతకుముందు ప్రధాని ఇస్లామిక్ దేశాల రాయబారులకు 'ఇఫ్తార్' విందు ఇచ్చారు.

రాజీవ్‌కు బ్రిటన్ సిక్కులు, హిందువుల మద్దతు

డెర్బీ (ఇంగ్లండ్), మే 27 :

పంజాబు నుండి వచ్చి యిక్కడ నివసిస్తున్న సిక్కులు, హిందువులు నిర్వహించిన ర్యాలీలో పంజాబ్‌లో తీవ్రవాదులను ఏకాకులుగా చేయాలని ప్రపంచ సిక్కులకు పిలుపు ఇచ్చారు.

పంజాబ్‌లో హింసాకాండపట్ల వారు తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు. ఓవర్‌సీస్ ఇండియన్ కాంగ్రెస్ (ఐ), భారతీయ సంస్థల సమాఖ్య మితవాద సిక్కు, హిందూ సంస్థలు యీ ర్యాలీని నిర్వహించాయి. "భారతదేశ సమైక్యత, సమగ్రతలో మాకు సంపూర్ణ విశ్వాసం వుంది. ప్రధాని శ్రీ రాజీవ్‌కు, ఆయన ప్రభుత్వానికి మా హృదయ పూర్వక మద్దతును ప్రకటిస్తున్నాం" అని ర్యాలీ తీర్మానంలో పేర్కొన్నారు.

భారత్, బ్రిటన్, కెనడా, అమెరికాలలో సిక్కు తీవ్రవాదుల కార్యకలాపాలను పక్కలు తీవ్రంగా ఖండించారు. భారతదేశంలో శాంతి సమైక్యతను ప్రోదిచేయటానికి నిర్వహించిన యీ ర్యాలీ రెండవది. మొదటి ర్యాలీ మిడ్‌లాండ్స్ ప్రాంతంలో 1986 జూన్‌లో నిర్వహించారు. డెర్బీ, బర్మింగ్‌హామ్ ప్రాంతాలలో అనియస్లు అధికంగా నివసిస్తున్నారు. ఈ ప్రజలలో తీవ్రవాదులపట్ల విముఖత పెరిగిందని, వీరు మితవాదులను బలపరుస్తున్నారని ర్యాలీని నిర్వహకులు చెప్పారు.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

జి. ఇ. గోల్కొండ ప్రాంతంలో ఎం. ఇ. ఎస్, కన్‌స్ట్రక్షన్ నిబ్బంది క్వార్టర్లను ఏర్పాటు చేయడానికి పెండ్లుల జారీ చేయుటకై 22-6-87 నాటికి దరఖాస్తులు, గారిసన్ ఇంజనీర్ గోల్కొండ, హైదరాబాద్-500008 వారికే కోరబడుచున్నవి. అంచనా ఖరీదు రూ. 4.05 (లక్షలుమూడు) దరావత్తు సొమ్ము రూ. 9,500/. ఇతర వివరాలకై 27-5-87 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి

davp 683 (279) 87

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

No. 12/87, dated 20-5-1987

ఈ దిగువ తెలిపిన పనులను నిర్వహించుటకు చేర్చేటకు సీల్డు టెండర్లు ఇవ్వబడినవి. కన్‌స్ట్రక్షన్, నెం. 18 మిల్లర్స్‌రోడ్, బెంగుళూరు-560 046 వారికి తేది 29-6-1987 సా. గం. 3-00 గంటలవరకు స్వీకరించి, సా. 3-30 గంటల వరకు తెరువబడును. యితరవివరములు టెండరు పారములో తెలుపబడినవి. వీటిని తేది 29-6-1987 మ. 12-00 గంటల వరకు విక్రయించెదరు.

టెండరు నెం.	పని పేరు	నుమారు విలువ రు.	ధరావతు సొమ్ము రు.
1.	రేణిగుంట మరియు గుంతకల్ మధ్య బ్రాడ్ గేజింగ్-పేజ్ II-ముద్దనూరు కొండాపురం సెక్షన్ (I) కి.187500 మరియు కి.195600 (కి.మీ.322/5-6మధ్య కి.మీ.330/6-7) మధ్య శాశ్వత మార్గమునుకలిపి రాతి కంకరతో నింపుట. (II) మంగపట్నం స్టేషనువద్ద లూప్ లైను యొక్క శాశ్వత మార్గమునుకలిపి రాతికంకరతోనింపుట.	4.74 లక్షలు	10000
2.	రేణిగుంట-గుంతకల్ సెక్షన్-పాచ్ డబ్లింగ్ పేజ్-II ముద్దనూరు కొండాపురం మధ్య సెక్షను నుంచి 50 ఎం.ఎం. మరియు 25 ఎం.ఎం. సైజు కంకరను కి. 195600 మరియు కి. 204650 (కి.మీ. 330/6-7 మరియు కి.మీ. 339/7-8 మధ్య) ఇదివరకే వేసిన కట్ట ప్రక్కనను, కొండాపురం స్టేషను యార్డు వద్దకూ, తీసుకొనివెళ్ళి చేరవేయుటకు.	2.90	7300

ఒక్కొక్క టెండరు పారంవెల రూ. 31.35 (పోస్టుద్వారా పంపవలసినచో రూ. 10/- అదనంగా చెల్లించవలెను) ఈ పైకం తిరిగి యివ్వబడదు. టెండరు పారం ఖరీదును నగదుగా డివిజనల్ క్యాషియర్, కన్‌స్ట్రక్షన్, దక్షిణ రైల్వే, బెంగుళూరు-500 046 వారికిగాని లేదా దక్షిణ రైల్వేలో ఏ స్టేషను మాస్టరుకుగాని చెల్లించి, సదరు రసీదు ఆర్డర్నరతోపాటు టెండరు పారం సరఫరాకోసం దాఖలుపర్చాలి.

Pub. 4/I/A19/100/21.5.87.

శ్రీ సత్యం స్పిన్నింగ్ & వీవింగ్ మిల్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీసు : సాఫ్రామాట్ కాంప్లెక్స్, 5-9-12, సైఫాబాద్, హైద్రాబాద్-500004.

ఆడిట్ చేయబడని ఆర్థిక సంబంధమైన ఫలితాలు (అంచనా) రూ॥ లక్షలలో

	31-3-1987 తో అంతమైన ఆరు నెలలకు	గత సంవత్సరంలో సంబంధించిన ఆరు నెలలకు (Corresponding six months)	గత అకౌంటింగ్ సంవత్సరం
నికర అమ్మకములు	407.71	364.19	738.91
ఇతర ఆదాయాలు	4.08	8.85	17.25
ముడి సామాగ్రి ఖర్చులు	249.28	198.98	403.16
వేతనములు	19.57	21.76	43.44
వడ్డీ (టర్మ్‌లోన్ వడ్డీ మూలధనంతో కలుపబడింది)	11.70	11.11	29.06
లాభం మొత్తం	36.38	31.23	59.09
తరుగుదల కొరకు కేటాయింపు	56.80	54.78	113.00
పన్ను కొరకు కేటాయింపు	—	—	—
నికర నష్టం	(-) 20.42	(-) 23.55	(-) 53.91

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938–1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ప్రణాళికా సంఘం నిర్ణయం

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లోటు రు. 5,688 కోట్లకు పరిమితమయ్యేట్లు చూడాలని ప్రణాళికాసంఘంఇటీవలనిర్ణయించింది.1986-87సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లోటు రు. 8285 కోట్ల రికార్డుస్థాయిని చేరుకుని ప్రభుత్వ నేతలకి, ఇతరులకీ కూడా ఆందోళన కలిగించింది. గత సంవత్సరం కేంద్రం తన మొత్తం ఆదాయంలో 30శాతం వరకు ఏదో రూపంలో రాష్ట్రాలకు బదలీచేసింది. మరో 60 శాతంమేరకు దేశ రక్షణకోసం, వడ్డీలు, సబ్సిడీల చెల్లింపులకోసం కర్చుచేయవలసివచ్చింది. ఇకపోతే మిగిలిన పదిశాతం రివెన్యూ ఖాతాలోని ఇతర అంశాలపై కర్చుచేయడం జరిగింది. మిగతాఅవసరాలకు అప్పుచేయవలసి వచ్చింది. బడ్జెట్ లోటుబాగాపెరిగిపోవటంవల్ల ద్రవ్యోల్బణంరేటు ఎక్కువై అన్ని వర్గాలవారూ-ప్రత్యేకించి పేద, మధ్య తరగతులకు చెందిన వారు-బాగా దెబ్బతిన్నారు. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో ఈ పరిస్థితి పునరావృతం కారాదనే ఉద్దేశ్యంతో ద్రవ్యోల్బణాన్ని నిర్ణీత స్థాయికి పరిమితం చేయాలని ప్రభుత్వమూ, ప్రణాళికా సంఘమూ కూడా నిర్ణయించుకున్నాయి. ఇది హర్షదాయకమైన నిర్ణయమనటంలో సందేహంలేదు. అయితే ఇది అంత తేలికగా సాధించగలిగిన లక్ష్యం కాదు.

పన్ను వసూళ్ళను మెరుగుపరచటం, పన్నులను మరింత హేతుబద్ధం చేయటం, ఆహారధాన్యాలు, ఎరువులు మొదలైనవాటిపై సబ్సిడీలని తగ్గించటం, ప్రభుత్వ రంగ సంస్థలలో వనరుల ఉత్పత్తిని పెంపొందింపజేయటం ఇత్యాది చర్యలద్వారా కేంద్రప్రభుత్వ బడ్జెట్ లోటు నిర్ణీత స్థాయిని మించకుండా చూడవచ్చునని ప్రణాళికా సంఘం అభిప్రాయపడింది. వాస్తవానికి ఇవేవీ కొత్త సూచనలు కావు. లోటు బడ్జెట్లని ప్రతిపాదిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ఇలాంటి చర్యలద్వారానే తమలోటు తగ్గించుకోగలమని అంటున్నాయి. అయితే వాటి ప్రయత్నాలు అంతగా ఫలిస్తున్న సూచనలు లేవు. కారణాలు ఏవైతేనేమి ప్రణాళికతో నిమిత్తంలేని కర్చు, ముఖ్యంగా ప్రభుత్వ యంత్రాంగంమీద కర్చు విపరీతంగా పెరిగిపోతోంది. దీనికి సబ్సిడీల భారం తోడు అవుతోంది. పన్నులు ఎంతగా వసూలుచేసినా ప్రణాళికతో నిమిత్తంలేని కర్చుని తగ్గించుకోకపోతే బడ్జెట్ లోటు తప్పదు.

ఆస్పత్రులలో ఫీజుల వసూలు

ప్రభుత్వ ఆస్పత్రులలో ఫీజులు వసూలుచేస్తారని వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ లక్ష్మణరావు చేసిన ప్రకటనను ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు ఖండించారు. కాని ఈ ఖండనను ఎవరూ నమ్మడంలేదు. అత్యంత ప్రధానమయిన విధాన నిర్ణయాన్ని మంత్రి ప్రకటించాలి. కాని దీనిపై తీవ్రవిమర్శ రాగలదన్న అభిప్రాయంతోనే కమీషనరుచేత ప్రభుత్వం చెప్పించి, అంత ప్రతిఘటన లేకపోతే అమలుచేయడానికి, నిశిత విమర్శ వస్తే ఉపసంహరించుకొనడానికి వీలుగా ప్రభుత్వం వ్యవహరించిందని ఎవరైనా అనుమానించడం సహజమే.

ఈ ప్రకటన చేసినవ్యక్తి ఉన్నతాధికారి. ఆయన బాధ్యతా రహితంగా వ్యవహరించారని చెప్పే వీలులేదు. పైగా ఆయన పత్రికలవారితో ఇది మంత్రివర్గ నిర్ణయమేనని కూడా చెప్పారు. ఒకవేళ ఆయన ప్రకటన పత్రికలలో సరిగా రాకపోతే, దీనిని సవరించుకోవడానికి మరునాడు సాయంకాలం వరకూ ఆగడం ఎందుకు? ఆదివారం సాయంకాలం పత్రికాప్రకటన పంపడానికి బదులు విలేఖరుల సమావేశాన్నే ఏర్పాటు చేయవచ్చుకదా? ఒకవేళ డాక్టర్ లక్ష్మణరావు చెప్పిన విషయాలు ప్రతిపాదనల రూపంలోనే ఉంటే, ఆసుపత్రులకు ఆయన సర్క్యులర్‌లు ఎలా జారీచేశారు? ఈ ప్రతిపాదనలనుజూన్1నుండిఅమలుచేయబోతున్నట్లుఎలాతెలిపారు?

ప్రభుత్వం ఇలాంటి ప్రతిపాదనలను ఏనాడూ ఆమోదించదని, ఒకవేళ ప్రతిపాదనలు అందినా తిరస్కరించి ఉండేదని డాక్టర్ కోటేశ్వరరావు అన్నారు. అయితే కమిషనరేట్ బాధ్యతా రహితంగా వ్యవహరించిందని ఆయన ఎందుకు చెప్పలేదు? ప్రభుత్వాన్ని ఇంతఅప్రతిష్టపాలుచేసే విషయాన్ని ప్రకటించిన కమిషనర్‌పై ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంది? డబ్బున్నవారు ప్రత్యేక చికిత్సలను కోరితే వారికోసం "పే క్లినిక్"లను ఏర్పాటుచేసేవిషయం ఆలోచనలో ఉందని మంత్రి చెప్పారు. కమిషనర్‌కు విషయాలను సరిగా అవగాహన చేసుకొనే శక్తి లేదంటారా? ఈ విషయంలో తప్పులను కమిషనరేట్‌పై నెట్టివేసే వీలులేదు.

ప్రభుత్వ ఆసుపత్రులలో ఉండే సౌకర్యాలే అంతంతమాత్రం. ఉన్న సౌకర్యాలయినా డబ్బు, పలుకుబడిగలవారికే కాని పేదలకు, మధ్యతరగతివారికి అందవు. ప్రభుత్వ ఆసుపత్రులను అడిపోసుకుంటూనే, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళలేక ప్రభుత్వ ఆసుపత్రులకు వెడుతున్నారు. ప్రతిదానికి చివరికి ఆస్పత్రిలో అడుగు పెడితేనేచాలు ఫీజులుపెట్టి అనారోగ్యం నుంచి ప్రభుత్వం డబ్బు చేసుకోవాలనుకోవడం విచిత్రం.

ఎండవేళ యింతకి మించినహాయి ఉందా అని!? (ఫొటో: కె. అహోబిలరావు)

గంటల పంచాంగం

శ్రీ ప్రభవనామ సం. జ్యేష్ఠమాస శు. పాడ్యమి గురువారం.

1987 వ సం. మే 28 : గురువారం శు.: పాడ్యమి రా. 10.18 రోహిణి : సా. 6-43, వర్జ్యం: ప. 10-00 మొదలు 11-45 వరకు వర్జ్యం : రా. 12-00మొదలు 2-39 వరకు.

1987 వ సం. మే 29 : శుక్రవారం. శు. విదియ రా. 12-13 మృగశిర రా. 9-11. వర్జ్యం: లేదు.

28-5-1987 గురువారం
శక సం. 1909- జ్యేష్ఠం-7.

దినఫలం

మేషం: ఆదాయమున్నది. రాజకీయంగా మేలు జరుగుట నిశ్చయం, యత్నిస్తే చాలు. ముఖ్యులను కలినికోగలుగుతారు, విద్యా విషయంగా పెంపు.

వృషభం: నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది. వ్యాపారంలో కొంత మేలున్నది. కొందరు క్రొత్త వ్యాపారం ప్రారంభించాలని ఆలోచిస్తారు.

మిథునం: నూతన వ్యక్తుల పరిచయం లాభదాయకం, వ్యవహారరీత్యా మేలున్నది. మాటకు విలువ గలదు. కుటుంబ సభ్యులతో తగాదాలు రాకుండా చూడాలి.

కర్కాటకం: వ్యవహార రీత్యా అనుకూలం. ప్రయోజనకరమైన వ్యవహారాలు సాగుతాయి. సగంలో ఆగిన వ్యవహారం సాంతం ఆగుటకు అస్కారం.

సింహం: ఇంటికి పెద్దలు వస్తారు. ధనవంతుల ప్రాపకం సమాజానికి అవకాశం. రాజకీయంగా మీ ఎత్తులు సాగవు. గమనించాలి.

కన్య: అనుకూల మిత్రులు చేరుతారు. మీకేదో ఆలోచన చెప్పి లాభదాయంగా నెరవేర్చగలుగుతారు. రాజకీయంగా మేలైన దినమే.

తుల: మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఉత్తర ప్రత్యుత్తరాల వలన అనేక విషయాలు తెలిసికొంటారు. నూతన వ్యక్తుల పరిచయం మీకు అనుకూలం, శ్రేయోదాయకం.

వృశ్చికం: శుభకార్య ప్రస్తావన జరుగుతాయి. కొందరకు తీర్థయాత్రా చరణానికి అవకాశం, కొందరకు రాజకీయంగా మేలున్నది,ఇప్పుడిపుడే వ్యవహారాలు జాగుపడుచున్నాయి ఈ రాశికి.

ధనుస్సు: అపూర్వ వస్తు సంపాదనకు అవకాశం. విద్యా వినయ సంపన్నులకు చక్కని అవకాశాలు లభిస్తాయి. స్త్రీల మూలకంగా గొడవలు రాకుండా చూడండి.

మకరం: ఉత్తముల స్నేహం లభిస్తుంది, కళా రంగావకాశాలు లభ్యమవుతాయి. గ్రహించండి. చుట్టుప్రక్కల వారితో గొడవలు రాకుండా చూడాలి.

కుంభం: అధికారం వృద్ధి అవుతుంది. ఆదాయమున్నది. కొందరు వ్యవహార పరిష్కారానికి ఉద్యుక్తులయ్యే దినం. బంధు వర్గంతో తగాదాలు రాకుండా చూడండి.

మీనం: ఉద్యోగ వృత్తులందు మేలున్నది. ఒకానొక విషయం ఆశాజనకంగా ఉంటుంది. వృత్తి యందు పెంపున్నది. అనుకూల వార్తాశ్రవణం కొందరి ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి, గ్రహించండి.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

(గత సంచిక తరువాయి)

14 ప్రసాదరావు ఓ జడ భరత స్వరూపుడు. అతడిది మొదట్నించీ తనకేం కావాలో తనకే తెలీని మనస్తత్వం. ఎంతసేపూ తన పుస్తకాలేవో తన స్లీపరీగోల ఏమిటో అంతే. బోడ్డుకట్టాడు గనకా, పేరొచ్చింది గనకా లాక్కొస్తున్నాడు. నిద్రలేస్తే చాలు, తన ఆఫీసు గదిలో లా పుస్తకాలమధ్య కూరుకుపోతాడు. చదువుపని నేరోజుల్లో డానకమ్మే ఏంకావాలో చూసి పేళకి అన్నీ అమర్చేది. ఇప్పుడు భార్య తీసుకుందా డ్యూటీ. కాఫీ పైకి తీసుకెళ్ళి, పళ్ళు తోమించి కాఫీ అందివ్వాలి. స్నానానికి భోజనానికి పదిసార్లు గొంతువినిపించుకోవాలి. ఈమధ్య ఇదుపోట్లలో పడి జయమ్మ అతడి పరిచర్యలోకూడా శ్రద్ధ తగ్గించేసింది.

వేణు తన ప్రాక్టీసు గురించి అడిగినప్పుడు అప్పుడే మెఱకువవచ్చినట్టు "ఆ... ఏమిటీ? నువ్వు అప్పుడే హౌస్‌సర్జన్సీ కూడా ముగించుకుని వచ్చేశావా? అయితే ఇంకేం. బోడ్డు కట్టెయ్యి" అన్నాడు సందరంగా.

"అదేనండీ. ప్రాక్టీసు ఇక్కడే పెడదామా లేక వేరేచోట కొట్టుఅద్దెకు తీసుకుందామా అని మిమ్మల్నడుగుదామని" అంది జయమ్మ.

"అదా?" అన్నాడు ప్రసాదరావు కొంచెం ఈ లోకంలోకి వస్తూ.

"నాన్నగారి సదిగావా? అయనేమన్నారు? నన్నడిగితే వేరే ఎక్కడో కొట్టు అద్దెకు తీసుకోవడంకంటే ఇక్కడ మన ఇల్లోనే క్లినిక్ ఓపెన్ చెయ్యడమే బెటరంటాను. ఎలాగూ ఇల్లు విశాలంగానే ఉంది. బోడ్డు గదులున్నాయి" అన్నాడు.

"నాన్న పిన్నికూడా అదే అంటున్నారు. నేనూ అలాగే చెయ్యాలనుకుంటున్నాను" అన్నాడు వేణు.

"వెరీగుడ్. మరింకేం. మంచిరోజుచూసి అదేదో కానిచ్చేస్తే సరి" అన్నాడు ప్రసాదరావు.

ఎలాగూ బడాడు విశాలమైన గదులు ఖాళీగా ఉంటాన క్లినిక్ బదులు ఏకరంగా నర్సింగ్‌హోమే ఆరంభించ నిశ్చయించారు. ఇంటికీ నర్సింగ్‌హోంకీ సంబంధం లేకుండా రెండు ఎంట్రన్సులు ఏర్పాటు చేయించారు. అవసరమైన పరికరాలూ అవీ తేవటానికి ఓ వారం పదిరోజులు తిరిగాయి. బెడ్లూ తదితర సామాగ్రి కరణం మునసబుల సహకారంతో తక్కువ ధరలకి కొనుగోలుచేశారు. ఓ డైరెక్ట్ మిల్‌వైపుకి ఓ కాంపౌండరు కుర్రాణ్ణి కుదుర్చుకున్నారు వేణు.

నర్సింగ్‌హోమ్ ప్రారంభించడమైంది. అరోజు సత్యనారాయణ ప్రకరం జరిగింది. డంబోళ్ళు దాదాపు అందరూవచ్చారు. బిలాయినించి శకుంతల, ఆమె భర్త, పిల్లలుకూడా వచ్చారు. ఆమె పురిటికి ఉండిపోయింది.

ఓవైపు పెద్ద కొడుకు అడ్వొకేటు బోర్డు, మరోవైపు చిన్నకొడుకు డాక్టరు బోర్డు చూసి మురిసిపోయేవారు జానకమ్మ, వెంకట్రావులు.

ప్రారంభంలో జనం అంతగా రాలేదు. అక్కడ ఎన్నో రోజుల్నించీ పాతుకుపోయిన డాక్టరొకాయన డబ్బు కళ్ళజూడందే పేషెంటువైపుకూడా చూడడు. ఎంత ప్రాణంమీదికొచ్చినా అడిగినఫీజు చేతిలోపడందే రోగినిచూడడు. ఎంత ఫీజైనా అప్పోసొప్పో చేసి అక్కరపడ్డప్పుడు అక్కడికి వెళ్ళక తప్పేది కాదు. అలాటిది ఇప్పుడే బోర్డుకట్టిన ఈ కుర్రడాక్టరు ఇంకెంత గుంజుతాడో అని హడలిపోయారు.

క్రమేణా చుట్టుపక్కల ఊళ్ళనించి, తమ గ్రామంనించి జనం రాసాగాడు. విజిట్స్‌కూడా వెళ్ళి వస్తున్నాడు పరిసర గ్రామాలకి. ఒకసారి అలాగే వెళ్ళి మూడురోజులతర్వాత వచ్చాడు వేణు. అతను లోపలికి రావటం, సరళ "నే వెళ్తున్నా" అని ఓ ధర్మకేక వేసి హైహీల్స్ టకటకలాడించుకుంటూ ఎక్కడికో వెళ్ళిపోవడమూ ఒకేసారి జరిగాయి. పోతూపోతూ వేణుకేసి ఒక్కచూపు చూసి పోయింది. ఆ కళ్ళల్లో ఎంత నిర్లక్ష్యమని? వెళ్తున్నానంటూ జవాబుకోసంకూడా ఎదురుచూడకుండా అలా వెళ్ళిపోతుంటే ఆశ్చర్యంగా ఉంది వేణుకి.

ఆమె వేషం ఎబ్బెట్టుగా ఉంది. ఇంతలావు పదరంతో అల్లిన పెద్ద జడ సగం ఊడిపోతోంది. ఆ చదువుకి తోడు బొలెడు పూలు. పొడుగాటి తిలకం, తెల్లటి పారిపోయినట్టున్న మొహాన కాటుకలేని పిల్లి కళ్ళు. మొహాన చెప్పలేనంత గర్వం.

[యింకావుంది]

ప్రైవేటు విద్యాసంస్థల అదుపుకి కొన్ని సూచనలు

రోజు రోజుకు పుట్టగొడుగుల్లా పెరుగుతున్న విద్యా సంస్థలను అదుపు చేయడానికి క్యాపిటేషన్ ఫీజువసూళ్ళను అదుపుచేయటానికి కొన్ని నిర్ణయాలను తీసుకుంటుందని ప్రకటించడం ప్రభుత్వం విద్యావిధానంలో మార్పులు తీసుకొని రావటం ఎంతైనా ఆనందించదగిన విషయం. ఎన్ని నిర్ణయాలు తీసుకున్నా ఏంచేసినా జరిగేది జడుగక మానటం లేదు.

ప్రయివేటు జూనియర్ కళాశాలను తీసుకుంటే వాటి యజమాన్యం డబ్బు కోసం తినరానిగడ్డి తినటం ప్రతి విద్యార్థికి ఒక శాపంలాపరిణమించింది. అసలు విద్యారంగం ఎక్కడికి నడుస్తుందన్న అనుమానం రాకమానదు. ప్రభుత్వం అనుమతి పొంది. కొన్ని నియమనిబంధనలనులోబడిపనిచేసినప్పటికి ఈ ప్రయివేటు కళాశాలయాజమాన్యాలు క్యాపిటేషను ఫీజుల వసూళ్ళతో పందికొక్కుల్లాబలుస్తున్నారంటే వివాదాంశం కానేరదు. దీనికి బాధ్యత బోర్డ్‌ఆఫ్ ఇంటర్మీడియట్‌దా లేక ప్రభుత్వానిదా? బాధ్యత పరిష్కార మార్గమేమైనా ఉందా? అలాంటి ప్రయత్నమే చేయదలచు కున్నట్లయితే అన్ని ప్రయివేటు కళాశాలల్లో ప్రవేశానికి ఒక నిర్ణీతమైన రేటిని నిర్ణయించి అ కాలంలో విద్యాశాఖాధికారినుండి గాని యం.ఏల్.ఏ. నుండి కాని బాధ్యతల్లో చేసే వారి సమక్షంలో ఫీజులు కట్టించితే కొంతవరకు ఈ క్యాపిటేషన్ ఫీజుకు విరుగుడు ఉంటుందేమో!

పైగా మింగుడుతో పాటు పేద పెద్దోళ్ళు కులంకు, తెగలకు ఇచ్చే ఉపకార వేతనాలను ఈ కళాశాలలోని యజమానులు దొంగ సంతకాలతో వేసుకు వేసి గుటకాయస్వాహా చేస్తుంటే ఊరుకోవలసిందేనా? బాధ్యతాయుతమైన సాంఘిక సంక్షేమశాఖవారుగాని, ప్రభుత్వంగాని పరిష్కారమార్గం వెదకదా? నిజమైన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందాలంటే ప్రభుత్వం సాంఘికసంక్షేమశాఖ ఇనుపహస్తంతో ఈ దొంగతనాలను అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రయివేటుకళాశాల యాజమాన్యాల్ద్వారా ఈ ఉపకార వేతనాలు అందజేసేకంటే ఒక శేటీ నిర్ణయించి బహిరంగంగా సాంఘిక సంక్షేమంవారి ఆధ్వర్యములోకాని స్థానిక శాసన సభ్యుడి సమక్షంలో అందజేస్తే ప్రభుత్వం పేదవిద్యార్థులకు ఎంతోమేలు చేసినవాడు అవుతాడు. తరచూ మెరుపు దాడులుచేస్తూఉండే సాంఘిక సంక్షేమ శాఖఅధికారులు, ప్రయివేటుయాజమాన్య కళాశాల అధిపతులు కుమ్మక్కైవుంటున్న సంగతి కూడా బట్టబయలు అవుతుంది. ఈ అక్రమాలను అరికట్టడానికి ప్రభుత్వం కంకణం కట్టుకోవాలి. గట్టి చర్యలు తీసుకుంటే ఎయిడ్‌రాక ముందు ఈ ప్రయివేటు కళాశాల యాజమాన్యాలు లెక్చరర్ల నియామకాలలో చేసే అవకతవకలను ప్రభుత్వం ఇచ్చే గ్రాంటులను ఎలా దుర్వినియోగపరుస్తుంది తెలుస్తుంది.

పుట్టగొడుగుల్లా పెరుగుతున్న ఈ విద్యా సంస్థలకు రిజిష్టరు ఇవ్వటంలో లోకాయుక్తకు ఈ బాధ్యతను అప్పగించి విద్యా రంగంలో ఒక నూతన అధ్యాయాన్ని ఏర్పాటు చేయటం ఎంతో అవసరం.

—దుగ్గిరాల గాంధీబాబు

ప్రస్తుత ప్రధాని ఇంకా పదవిలో కొనసాగితే....?

జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ భారత ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీని గురించి ప్రస్తావిస్తూ "ఆయన పని గనుక ప్రధానిగానే ఇంకా కొనసాగిస్తే దేశం సమూలంగా దెబ్బతినే అవకాశం ఉంది" అని తీవ్రంగా ప్రకటించాడు.

ఫెయిర్‌ఫాక్స్, బోఫోర్స్ వంటి విషయాలు ఈ మాజీ పాదయాత్రికుని చేత పైవిధంగా ప్రకటించేందుకు తోడ్పడి ఉండవచ్చు.

కనీసం శ్రీ రాజీవ్‌గాంధీని అధికారంలో నుంచి తొలగిపోయేలాచేసినా జాతీయ ఏకతా, సమగ్రతా మళ్ళీ పుంజుకోగలవని శ్రీ చంద్రశేఖర్ వెల్లడించడం ఉచితంగా ఉన్నట్లు అన్పించడంలేదు.

జాతీయ ఏకతాభావము, భారతీయ సమగ్ర జీవన పద్ధతి శ్రీ రాజీవ్ గాంధీతో ముడిపడి ఉండడంలేదు. ఎంతోమంది భారతీయులలో శ్రీ గాంధీకూడా ఒకరు.

పోతే శ్రీ రాజీవ్‌గాంధీని తొలగించడంవల్ల దేశం దెబ్బతినకుండా ఉంటుందని అనుకోవడం కూడా అనుచితంగానే ఉంటుంది. ప్రజలు ఎన్నుకొన్న ప్రధానిని తొలగించమని చెప్పే హక్కు- వాక్ స్వాతంత్ర్యరీత్యా శ్రీ చంద్రశేఖర్‌కి ఉంటే ఉండవచ్చేమోకాని, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడిన ఒక ప్రధానిని తొలగించాలనడం అశేష ప్రజాభిప్రాయాన్ని కించపరచినట్లుకాదా? అని ఎంతోమందికి సందేహం రావడంలో విపరీత మేమీలేదు.

సంమీదావం, సమైక్యభావం- ఇలాంటివన్నీ పదవుల్లోఉండే వ్యక్తులవల్ల పోషించబడవని అనిచిత్తశుద్ధి, దేశభక్తిగల ప్రజల గుండెలనుండి పుట్టుకొనివస్తాయని శ్రీ చంద్రశేఖర్ లాంటివాడు గుర్తించడం మంచిదేమో!

ఉత్తరకాండ

యామిజాల పద్మనాభస్వామి

అధికర్త – 1

సనవం వానరోభూత్వా పుత్రౌ
స్వస్య ప్లవంగమౌ 43
పింగేక్షణౌ హరివరౌ బలినౌ
కామరూపిణౌ
మధూన్యమృతకల్పాని పాయినౌ
తేనతౌ తదా 44

అలా వానరుడు అయి ఎదుటఉన్న కొడుకులను ఇద్దరినీ చూశాడు. రూపానికి వానరులే. పచ్చని కళ్ళవాళ్ళు. కామరూపులు. బలిష్ఠములైన శరీరాలు- వానరశ్రేష్ఠులుగా కనిపిస్తున్నారు. అప్యాయంగా చేరదీసుకుని అమృతానికి సాటివచ్చే తేనె విడివిడిగా వారిచే తాగించాడు.

గృహ్య ఋక్షరజస్తేతు
బ్రహ్మణోవంతిక మాగమత్
వారినిద్దరినీ తోడ్కొనుని ఋక్షరజసుడు బ్రహ్మవద్దకు వచ్చాడు.

[సశేషం]

లేఖలు

సినీ పరమార్థం

విమ్మస్థాయికి చేరుకున్న
సినీ సాహిత్యం
కాలాస్థాయికి చేరుకున్న
దురభిమాన సైత్యం
ప్రేక్షకులకు పోస్తున్న సైత్యం
విమర్శనల విలయనృత్యం
పరిణతిగెంచిన నటులకు భృత్యం
పత్రికా ప్రకటనల దౌత్యం
సినీ నిర్మాతలకు ధనాధిపత్యం
కళావ్యాపారులకు దేశాధిపత్యం
సాధిస్తున్నది నిత్యం!
సినీపరిశ్రమే! యిది సత్యం!!

- గాధిరాజు మధుసూదనరాజు, తాడిమర్రి.

రాష్ట్ర పెన్షనర్ల విజ్ఞప్తి

అర్యా, కేంద్రప్రభుత్వం, పెన్షనర్లకు నెలకు రు.500లు పైగా పెన్షన్ పొందుటకు, శాంక్షను చేసిన జి.ఓ.తారీ చేసింది. మన రాష్ట్రప్రభుత్వం తమ పెన్షనర్లకు కూడా మంజూరుచేసి చెల్లించాలి.

పెనుకటి బకాయిలు 3 వాయిదాలు డి.ఎ. త్వరలో చెల్లింపనకు జి.ఓ.తారీ చేయాలని కోరుచున్నాము.

దొంకాడ సత్యనారాయణమూర్తి (మూర్తిశ్రీ). రాష్ట్ర పెన్షనర్ల సంఘ ప్రతినిధి, పెద్దాపురం.

ముఖ్యమంత్రుల సదస్సు

అర్యా! ఈమధ్య జరిగిన "కాంగ్రెసేతర ప్రతిపక్ష ముఖ్యమంత్రుల సదస్సు" వల్ల వాడు సాధించింది ఏమీ లేదనేస్తాం. ప్రస్తుత దేశ పరిస్థితులు ఆందోళన కరముగా ఉంటే ఈ సదస్సులు,సమావేశాలవలన"వాడు"సాధించేదేమిటో బోధపడడం లేదు. రాష్ట్రం కరువు, తీవ్ర మంచినీటి ఎద్దడితో సతమత మవుతుంటే, ప్రజా సమస్యలు విన్నరించి దేశ పరిస్థితులు గురించి సమీక్షించటం కోచనీయం. ఈ సదస్సుల కంటే "ప్రజా సమస్యలు"పై దృష్టి సారిస్తే మంచిదని వాళ్ళకి మనవి చేస్తున్నాను. ఫెయిర్ ఫాక్స్, బోఫోర్స్ లతో సతమత మవుతున్న దేశాన్ని కాపాడటం కోసం "వాడు" ప్రస్తుత ప్రభుత్వానికి మద్దతు నిచ్చి ప్రజల మన్ననలు చూరగొంటూనని ఆశిస్తున్నాను.

నింగం దత్తాత్రేయ మూర్తి, 8-2-5 లాయరుపేట ఒంగోలు - 523 002

కలం స్నేహం

అర్యా, నేను కలం స్నేహం చేయాలని అభిలషిస్తున్నాను. చదువు బి.కాం., వయస్సు 27సం॥లు. హాబీలు- కలం స్నేహం. రేడియో కార్యక్రమాలు వినడం, స్టాంపుల సేకరణ, ప్రకృతి ఆరాధన.

ఎ. నాగయ్యనాయుడు, ఎ. రామస్వామినాయుడు, 19-96.1 బాలాజీ నగర్, నెల్లూరు.

జ్యోతిశ్శాస్త్ర సలహాలు

* గండేటి అప్పలస్వామి-గరివిడి
శతభిషా నక్షత్రానుసారం మీ పిల్లవాని విద్యాధ్యాసం బాగా సాగుతుంది.

* టి.శ్రీనివాసరావు-హర్నాపురం
పుష్యమి నక్షత్రానుసారం 1987 88, 89 సంవత్సరాలు బాగుంటాయి. మీ ప్రయత్నం ఆపవద్దు.

* పి. గౌరీశంకర్ - తణుకు.
కన్యారాశి ననుసరించి 1986-87 అనుకూలంగానే వుంది. మీ విద్యాధ్యాసం విజయవంతంగా ఉంటుంది.

* దాడి వెంకటరమణ -
విశాఖపట్టణం
సింహరాశి ననుసరించి ఇంతవరకు రాకపోతే 1987 జూన్- 1988 డిశంబరు మధ్య ఉద్యోగప్రాప్తి.

* మూసా అలీఖాన్ -
మిర్యాలగూడ
అనూరాధ నక్షత్రం వృశ్చికరాశి వారికి ఏలినాటి శనిదోషం 1990 జూన్‌వరకు ఉంటుంది. ఆ తదుపరితనే ఏ ప్రయత్నమయినా ఫలిస్తుంది.

* సి. నరసింగరావు-కల్యాణదుర్గ్
శారదాంబ పుట్టినతేదీ 6 అయితే రేవతి, వీరికి జననాది దశలు బుధ-కేతు-శుక్ర- రవి దశలు సాధారణంగా వుంటాయి. 16 అయితే ఆ రోజ జననాది బుధ- కేతు దశలు మంచివి కావు. శుక్రదశ వస్తే యోగం.

* ఇప్పగుంట నారాయణరెడ్డి -
కావలి
ఇంతవరకు కాకపోతే 1987 మే 28 నుండి 1990 జనవరి 28 వరకు గల శుక్రదశా గుర్వంతరంలో వివాహ సూచన.

* కొమ్మం వెంకట సత్యప్రభాకర్ - శివదేవుని చిక్కాల
బహుశా శనిదశ 1992 వచ్చే వరకు సాగవచ్చు. ఉద్యోగం వచ్చినా నిలవదు. ఏదో వృత్తిని ఆశ్రయించడం మంచిది.

* బి.వి. రాధాకృష్ణ - పత్తెనపల్లి
1988 అక్టోబరు 28 నుండి వచ్చు శుక్ర మహాదశలో వివాహం, ఉద్యోగం సంభవం.

* కిషోర్‌కుమార్ - నల్లగొండ
మిధునరాశి ననుసరించి ఇంతవరకు మీ కోరిక నెరవేరనిదో ఇకముందు కాదు.

* అప్పయ్యమ్మ - కాకినాడ
ఇంతవరకు సవ్యత కుదరనిదో శని రాహు కేతువులకు తగిన గ్రహశాంతి చేస్తే 1988లో అవకాశం వుంది.

* యారా భవన్నారాయణ -
కాకినాడ
1987 మే - జూన్‌లో శనిదశ ప్రారంభమయితే వ్యవసాయం, ఏదైనా విజన్స్వీ వ్యాపారం చేయవచ్చును.

వైవజ్ఞరత్న
తాయ్యేటి భానుమూర్తి
గమనిక :— తనకు తెలిసిన జాతక చక్రాలు వేరే కాగితంపైపేసి జననకాల నక్షత్రం, గ్రహాలు గ్రహదశాశేషం, మొదలయిన వివరాలు వ్రాసి ఎక్షప్రశ్నల పత్రిక కూపను జతచేసి పంపాలి. సమాధానాలు వరుసక్రమంలో ప్రచురింపబడుతాయి.

అందరికీ న్యాయం

అశ్లీల సాహిత్యం నేరం

నేటి కాలంలో అనేక రకాలైన గ్రంథాలు వెలువడుతున్నాయి. ఈ గ్రంథాలు శృంగారపరంగా ఉన్నా, కొన్ని మితిమీరిన స్థాయిలో కూడా ఉంటున్నాయి. శృంగారం అవధులు దాటినప్పుడు అశ్లీల సాహిత్యంగా భావిస్తారు. పుస్తకమైనా కరపత్రమైనా బొమ్మయినా, చిత్రమైనా, ఏదైనా అతిరమైన శృంగారం మితిమీరితే లైంగిక విన్యాసాలు చూపితే ఆ పత్రాలు పుస్తకాలు బహిష్కరించాలి. ఎవరైనా అటువంటి పత్రాలు కాయితాలు పుస్తకాలు అమ్మినా అద్దెకిచ్చినా పంపిణీచేసినా లేదా ప్రజలు తిరిగే ప్రాంతాల్లో ప్రదర్శించిన లేదా ప్రచారము చేసినా లేదా అటువంటి కరపత్రాలుసృష్టించినాఅటువంటిపుస్తకాలు కలిగివున్నా అది నేరంగా భావిస్తారు. ఒక్కొక్కసారి వ్యాపారరీత్యా అటువంటి గ్రంథాలు ఎగుమతి దిగుమతి చేస్తూ లేదా తనకు తెలిసి అటువంటి వ్యాపారం సాగించినా అది నేరమే. అటువంటి వ్యాపారాల్లో లాభాలు పొందినా ఆ లాభంకోసం ఇతరులచేత అటువంటి వ్యాపారం చేయించినా నేరమే.

ఒక్కొక్కసారి ఇటువంటి అశ్లీల సాహిత్యం ప్రకటనరూపంలో కూడా వెలువడుతుంది. అటువంటి సందర్భాలలో ప్రకటనలు పత్రికల్లో తీసుకోపోయిన బాహ్యప్రదర్శన ద్వారా వ్యాపారస్తులు చేస్తుంటారు. అటువంటి అశ్లీల సాహిత్య వ్యాపారంతో ఏ విధమైన సంబంధం ఉన్నా అది నేరం కిందనే భావిస్తారు. ఇటువంటి నేరాలు చేసినవారికి రెండు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, రెండువేల రూపాయల జుర్మానా కోర్టువారు విధిస్తారు. రెండు మూడుసార్లు ఇదేనేరం చేసినట్లయితే 5 సంవత్సరాలదాకా కఠినకారాగారశిక్షకు. 5000 జుర్మానాకూడా వెయ్యవచ్చు.

ఐతేఇటువంటినేరాలపరిధిలోకికొన్ని గ్రంథాలు, పత్రాలు, చిత్రాలురాని ఉదాహరణలు కూడా ఉన్నాయి. ఐతే అటువంటి వస్తువు శాస్త్రరీత్యా సాహిత్యరీత్యా, చిత్రలేఖనంరీత్యా తదితర అనుబంధ అంశాల దృష్ట్యా లేదా మత పరంగా లేదా శిల్ప సంపద దృష్ట్యా దాచుకున్నట్లయితే అటువంటివస్తువులు అశ్లీలసాహిత్య పరిధిలోకి రావు. ఏదైనా పురాతన దేవాలయ శిల్పాలు ఇతర శిల్పాలు అశ్లీలంగా ఉన్నా అవి చరిత్ర ప్రతిబింబాలుగా దాచుకున్నప్పుడు నేరం కింద రాదు. అటువంటి శిల్పాలుకల దేవాలయాలు ప్రజల యొక్క ఉపయోగానికి వాడబడతాయి. ముఖ్యంగా శిలాన్ని సిగ్గును అవమానించే ఎటువంటి పరికరమైనా అశ్లీలంగా పరిగణించవచ్చు. మనసులను కలుషితం చేయగల ప్రచురణలు అశ్లీలంగా భావించవచ్చు. రాజ్యాంగం ప్రకారం ఇచ్చిన వాక్ స్వాతంత్ర్యం నకు కూడా కొన్ని పరిమితులు ప్రజా సంక్షేమం దృష్ట్యా విధించబడ్డాయి. నైతిక పతనం చూపిన వాక్ స్వాతంత్ర్యం చట్టపరంగా అనుమతిస్తాడు, ఏ సాహిత్యమైనా అశ్లీలమని భావించడానికి ముఖ్య లక్షణాలు ఆ సాహిత్యం పాఠకులను ప్రభావితంచేసి మనసును నైతిక పతనానికి ప్రేరణ చేసేదిగా ఉండాలి. అలాంటి కళ రెండూ కలిసి మిళితమైనప్పుడు కళ ఎక్కువ పాలులో ఉంటే అశ్లీలతను పట్టించుకునే అవసరం లేదు.

ముఖ్యంగా పుస్తక వ్యాపారస్తులు అశ్లీల సాహిత్యం అని తెలిసి వ్యాపారం చేసినట్లయితే అది నేరంగాభావించబడును. ఎవరైనా తాను అమ్మే సాహిత్యం అశ్లీలమని తెలియక అమ్మినట్లయితే నేరంవల్ల కలిగే శిక్ష కొంత తగ్గగలదు. ఒకరి పక్షాన మరొక వ్యాపారస్తులు అమ్మినప్పుడు కూడా మొదటి వ్యాపారస్థునికి అది అశ్లీలసాహిత్యమా కాదా అన్న విషయం ప్రముఖ పాత్ర వహిస్తుంది. బాధ్యతబట్టి నేరం పరిణామం మారుతుంది. అటువంటి అశ్లీల సాహిత్యం ముద్రించేవారుకూడా నేరస్థులే. సైనర్ పిల్లలకు ఇటువంటి సాహిత్యం అమ్మినా అద్దెకిచ్చినా అటువంటి నేరస్థులకు మూడు సంవత్సరాల కఠిన కారాగారశిక్ష, రెండువేల రూపాయల జుర్మానా రెండవసారి తప్పకుండా ఏడు సంవత్సరాల కఠిన శిక్ష, 5000 రూపాయలు జుర్మానా కూడా విధించవచ్చు. ఏదైనా అశ్లీల సాహిత్య వ్యాపారం తీవ్ర నేరంగా అధునిక వ్యాపారస్థులు గమనించాలి.

—పోతుకూచి సాంబశివరావు

4 కోట్లతో పెన్నారు డెల్టా ఆధునీకరణ

వెంకటగిరి, మే 27 : నెల్లూరు జిల్లా అల్లీపురం గ్రామంవద్ద జాపర్ సాహెబ్ కాలువపై నిర్మించబడిన వంతెనకు ఇటీవల రెవిన్యూ శాఖామంత్రి శ్రీ యన్. శ్రీనివాసులురెడ్డి ప్రారంభోత్సవం చేశారు. నాటి సభకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ దేగా నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు.

నెల్లూరు జిల్లాలో పెన్నారు డెల్టా ఆధునీకరణకు రు. 4 కోట్ల అంచనాలో సమగ్ర పథకం వైద్య పరిశీలనలో వుందని ఇప్పటి వరకు పెన్నారు డెల్టా అభివృద్ధికి కోటిరూపాయలు బడ్జెట్ చేయబడిందని మంత్రి చెప్పారు.

నెల్లూరు రూరల్ మండల అధ్యక్షులు శ్రీ రమణయ్య, సోమశిల సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీ సూర్యనారాయణరాజు, నెల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ యం. వి. రమణ ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. (వి)

మన మండలాల అధ్యక్షులు

విద్యాభివృద్ధికి గట్టి కృషి

తూ. గో. జిల్లా ఏలేశ్వరం మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ అలమండ పాండురంగస్వామి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. ఏలేశ్వరంలో ఉన్నత కుటుంబానికి చెందిన శ్రీ పాండురంగస్వామి పలు నిరుపేదలకు సేవలందించారు. ఏలేశ్వరం గ్రామ పంచాయితీకి 17 సంవత్సరాలు పనిచేసి ప్రజల అదరాభిమానాలు చూరగొన్నారు. రాష్ట్ర డైరెక్టర్ బోర్డు మెంబరుగా గత రంలో మూడు సంవత్సరాలు పనిచేశారు.

మొదటినుండీ వీరి కుటుంబం రాజకీయ కుటుంబంగానే పేరుగాంచింది.

మండలాధ్యక్షులుగా ఏమి చేయదలిచారని ప్రశ్నించగా, శ్రీ పాండురంగస్వామి ఈ మండల ప్రజల నీటిసమస్య తీర్చడం తన ప్రథమ కర్తవ్యమని, రోడ్లు, కరెంటు మొదలైన ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి కృషిచేస్తానని, ముఖ్యంగా విద్యార్థులంటే ప్రాణమనీ, భావితరాలకు వారే మార్గదర్శకులు, వారి విద్యాభివృద్ధికి గట్టి కృషి చేయనుచానని చెప్పారు. నావిద్యాభిమానానికి చిహ్నంగా మా తల్లిగారి పేరున గరల్స్ హైస్కూలు కట్టించదలచానని చెప్పారు. పై సమస్యలు పరిష్కరించడానికి, అభివృద్ధి సాధించడానికి జిల్లా పరిషత్ చైర్మన్, సంబంధిత ఉద్యోగులు పార్టీప్రమేయం లేకుండా సహకరించాలని శ్రీ స్వామి కోరారు. (వి)

అన్ని గ్రామాలలో గ్రంథాలయ శాఖలు

గుంటూరుజిల్లా మాచవరం మండలాధ్యక్షునిగా శ్రీ వంగర మల్లయ్య (45) కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. వీరి స్వస్థలం మాచవరం.

ప్రాథమిక విద్య కు గుర్తై చెప్పి రాజకీయాల్లో పాల్గొన్నారు. మాస్టర్ వీరవరిగా పేరొందిన శ్రీ వంగరమల్లయ్య మాచవరం సర్పంచ్‌గా పనిచేశారు.

రోడ్ రవాణా, విద్య, మంచినీటి, సాగునీటి సమస్యలతో సతమతమౌతున్న మండలం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. అక్రమంగా త్రవ్వబడుతున్న సున్నపురాయి రవాణాను అరికడతానన్నారు.

అన్ని గ్రామాల్లో గ్రంథాలయ శాఖలు ఏర్పరచుటకు, బలహీనవర్గాల కాలనీలు ప్రారంభించుటకు, చేనేత కార్మికుల అభ్యున్నతికి తీవ్రకృషి చేయగలన్నారు. (వి)

పేదలకు పక్కాఇళ్ల నిర్మాణానికి కృషి

నాపై అత్యంత విశ్వాసంతో చేమూరు మండల అధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రజలకు తన కృతజ్ఞతలను శ్రీ విష్ణుమోల్కుల బసవపున్నయ్య తెలిపారు.

1981లో పెదవరిపాలెం గ్రామమునకు గ్రామ పంచాయితీ అధ్యక్షులుగా ఎన్నికైన తరువాత గ్రామమునకు ముఖ్య సమస్యలైన రోడ్లు, ఎలక్ట్రిసిటీ,హరిజన వాడలో రు. 80వేలతో స్కూలుభవనం, గ్రామములో రు. 80 వేలతో మరియొక స్కూలుభవనం, గ్రామ పంచాయితీ ఆఫీసు కం-గ్రంథాలయంను రూ. 50 వేలతో నిర్మించి, నీటి సమస్యను త్వరిత గతి తీర్చే నిమిత్తం 20 బోరింగ్ పంపులు రూ. 30 వేలతోను, 2 బావులను 5 వేల రూపాయలతోను నిర్మించి, గిరిజన, వెనుకబడిన, ఆర్థికముగా వెనుకబడిన కులాలవారికి 27 మందికి ఇండ్లస్థల పట్టాలను, ఆర్థికముగా వెనుకబడిన, వెనుకబడినవారికి 30 పక్కా గృహములను 2 లక్షల 30 వేల రూపాయలతో నిర్మించి గ్రామ ప్రజల మన్ననలను పొందారు.

మండలంలోని 17 గ్రామాలలో నిలువ నీడలేని నిరుపేదలకు పక్కా గృహనిర్మాణము ఏర్పాటుచేసే నిమిత్తం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.

మీరు కాంగ్రెస్‌పార్టీ తరపున విజయాన్ని చేపట్టారుకదా? పార్టీ తత్వములో వనులు చేస్తారా? అన్న ప్రశ్నకు— 17 గ్రామం ప్రజలు ఇప్పుడు తనకు కన్నబిడ్డలతో సమానమేనన్నారు. గ్రామానికి మంచిపనులు చేయటానికి ఏ పార్టీవారు ముందుకు వచ్చినా వారికి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, అటువంటివారిని హృదయపూర్వకంగా అభినందిస్తానని చెప్పుచూ, ఏ ఏ గ్రామాలకు ఏ ఏ పనులు కావాలో ఆ గ్రామానికి చెందిన నాయకులు తెలియవర్చి తనతో సహకరించవలసిందిగా కోరారు. (వి)



మంచినీటి ఎద్దడి శాశ్వత నివారణ

అదోని మండలానికి తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ టి. దానప్ప (34) అధ్యక్షులుగ ఎన్నికయ్యారు. పెద్ద కుంబళం వాస్తవ్యులు. వాల్మీకి(బోయ) కులానికి చెందినవారు. 8 వ తరగతి వరకు విద్యాభ్యాసము. వృత్తిరీత్యా వ్యవసాయదారులు. తె. దే. పార్టీలో మొదటినుంచి చురుకుగా పాల్గొంటూన్నా రాజకీయాల్లో పాల్గొనడం ఇది మొదటి సారి.

అదోని మండలం త్రాగునీటి ఎద్దడిని శాశ్వతంగా తొలగించుటకు కృషిచేస్తానని అన్నారు. అవసరమైనచోట్ల గొట్టపు బావులు, కుంఖుస్థాపనంతో తదితర కారణాలతో ఆగిపోయిన అన్ని రక్షిత మంచినీటి పథకాలు పూర్తిచేయుటకు హామీ ఇచ్చారు. రోడ్లు, రవాణా సౌకర్యాలు మెరుగుపరచడమేగాక అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం ఏర్పాటుచేయుటకు కృషి చేస్తానని అన్నారు. అన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి,పాఠశాల భవనాలనిర్మాణం, త్రీంకు మరుగుదొడ్లు, బలహీనవర్గాలకు ఇళ్ళస్థలాలు, శాశ్వత గృహ నిర్మాణము విద్యాభివృద్ధికి, వైద్య సౌకర్యాలు మెరుగుపరుచుటకు, వ్యవసాయ కూలీల పెన్షను, వితంతు వృద్ధాప్య పింఛను ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు. గ్రామాభివృద్ధికి అందరి సహాయ సహకారాలు అర్థిస్తానని అన్నారు.

ప్రాథమిక విద్యను మెరుగుపరుస్తా

కృష్ణాజిల్లాపమిడిముక్కల మండలంలోని కూడేరు అను ఒక చిన్న కుగ్రామంలో జన్మించిన శ్రీ లోయరామశాస్త్రి ఇటీవల జరిగిన మండం ప్రజా పరిషత్ ఎన్నికలలో పమిడిముక్కల మండలాధ్యక్షునిగా తెలుగుదేశంపార్టీ అభ్యర్థి శ్రీ దొక్కు శేషయ్యపై ఘన విజయం సాధించారు.

శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ అనంతపూర్‌లో ఎం.ఎ. డిగ్రీ తీసుకొన్నారు. తన పాలనలో ముఖ్యంగా ప్రాథమిక విద్యను అభివృద్ధిపర్చగలనని యస్.సి, టి.సి. బలహీనవర్గ ప్రజలకు ఇండ్ల స్థలాలిచ్చి, గృహ నిర్మాణానికి కృషి సల్పగలనని, మండలంలోని రోడ్లు అభివృద్ధికి, రైతుల సంక్షేమ పథకాలకు విశేష కృషి సల్పగలనని సాయశక్తులా మండలం అభివృద్ధికి కృషి చేస్తానని వీరంకి లాకు వద్ద ఇరుకుపాత వంతెన స్థానే కొత్త వంతెన నిర్మాణపు కృషికి పనిచేయగలనని ఆయన చెప్పారు. (వి)

చుండూరు మండల పురోగతికి దీక్ష

చుండూరు మండలానికి రావలసిన వసతులకోసం జిల్లాపరిషత్ నిధులనుండి పొంది మండలం పురోభివృద్ధికి గట్టిగా పాటు పడతానని చుండూరు మండలానికి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా ఎన్నికైన హమీడి శ్రీకాంత్ చెప్పారు. చుండూరు మండలంలోని మోదుకూరు, పరిమి, కొత్తపల్లి, నార్కెళపల్లి గ్రామాలకు లింకురోడ్లు, ఆగపాడు మండూరు, గ్రామాలలో రక్షిత మంచినీటి పథకాల నిర్మాణానికి, పక్కా ఇళ్ళ నిర్మాణాలు విస్తృతం చేయడానికి గట్టి కృషి చేస్తానని శ్రీకాంత్ మండం ప్రజలకు హామీ ఇచ్చాడు.

అంపాడు, చుండూరు, వరిపేడు గ్రామాలలోనివసించే చేనేత కార్మికులకు ప్రత్యేక ఉపాధి చేపట్టడంతో పాటు, విద్యుత్ సౌకర్యంలేని పల్లెలకు విద్యుత్ వసతి కలిగించేందుకు కృషిచేస్తానని ఆయన తెలిపారు.

గ్రామీణ ప్రాంతంలో జన్మించిన తనకు అనేక గ్రామీణ సమస్యలపట్ల ఒక అవగాహన వుందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి తగిన పరిష్కార మార్గాలను పార్టీ, కుల, రాజకీయ, వర్గ రహితంగా ప్రజాసేవ చేయాలన్నదే తమ దృఢ సంకల్పమని శ్రీ కాంత్ పేర్కొన్నారు.

జూన్ షెడ్యూలుతో దొంగగారు స్వాగతంపూర్తి!

శుభోదయ ఆర్ట్ ప్రొడక్షన్స్ కృష్ణలో నిర్మిస్తున్న "దొంగగారు స్వాగతం"చిత్రానికి ఉదయమండలంలో పదిరోజుల షూటింగ్ పూర్తయింది.

అక్కడ మూడు పాటలు, కొన్ని సన్నివేశాలు చిత్రీకరింపబడ్డాయి. కృష్ణ-విజయశాంతి పాల్గొన్న ప్రణయ గీతాలను నృత్య దర్శకుడు సలీం నేడి నేడిగా, వాడివాడిగా చిత్రీకరించారు.

జూన్ 1 నుంచి 15 వరకు జరిగే షెడ్యూలులో చిత్రం పూర్తవుతుంది అన్నారు నిర్మాత శ్రీ అబ్బులు.

ఈ షెడ్యూలులో 2 పాటల చిత్రీకరణ, క్లయిమాక్స్ తీస్తున్నట్టు దర్శకుడు శ్రీ జి. రామ్మోహనరావు తెలిపాడు.

తారాగణం : కృష్ణ, జగ్గయ్య, సత్యనారాయణ, వినోద్, గిరిబాబు, గొల్లపూడి, వేలు, సుధలేఖ సుదాకర్, కె.కె. శర్మ, మీనాక్షి. విజయశాంతి, అన్నపూర్ణ, జె. విజయ, విజయవాణి.

సాంకేతికవర్గం : కథ, మాటలు - సాయినాథ్, సంగీతం - చక్రవర్తి, కెమెరా - పుష్పాల, దర్శకత్వం - సత్తిబాబు, ప్రొడక్షన్ కాం - కె.ఎల్.ఎన్. సత్యం. అనుమంతు, సహనిర్మాత - సి హెచ్. సత్యనారాయణ. నిర్మాత - అబ్బులు, చిత్రానువాదం, దర్శకత్వం - జి. రామ్మోహనరావు.

— శ్రీనివాస్

సినిమా వార్తలు

బంగారుకు శ్రీ రావు ఘాటయిన సమాధానం!

నిర్మాత శ్రీ ఆదిశేషగిరిరావు, రాజ్యసభలో గోపాంరావుగాడు చేసిన ప్రసంగంపై ప్రకటించిన విమర్శకు, ఘాటుగా సమాధానం యిచ్చాడు శ్రీ రావు.

మే 19న శ్రీ గోపాంరావు తన యింట పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేసి, నలభై నిముషాలు వివిధ అంశాలపై ప్రసంగించాడు.

"శ్రీ ఆదిశేషగిరిరావు లాంటి జినీ ప్రముఖుడు తెలిసీ తెలియని సమాచారంలో నాపైచేసిన ఆరోపణ జుగుప్సాకరంగా వుందని చెప్పడం నా కనీసధర్మంగా భావిస్తున్నాను.

మానవ వనరుల మంత్రిగారిని నెన్నారు విధానంలో జరుగుతున్న అక్రమ, ఏకపక్ష నిర్ణయాలను గూర్చి ప్రస్తావిస్తూ, అందులో ఓ పాయింటుగా ఓ చిత్రాన్ని వుదహరించాను. రాజ్యసభలో నేను ఏంమాట్లాడానో తెలియకుండా,అర్థరహితమైన నిందారోపణ చెయ్యడం ధర్మబద్ధంగా లేదు అన్నాడు రావు గొవాలరావు. ఎన్. డి. సి.లో వున్న సభ్యులందరు తెలుగుదేశం పార్టీకి చెందిన వాళ్లు కాదు. నేను, శ్రీ మురళీమోహన్ మాత్రమే ఆ పార్టీకి సంబంధించిన వాళ్ళం. అన్నగారి అభిమాన పాత్రులయిన వారు ఆ కమిటీలో వుండడం తప్పు ఎలా అవుతుంది?

కాంగ్రెస్ పాలనలో వున్నప్పుడు నియమించిన సంఘంలో ఆ పార్టీకి సంబంధించిన వాళ్ళనే సభ్యులుగా నియమించిన విషయం సదరు నిర్మాతకు తెలియదా.

ఎన్.డి.సి.లో అవకతవకలు జరుగుతున్నది. యిప్పుడు కాదు. 1982లో శ్రీ హనుమంతరావు ఓ డైరెక్టరుగా వున్నప్పుడు, పదిలక్షలు పద్మలయాపు కేయించబడ్డాయో, అప్పుడు జరిగింది అవక, తవక.

వినోదం పన్ను నుంచి వచ్చే పదిశాతం రాబడిని కేవలంనినిమా పరిశ్రమ అభివృద్ధికి మాత్రమేగాక, సాంఘీక, సాంస్కృతిక అభివృద్ధి పథకాలను కూడా ఇచ్చు పెట్టడం జరుగుతుంది. ఇది శ్రీ శేషగిరిరావుకు తెలియదనుకుంటాను.

అన్నపూర్ణ, పద్మలయా స్టూడియోస్ గూర్చి నేనుఎందుకు మాట్లాడాలి. ఎవరి హక్కుల్లోకోసం, వారే పోరాడడం సమంజసం.

నేను రాజ్యసభలో ఏంమాట్లాడానో, దానిని శ్రీ బంగారుకు వివరించవలసిన అవసరం నాకు లేదు. అయినప్పటికీ, ఓ ప్రముఖ నిర్మాత చేసిన అబద్ధపు ఆరోపణను ఖండించకపోతే, మన స్పాక్షి,ఒప్పుకోడుకదా. అందుకే ఈ పత్రికా సమావేశం అన్నాడు శ్రీ రావు గోపాలరావు.

—శ్రీనివాస్

చౌక డిపో డీలర్ల యిష్టారాజ్యం

గుత్తి, మే 27 : గుత్తి మండలంలోని పల్లె ప్రాంతాల చౌక డిపోలలో అనేక అక్రమాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవటంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామీణ చౌక డిపో డీలర్లు దియ్యం, పామోలిన్ నూనెను తూకం కాకుండా కొలిచి ఇస్తున్నారు. కొందరు డీలర్లు ఎవరికి ఎంత దియ్యం. చక్కెర, పామోలిన్ నూనె ఇస్తున్నదీ కార్డులలో నమోదు చేయకుండా గుర్తులు పెడుతున్నారు. కొన్ని గ్రామాలలో కుటుంబానికి నెలకు 25 కేజీలు దియ్యం యివ్వవలసి వుండగా కేవలం పది, పదిహేను కేజీలు మాత్రం ఇచ్చి పంపుతున్నారు. రెండు రోజులు ఆగి వెళ్ళిన వారికి అసలే దియ్యం యివ్వడంలేదు. కొంత మంది చౌక డిపో డీలర్లు అసలు రశీదు ఇవ్వటంలేదు. చదువురాని గ్రామీణులను మోసం చేస్తూ 10 కేజీలు దియ్యం వేసి 25 కేజీలు వేసినట్లు నమోదు చేస్తున్నారు. సంబంధిత అధికారులు గ్రామంకు వెళ్ళి డిపోలను తనిఖీ చేయకుండా తమ వద్దకే వైస్సు తెప్పించుకొని సంతకాలు పెడుతున్నారు.

కొత్త ట్రాన్సుఫార్మర్లు

గుత్తిపట్టణంలో లోవోల్టేజీ నివారణకు కొత్తగా మూడు ట్రాన్స్‌ఫార్మర్లను అమర్చినట్లు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్, బి. చంద్రపతి చెప్పారు. మెయిన్ బజారులో గోపాలం బావిదగ్గర 100 కె.వి.ఎ. కెపాసిటి గల ట్రాన్స్‌ఫార్మరు అమర్చారు. జీనివల్ల మైన్‌బజారు, జెండగెరి, బండగెరి, కుంటరట్టు ప్రాంతాల్లో విద్యుత్ మెరుగు పడుతుంది. గుంతకల్లు రోడ్డులో ఓవర్‌బ్రిడ్జి దగ్గర 60 కె.వి.ఎ. కెపాసిటిగల ట్రాన్స్‌ఫార్మరు అమర్చారు. దానివల్ల గుంతకల్లు, పాతబస్టాండు. ఆర్. టి. సి. డిపో ఏరియా ప్రాంతాలకు విద్యుత్ సరఫరా జరుగుతుంది కీటలో 63 కె.వి.ఎ. కెపాసిటిగల ట్రాన్స్‌ఫార్మరు అమర్చడంతో కోటప్రాంత పంటా విద్యుత్ సరఫరా మెరుగవుతుంది.

గుత్తికటిక వీధిలో లోవోల్టేజీ సమస్య తీరడానికి అదనపు లైన్ లాగవలసివుంది. ఆ వీధి ఇరుకుగా వున్నందున కొంత సమస్యగా వుంది. త్వరలోనే ఆ ప్రాంతంలో లోవోల్టేజి సమస్య తీరుస్తారు.

పిల్ల కాల్వకై వినతి

పెద్ద వడుగూరు మండలంలోని చిన్న వడుగూరు గ్రామ పొలాల్లో ఉన్న ఎం. పి.ఆర్. నార్త్ కెనాల్ 17వ డిస్ట్రిబ్యూషన్ 82 కాలువ నుండి పిల్లకాల్వను ఏర్పాటు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ పొలాలు నీటి పారుదల కోసం, లోకలైజేషన్ అయినా నీటి పారుదల సౌకర్యం కల్పించలేదు. పిల్ల కాల్వను ఏర్పాటు చేస్తే 80 ఎకరాల వరకూ నీటి పారుదల సౌకర్యం కలుగుతుంది. ఈ మేరకు ఎక్జిక్యూటివ్ ఇంజనీరు లోకలైజేషన్ అనంతపురం వారికి స్పెషల్ డిప్యూటి కలెక్టరు లోకలైజేషన్ అనంతపురం వారికి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు.

ఆరోపణలుమానండి

గుత్తి నియోజకవర్గం కాంగ్రెస్ సభ్యుడు శ్రీ యన్. గాదిలింగప్ప, గుంతకల్లు పురపాలకసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. జగదీశ్ గత కొంతకాలంగా ఒకరిపై ఒకరు పత్రికల్లో ఆరోపణలుచేసుకొంటున్నారు. పట్టణంలో పుట్టెడు సమస్యలు ఉండగా వాటి పరిష్కారానికి ప్రయత్నించకుండా ఇద్దరు ప్రజా ప్రతినిధులు పరస్పర ఆరోపణలు చేసుకోవటంపట్ల ప్రజలు అంచోళన చెందుతున్నారు. లక్ష 25 వేల జనాభావున్న గుంతకల్లు పట్టణంలో నిర్మించతలపెట్టిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకు పెండర్లను పిలవటంతోనే ఆగిపోయింది.

పట్టణ నీటిసమస్య తీర్చటానికి ఒక దశలో శ్రీ గాదిలింగప్ప శ్రీ జగదీశ్‌లు కలిసి ముఖ్యమంత్రి వద్దకు వెళ్ళి పరిస్థితి విశదీకరించి చెప్పి నీటిఎద్దడి నివారణకు నిధులు కోరారు. అయితే గత మార్చిలో జరిగిన పురపాలక ఎన్నికల్లో వైస్ చైర్మన్‌గా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎ. జగదీశ్ గెలుపొందాడు. 32 మంది సభ్యులున్న పురపాలక సంఘంలో 21 మంది తెలుగుదేశం సభ్యులు 10 మంది కాంగ్రెస్ సభ్యులు ఒకరు స్వతంత్ర అభ్యర్థి ఎన్నికయ్యారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ పదవికి తెలుగుదేశం సభ్యుడు అర్. సాయినాథ్‌గౌడ్ ఎన్నికైనారు. మున్సిపల్ ఎన్నికలు జరిగినప్పటినుండి గుంతకల్లులో రాజకీయ ప్రాబల్యం పెంచుకొనుటకు తెలుగుదేశం కాసన సభ్యుడు శ్రీ గాదిలింగప్ప కాంగ్రెసు ప్రాబల్యం పెంచుకొనుటకు శ్రీ జగదీశ్ కృషి చేస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన మూడు కౌన్సిల్ సమావేశాలు సక్రమంగా జరగలేదు. చివరి సమావేశంలో కాసనసభ్యుడు యన్. గాదిలింగప్ప, వైస్ చైర్మన్ ఆర్. సాయినాథ్‌గౌడ్ తెలుగుదేశంకౌన్సిలర్లు వాకౌట్ చేశారు. కాగా వీరు సంతకాలు చేయకుండా వాకౌట్ చేశారని అంటువల్ల అది వాకౌట్ చేసినట్లు కాదని కాంగ్రెసు సభ్యులు అంటున్నారు. (కం)

వాకాడులో అస్పత్రి భవనం

వెంకటగిరి, మే 27 : నెల్లూరు జిల్లా వాకాడు మండల కేంద్రంలో 10 పడకల గల ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రి స్థాయికి పెంచుతూ నిర్మించనున్న భవన నిర్మాణానికి రెవెన్యూశాఖ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ భవన నిర్మాణమునకు రు. 4 లక్షలు వ్యయం కాగలదని అంచనా.

నాటి సభలో మంత్రి ప్రసంగిస్తూ, జిల్లాలో పాత తాలూకా కేంద్రాలైన అర్మూరు, సూళ్ళూరుపేట, కోవూరు, వాకాడ మరియు రాపూరు ఆసుపత్రిలో 10 పడకల స్థాయిని 30 పడకల స్థాయికి పెంచనట్లు తెలిపారు.

జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ దేగా నరసింహారెడ్డి సభకు అధ్యక్షత వహిస్తూ జిల్లాలో మంచినీటి కొరత నివారణకు కోటిన్నర రూపాయలు మంజూరు రెవెన్యూ శాఖ మంత్రి కృషి చేయవలసిందిగా కోరారు.

శ్రీ సన్నారెడ్డి శ్రీనివాసులరెడ్డి (వాకాడు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు) శ్రీ పువ్వలపల్లి పెంచ

APPSC

ఏ.పి. ఎడ్యుకేషన్ సరీసునందలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ నందు లెక్చరర్ల వుద్యోగాలకు నియామకం (డైరెక్ట్) 1986

1986 వంవత్సరంలో నిర్వహించబడిన పోటీ పరీక్ష (వ్రాత మరియు మౌఖిక పరీక్షలలో కూడినది) ఫలితాలపై ఆధారంగా ఏ.పి. ఎడ్యుకేషన్ సర్వీసునందు గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ నందు లెక్చరర్ వుద్యోగంలో నియమించడానికి యీ క్రింది యివ్వబడిన రిజిష్టరు నంబర్లు కల అభ్యర్థులు యీ క్రింది నిబంధనలకు లోబడి తాత్కాలికంగా ఎంపిక చేయడమైనదని యిందు మూలంగా తెలుపడమైనది.

i) ఉద్యోగంలో నియమించబడుటకు అభ్యర్థి విషయం విచారణ జరిపి, అతని ప్రవర్తన మరియు పూర్వచరిత్రను గురించి ప్రభుత్వానికి సంతృప్తి కల్గిననే తప్ప పరీక్ష యందు వుత్తీర్ణులైనంత మాత్రాన వుద్యోగంలో నియమించుటకు హక్కు వుండదు.

ii) ఉద్యోగంలో నియామకంనకు అభ్యర్థి శారీరకంగా తగిన వాడై వుండాలి.

iii) అభ్యర్థి అవసరమైన యితర ఒరిజినల్ సర్టిఫికేట్లను దాఖలుపర్చాలి.

రిజిష్టరు నంబర్లు
4941, 6945, & 6955

సెక్రటరీ

తెలుగు సమాచారం Ro No. 2133/Adl/C2/87

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భూసేకరణ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన కడప జిల్లా తొండూరు మండలము బూచుపల్లి గ్రామములో ఉన్న భూమిని ప్రజాహిత కార్యాలకు అంటే బలహీనవర్గములకు చెందిన కుటుంబములకు యిండ్ల స్థలములు సమకూర్చు నిమిత్తము 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు(1) ఉప విభాగంలో నిబంధనలు తదనుగుణసవరణ మేరకు అవిషయము గురించిఅందుకు సంబంధించిన వారందరికి ఎడుకనిమిత్తము ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమయినది. కడప జిల్లా కలెక్టరుగారు చట్టంలోని 4వ విభాగపు (2) ఉప విభాగం ద్వారా లభ్యమయిన అధికారములను వినియోగించేందుకు తొండూరు మండల రెవెన్యూ అధికారి, ఆయన నిబ్బందికి పని వారికి ఇందు మూలంగా అధికారమిస్తున్నారు.

అదే చట్టములోని 3వవిభాగము (సి) ఉప విభాగము క్రింద తొండూరు మండల రెవిన్యూ అధికారిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వు నెం. 822 రెవెన్యూ(కె) డిపార్టుమెంటు, తేది 16-7-85 మరియు ప్రభుత్వ అధికార ప్రతి నెం. 2 తేది 8.8.1985 ప్రకటన మేరకు ఆ మండల పరిధిలోని కలెక్టరు కర్తవ్యములను చట్టములోని 3వ విభాగము (2) క్రింద విచారణలో కలిసి నిర్వహించేందుకు నియమించబడినాడు.

షెడ్యూలు

జిల్లా: కడప గ్రామము: బూచుపల్లి మండలము: తొండూరు

స.నెం. మరియు భూమియొక్క వివరణ పంజీ, పుంజి యినాము	సాగుదారుడు లేక భూమియొక్క యజమానిపేరు	విస్తీర్ణము నుమారు ఎకరము సెంట్లులో
స.నెం. 195/1 భాగము	బూచుపల్లి అదిరెడ్డి గారి అదిరెడ్డి తండ్రి ఓబుల్‌రెడ్డి	2-13

[సం] చందన ఖన్,
జిల్లా కలెక్టరు

తెలుగు సమాచారం Ro. No. 2167/Adl/C2/87

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇరిగేషన్ & కమాండ్ ఏరియా డెవెలెప్‌మెంట్ డిపార్ట్‌మెంట్

ముసాయిదా డిక్లరేషన్

మెమోరాండం నెం. 489/Irr. IV-2/86-5 తేది 16.10.86

ఎల్. బి. మొండిపుంట నిమిత్తం ప్రజాహిత కార్యానికి క్రింద చూపిన 3-10 ఎకరాల విస్తీర్ణంగల లేదా కొంచెం ఎక్కువగల లేదా తక్కువగల భూమి అవసరమై వుందని భూసేకరణ చట్టంలోని 6వ సెక్షన్ క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యిందు మూలంగా ప్రకటించుచున్నాడు. సదరు చట్టములోని 3 మరియు 7 సెక్షన్ క్రింద అసిస్టెంట్ కలెక్టర్ వికారాబాదు డివిజన్‌వారిని కలెక్టరుయొక్క విధులను నిర్వర్తించుటకు మరియు సదరు భూమిని సేకరించుటకు ఉత్తర్వులు తీసుకోవలసిందిగా ఆదేశించడమైనది.

సదరు చట్టంలోని 9(1) సెక్షన్‌లో తెలిపిన నోటీసును జారీ చేసిన తర్వాత 30 రోజుల గడువు ముగిసిన తర్వాత సదరు భూమిని స్వాధీనం చేసుకోవలసిందిగా చట్టంలోని 17వ సెక్షన్ యొక్క సబ్-సెక్షన్ (1)(2) క్రింద సూచిస్తున్నాను.

భూమి యొక్క ప్లానును అసిస్టెంట్ కలెక్టర్ వికారాబాద్ డివిజన్ వారి కార్యాలయంనందు ఉంచబడింది. ఆఫీసు వేళలలో ఎప్పుడైనను తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : రంగారెడ్డి. మండలం : దౌరూర్. గ్రామం : అల్లీపూర్

భూమి వివరణ మెట్ట లేదా మాగాణి ఇనాంలేకపోరంబోకు సర్వే నెం. సైమాష్ నెం.	యజమాని/ఆక్రమణ దారుని పేరు	భూమి హద్దులు ఉ. ప. ద. ప.	తీసుకోవున్న విస్తీర్ణం
24 మెట్ట	1. మానయ్య ఎర్పుల		3.00
	2. చంద్రయ్య ఎర్పుల (పట్టాదార్లు & వ్యవసాయదార్లు)		
139 మెట్ట	1. వెంకయ్య తుమ్మలపల్లి		
	2. లక్ష్మయ్య తుమ్మలపల్లి (పట్టాదార్లు)		0-10
	3. రామయ్య బండారి		
	4. బుగ్గయ్య తుమ్మలపల్లి (వ్యవసాయదార్లు)	మొత్తం	3-10

(సం) ఓ. ప్రభాకరశాస్త్రి
ప్రభుత్వ అసిస్టెంట్ సెక్రటరీ

తెలుగు సమాచారం Ro. No. 2175/Adl/C2/87

ఇన్స్‌పెక్టరు దురాగతాలపై దర్యాప్తుకు హామీ

అనంతపురం, మే 27: పట్టణ పోలీసు ఇన్స్‌పెక్టరు శ్రీ రెడ్డయ్య దురాగతాలు, అవినీతి వర్యం గురించి తగు విచారణ జరిపించి చర్య తీసుకోగలమని డిజిపి శ్రీ రామమోహన రావు హామీ యిచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర సమితి ప్రధానకార్యదర్శి శ్రీ పి. శ్రీనివాసులు నాయుడు, జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయకార్యదర్శి శ్రీ కె. రామకృష్ణలు యిచ్చిన వినతి పత్రం సందర్భంలో అయన ఈ హామీ యిచ్చారు.

డి.జి.పి.కి యిచ్చిన వినతిపత్రంలో ఈ ఆరోపణలున్నాయి.

ఇన్స్‌పెక్టరు శ్రీ రెడ్డయ్య పోలీసు స్టేషనులో దారుణంగా హింసించినందు వల్ల మహాల్వాన్ నూరి చనిపోయాడు. స్థానిక సప్తగిరి లాడ్జిలో తమిళనాడు దొంగ నుంచి స్వాధీనం చేసుకున్న బంగారాన్ని స్వాహా చేసినట్లు తెలిసింది. చిన్న చిన్న తగాదాల సందర్భంగా పెద్ద ఎత్తున లంచాలు తీసుకుంటున్నాడు. మట్కా జూదరుల నుంచి స్వాధీనం చేసుకున్న డబ్బులో పెద్దమొత్తాలు కాజేస్తున్నాడు.

శ్రీ రెడ్డయ్యను సస్పెండు చేసి ఈ ఆరోపణలన్నిటిపై విచారణ జరిపించాలని డిజిపిని కోరారు.

పట్టాల కోసం వినతి

అనంతపురం లోని క్షయ ఆస్పత్రి వెనుక 350 మంది పేదలు చేసుకున్న పూరిండ్లకు యిండ్ల స్థలాల పట్టాలు మంజూరు చేయాలని అనంతపురం వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం కార్యదర్శి శ్రీ ని. వస్కోరప్ప ముఖ్య మంత్రికి వినతి పత్రం పంపాడు. గత 21 ఏళ్లుగా ఈ నిడుపేదలు ఆ పూరిళ్లలో నివసిస్తున్నారని అనేక సార్లు పట్టాల కోసం దరఖాస్తులు పెట్టుకున్నా అధికారులు మన్నించలేదని ఆయన ఆ వినతి పత్రంలో వివరించాడు. వినతి పత్రం కాపీని జిల్లా కలెక్టరుకు కూడా పంపాడు.

కొత్తవేతన స్కేళ్లు

పంచాయితీ రాజ్ ఉపాధ్యాయులకు కొత్త స్కేళ్లు వర్తించునట్లు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినందుకు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లాశాఖ కార్యదర్శి శ్రీయం.జలీల్‌హుస్సేన్ వెలిబుచ్చారు. మున్సిపల్, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు కూడా కొత్త వేళ్ళు వర్తించునట్లు వెంటనే ఉత్తర్వులు యివ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

అధికారులు పంచాయితీరాజ్ ఉపాధ్యాయులకు కొత్త వేతనాలు నిర్ణయిస్తూ వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన కోరారు.

ఉపాధ్యాయ సంఘం

రాష్ట్ర ఉపాధ్యాయసంఘం అనంతపురం జిల్లా శాఖకు ఎన్నికలు జరిగాయి, అధ్యక్షుడు : యం. లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు : జె. నారాయణరెడ్డి, పి. వరప్ప, కార్యదర్శి: యం. జలీల్, సంయుక్త కార్యదర్శులు: యం. వెంకటరత్నం యాదవ్, బి. వలిసాబ్, వై. రంగారెడ్డి, ఎ. పోతిరెడ్డి, అర్థికకార్యదర్శి : యం. పరమేశ్వరయ్య. (వి)

బెంగాల్ అసెంబ్లీలో

కలకత్తా, మే 27 : పశ్చిమబెంగాల్ శాసనసభలో సోమవారంనాడు అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య ముష్టియుద్ధం జరిగింది. ప్రతిపక్ష సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు. సభ మూడుసార్లు వాయిదా పడింది. ఒక కాంగ్రెసు (ఐ) సభ్యుడిని సోమవారం సమావేశం వరకు సస్పెండు చేశారు.

ఒక సి. పి. ఐ. (ఎం) మహిళా సభ్యురాలిపై కాంగ్రెసు (ఐ) సభ్యుడు శ్రీ సాధనపాండే చేసిన అమర్యాద కరమైన వ్యాఖ్యపై అధికార, ప్రతిపక్ష సభ్యులు గొడవ పడ్డారు. అది పెద్దదై చేతులు కలిసే దాకా వెళ్ళింది.

శ్రీమతి కోనార్‌పై శ్రీ పాండే నిందా పూర్వకమైన వ్యాఖ్య చేసిన అనంతరం స్పీకర్ శ్రీ అబ్దుల్ హలీమ్ సభను వాయిదా వేశారు. అధికార, ప్రతిపక్ష సభ్యులు ఒకరి నొకరు నిందించుకుంటూ, సభ సభ్యతకు చేటామ. శ్రీమతి కోనార్ తన చెప్పులతో శ్రీ పాండే మీదకు విసిరింది.

ఈదళోవ్యవసాయమంత్రి శ్రీకమల్ గుహ ప్రతిపక్ష సభ్యులపైకి పడగున వచ్చాడు. ఇదుపక్షాల సభ్యుల మధ్య యుద్ధానికి దిగారు.

మూడవసారి సభ వాయిదాపడిన తరువాత శ్రీ సత్తార్ నాయకత్వంలో కాంగ్రెసు (ఐ) సభ్యులు స్పీకర్ ఛాంబర్ లోకివెళ్ళి సి.పి.ఐ. (ఎం) సభ్యులు తమను నిర్దాక్షిణ్యంగా కొట్టారని అరోపించారు. తమకు రక్షణ కావాలనికోరారు స్పీకర్ గదిలో కూడా ఇదుపక్షాల సభ్యులు కుర్చీలనెడ్డారు.

శ్రీ పాండే పేపరకొగా క్షమాపణ చెప్పాలని స్పీకర్ కోరినప్పుడు, అధికారపక్ష సభ్యులు శ్రీ పాండేను మాట్లాడ నివ్వకపోవడంతో గందరగోళం ఏర్పడింది.

శ్రీ పాండేను సస్పెండ్ చేస్తూ స్పీకర్ తీసిన నిర్ణయాన్ని తాము ఆమోదిస్తున్నామనీ, అయితే ఒక మంత్రి సభా హక్కుల సభ్యులు సభలోనే కాంగ్రెసు (ఐ) సభ్యులపై దాడి చేస్తే కాపాడ లేక పోవడం దురదృష్ట కరమని శ్రీ సత్తార్ అన్నారు.

కాంగ్రెస్ (ఐ) సభ్యులపై దాడి చేసి, ధాక్కులు చించిన కొందరి పేర్లను అయన పేర్కొన్నాడు.

ప్రతిపక్ష సభ్యులు తనపై దౌర్జన్యం చేశారని సి. పి. ఐ. (ఎం) సభ్యుడు శ్రీ దిలీప్ మజుందార్ కట్టుగట్టిన తన చేతిని స్పీకర్‌కు చూపించాడు.

యుద్ధం

కుటుంబ సంక్షేమానికి ఏడు సూత్రాలు

న్యూఢిల్లీ, మే 27 : ఉద్యోగులతో కుటుంబ సంక్షేమ కార్యక్రమాలకు అంగీకరించే వారు, అంగీకరించని వారి మధ్య కలం సన్నని సరిహద్దును అధిగమించటానికి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఏడు సూత్రాల ప్రణాళికను ఒకదానిని సిద్ధార్థ చేశారు.

''కుటుంబ సంక్షేమ పథకాల అమలులో వ్యవస్థీకృత రంగంపాత్ర'' పై ప్రభుత్వ రంగ సంస్థల స్థాయీ సంఘం ఏర్పాటుచేసిన వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తూ, ఆయన ప్రసంగించాడు. ''సహకార రంగ ప్రతినిధులతో జరిపిన సమావేశంలో రూపొందించిన ఏడు సూత్రాల ప్రణాళికను సిద్ధార్థ చేస్తున్నాను. ప్రచార కార్యక్రమాలు, అభిప్రాయ సమీకరణ నాయకత్వ శిక్షణా శిబిరాలు నిర్వహించాలి'' అని ఆయన అన్నాడు.

ప్రభుత్వరంగం అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నాడు, ప్రతి ఏడాది 1800 లక్షల నుంచి సంతానోత్పాదక వయస్కుల దంపతులు వ్యవసాయ రంగానికి మళ్లుతున్నారని, పరైన మార్గదర్శనం చేస్తే అట్టడుగైన దంపతులలో 60 శాతం మంది కుటుంబ సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనాలనే లక్ష్యాన్ని చేరుకోవచ్చునని శ్రీ పి. వి. అన్నాడు.

''ఇద్దరు పిల్లలు చాలు'' అనేభావాన్ని వ్యాప్తిచేయటం, బాధ్యతల పోషణను పిల్లలకు అందేటట్లు చూడటం అనే లక్ష్యంతో నిర్వహించనున్న నాలుగు వర్క్‌షాప్‌లో యిదిమొదటిదని ఆయన తెలిపాడు.

''మీరు కృతనిశ్చయులైతేనే పని జరుగుతుంది. నిరాశచెందవలసిన అవసరం లేదు. ఈ లక్ష్యం సాధించాలని నేను అనుకుంటున్నాను. నాలుగు వర్క్‌షాప్‌ల అనుభవంలో గణనీయమైన ఫలితాలు సాధించి చూపించండి'' అని శ్రీ రావు అన్నాడు.

''జాతీయ ఆరోగ్య విధానంలో ప్రకటించిన విధంగా 2000నాటికి 'అందరికీ ఆరోగ్యం' అనే లక్ష్యాన్ని సాధించటానికి అవరణాత్మకమైన కార్యక్రమ సమూనా రూపొందించి యివ్వండి'' అని ఆయన కోరాడు.

''సంతానోత్పాదనార్హ వయస్సుకల ప్రతి ఉద్యోగీ యీ పథకం క్రిందికి రావాలి. ప్రభుత్వరంగంలో వార్షిక వేతనాలు, అకౌంట్లు రూపొందించినట్లే దంపతుల రిజిష్టర్లు కూడా రూపొందిస్తే యీ పని సులభం కాగలదు'' అని శ్రీ నరసింహారావు సూచించాడు.

1951లో కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించిన నాటినుండి 750లక్షల జననాలను నివారించామని, జనన, మరణ సంఖ్య తగ్గిపోయిందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సహాయ మంత్రి కుమారి పరోజ్‌కపర్డె అన్నారు.

''జనాభాలో 60శాతం మంది మాత్రమే కుటుంబ సంక్షేమ కార్యక్రమాలను అనుసరించినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమాలను సామాజిక-ఆర్థికాభివృద్ధి పథకాలతో సమర్థవంతంగా జతపరిచినప్పుడే మంచి ఫలితాలు ఇలిస్తాయి'' అని ఆమె అన్నారు.

''చిన్న కుటుంబం చింతలు లేని కుటుంబం'' అనేసూత్రాన్ని ప్రజలలో మరింతగా వ్యాపింప చేయటానికి ప్రోత్సాహకాలను యీ వర్క్‌షాప్ రూపొందించాలని స్థాయీ సంఘ అధ్యక్షుడు కల్నల్ ఎస్.పి. వాసీ అన్నారు. ఈవర్క్‌షాప్‌లో ప్రభుత్వ, ప్రయివేటు రంగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆదోని మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ పదవి ఎవరికి?

ఆదోని, మే 27: ఆదోని వ్యవసాయ మార్కెటు కమిటికి సారీనా సుమారు రు. 40 లక్షలు దాకా ఆదాయం వస్తోంది. ప్రస్తుతం రు 1 కోటి 33 లక్షలు నిలువ బాంకు బాలెన్సు వుందని తెలిసింది. అందరి కళ్ళూ ఆదోని వ్యవసాయ మార్కెటు కమిటీ ఛైర్మెను పదవిపై వున్నాయి. ఎవరికి వారు ఆ పదవిని పొందటానికి తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు.

ప్రస్తుతం ఆదోని వ్యవసాయ మార్కెటు కమిటికి ఛైర్మెనుగా శ్రీమతి కె. వనజారెడ్డి వుంటున్నారు. అయితే గోదాముల పంచిజీలో అవకతవకలు జరిగినట్లు, ఆమె అధికార దుర్వినియోగంచేసి ప్రభుత్వానికి అర్థికంగా నష్టం కలిగించిందనే అభియోగంపై ఆమెను తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే యీ ఆరోపణంపై జరిగిన దర్యాప్తు నివేదికలో ఎలాంటి అవకతవకలుగాని, అధికార దుర్వినియోగం జరిగినట్లు పెర్కొనడం జరుగలేదు. అందువల్ల తనను తొలగిస్తూ చేసిన ఉత్తర్వును పనాలు చేస్తూ హైకోర్టు నుంచి స్టేఆర్డరు తెచ్చుకొని శ్రీమతి కె.వనజారెడ్డి పదవిలో కొనసాగుచున్నట్లు తెలిసింది ఛైర్మెనుగ ఆమె పదవీకాలం అక్టోబరులో ముగుస్తుంది. ఆ తర్వాత ఛైర్మెను పదవి ఎవరిని వరిస్తుందో చెప్పడం కష్టం.

ఆ పదవిని పొందటానికి ఆదోని తెలుగుదేశం నాయకులు భూమ్యాకాశాలు ఏకం చేసేంతగా ప్రయత్నాలు సాగిస్తున్నారు. అది నుంచి ఆదోని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ వై. పాండురంగ విఠలరావు, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీ కె. మీనాక్షి నాయుడు యీ పదవిని చేజిక్కించుకోవాలని ప్రయత్నాలు జరిపారు. గత యం.యల్.ఎ. ఎన్నికలలో ఓడిపోయి ఎంతో నష్టంకు గురి అయ్యానని ఆ పదవి తనకు రావాలని శ్రీ పాండురంగ విఠలరావు ఆకాంక్ష. కాని నాయకత్వం అందుకు సుముఖంగా లేదు. శ్రీ కె. మీనాక్షి నాయుడు పై మార్కెటు కమిటీకి సంబంధించిన కేసు వున్నందున పదవి ఆయనను వరించకపోవచ్చు. ఎటువంటి పదవి తమ చేతుల్లో వుండాలన్న భావంతో శ్రీ నాయుడు తన (బంధువు శ్రీ రాందాసును రంగంలోనికి దించే ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రజలు భావిస్తున్నారు.

ఇదిలా వుండగా ఆదోని సమితి మాజీ అధ్యక్షులు శ్రీ బి. శివారెడ్డి కాంగ్రెసుకు రాజీనామాచేసి, తె.దే.లో చేరనున్నట్లు వదంతి వచ్చింది. శ్రీ శివారెడ్డికి మార్కెట్‌యార్డు ఛైర్మన్ పదవి తప్పక లభిస్తుందని అంటున్నారు. కాని ఆ పదవిపై శ్రీ హెచ్. అదినారాయణరెడ్డి కన్నువేశారని తెలుస్తోంది. శ్రీ శివారెడ్డికి ఒక యం.పి. ఒక మంత్రి వత్తాసు ఉన్నట్లు తెలిసింది. అయన త్వరలోనే తె.దేలో చేరే సూచనలున్నాయని అనుకొంటున్నారు.

జిల్లాపరిషత్తు సాయీ సంఘాలు

కడప, మే 27 : జిల్లా ప్రజా పరిషత్ అరు స్థాయీ సంఘాలకు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జి.ప్ర.ప. ఛైర్మన్ శ్రీ సి.ఎం. బలరామిరెడ్డి అధ్యక్షత వహించిన సమావేశంలో స్థాయీ సంఘాల సభ్యుల ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది.

ఒకటోస్థాయీ సంఘం: కె. వెంకట రమణారెడ్డి, బుచ్చిరెడ్డి, కె. పుల్లయ్య బి.సి. సుబ్బారెడ్డి, హసన్ బాషా అర్. ఓబుల్‌రెడ్డి, బి. వెంగట్రాయుడు, డా॥ వై.ఎస్. రాజశేఖర రెడ్డి, కె. శివారెడ్డి ఎస్. వేణుగోపాల్ రెడ్డి ఎన్. అంకిరెడ్డి.

రెండో స్థాయీ సంఘం: బర్కతుల్లా కె. నారాయణరెడ్డి, ఎం. గుపవయ్య, డా.డి.ఎస్.రెడ్డి, బి. రామ్మోహన్‌రెడ్డి. ఎస్. సుబ్బయ్య, ఎన్, నరసింహారెడ్డి కె. సుబ్బారాయుడు, పి. రంగనాయకులు ఆర్.సి. సిద్ధారెడ్డి, కె.పి.వి. సుబ్బన్న.

మూడో స్థాయీ సంఘం: కె. ఈశ్వరయ్య బి. రత్నసభాపతి. ఎస్. పాంకొండరాయుడు, ఎన్. నారాయణ, పల్లె రాముడు, ఎం. రాజా నాయుడు, తిప్పపతయ్య, బి. జయన్న. పి. దాలయ్య, వై. ఆదినారాయణరెడ్డి, ఎస్. బాదర్‌బాషా.

నాలుగో స్థాయీ సంఘం: సి. వెంకటనారాయణ, అర్. రాజగోపాలరెడ్డి. శ్రీమతి డి. సుభద్రమ్మ టి. సునంద, బి. రామదాసు, కె. సి. కొండయ్య, ఎల్. సుభద్రమ్మ. ఎం. పుష్పమ్మ, వై. ఎస్. సౌభాగ్యమ్మ, జి. సూరారెడ్డి.

ఐదో స్థాయీ సంఘం: బి. సుబ్బారాయుడు. ఎస్. రఘురామిరెడ్డి, సి. ఎం. రామసుధాకరరెడ్డి, పి. మధుసూదనరెడ్డి, బి. వీరారెడ్డి, వై. వెంకటేశ్వర్లు, కె. రామరాజు, జి. లక్ష్మీరెడ్డి, జి. వీరాశివారెడ్డి, ఎం. నాగిరెడ్డి, శివమోహన్‌రెడ్డి.

ఆరోస్థాయీ సంఘం: వి. వెంకట రమణ, ఎల్. మల్లేశ్వరరెడ్డి, సి. రామచంద్రయ్య, ఎస్. వరదరాజులు రెడ్డి, బి.వి. రమణారెడ్డి, టి. పెంచలయ్య, ఎస్.వి. శేషారెడ్డి, కె.వి. రంగారెడ్డి, డా॥ ఎం.వి. మైసూరారెడ్డి, కె. బ్రహ్మానందరెడ్డి. (కం)

పోలీసుల అఘాయిత్యాలు

నిర్మల్, మే 27 : పోలీసులు వస్తున్నారనే సమాచారం అందితే జిల్లాలోని అనేక గ్రామాలలో ప్రజలు యిండ్లు విడిచి పారిపోతున్నారని గిరిజన రైతు కూలీలు, రాడికల్ విద్యార్థి సంఘాల అదిలాబాదు డివిజనల్ కమిటి ఆరోపించింది.

ఈ కమిటి ఆరోపణల మేరకు పోలీసులు మధ్య రాత్రి గ్రామాలలోకి ప్రవేశించి పక్కవైట్లు ఆచూకీ తెలుపవలసిందని యిళ్ళలో తొరబడి ప్రజలను కొడుతున్నారు.కొందరిని లాకప్‌లో పెడుతున్నారు. లాకప్‌లో పెట్టిన వారిని చిత్రహింసలు పెడుతున్నారు, రైతు కూలీ సంఘం నాయకులను అక్రమంగా అరెస్టుచేసి తర్వాత కేసులు బనాయిస్తున్నారు.

ప్రజాస్వామ్య ప్రియులు పోలీసుల ఘాతుకాలను ఖండించాలని ఈ సంఘాలు కోరాయి. (కం)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భూసేకరణ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 8-00 ఎకరాల విస్తీర్ణముగల భూమి ప్రజాహితకార్యాలకు అంటే మీనయ్య గణాపురం గ్రామములోని బలహీన వర్గముల వారికి యిండ్ల నిమిత్తం అవసరమైందని, భూసేకరణ చట్టంలోని 3,7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలనునిర్వర్తించేందుకు మండల రెవిన్యూ అధికారి పగిడ్యాలను నియమిస్తు ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీ చేయవలసిందిగా ఆదేశించడ మైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, ఆ చట్టంలోని 6వ విభాగరిక్రింద యిందు మూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టం లోని 17వ విభాగపు (1)వ ఉప విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని విభాగపు (1)వ ఉపవిభాగంలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు ముగిసిన మీదట తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును మండల రెవిన్యూ అధికారి పగిడ్యాల కార్యాలయములో ఉంచడమైనది. దానిని కార్యాలయము పనివేళలలో ఏ సమయములోనైన తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : కర్నూలు మండలం : పగిడ్యాల గ్రామం : లక్ష్మీపురం

సర్వే నెంబరు 1	భూమియొక్క వివరణ 2	భూమియొక్క లేక అక్రమదారుని పేరు 3	తీసుకొన్న విస్తీర్ణం ఎ.సె. 4
136	సర్కారు పుంజి	సాంబయ్య సుభద్రమ్మ	8-00

(సం) కె. సత్యరాజు
కలెక్టరు, కర్నూలు

తెలుగు సమాచారం Ro. No. 2182/Adl/C2/87

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భూసేకరణ ప్రకటన

నమూనా 2-ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన ఎ. 1-21 గుం జిల్లా నిజామాబాద్ దొమకొండ మండలం, యాదారము. గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే ఇండ్ల నిర్మాణం నిమిత్తం అవసరమైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923, భూసేకరణ (సవరణ చట్టం) 1928లో 30వ చట్టం ద్వారా సవరించిన విధంగా ఉండే 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉప విభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయము గురించి అందుకు సంబంధించిన వారందరి ఎడుక నిమిత్తం ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు మండల రెవెన్యూ అధికారి దొమకొండకు ఆయన నిబ్బందికి, పనివారికి ఇందు మూలముగా అధికారమిస్తున్నారు.

(ఎ) ఆ చట్టంలోకి 3వ విభాగపు (సి) ఉప విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారు మండల రెవెన్యూ అధికారి. దొమకొండను ఆ చట్టంలోని 5-ఎ విభాగం క్రింద కలక్టరుకర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందు మూలంగా నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : నిజామాబాద్ మండలం : దొమకొండ గ్రామము : యాదారము

భూమి వివరణ పట్టా లేదా మాగాణి ఇనాంలేక పోరంబోకు సర్వే నెం. సైమాష్ నెం.	పట్టా నెంబరు పట్టాదారుని పేరు అనుభవదారుని పేరు	నేకరించవలసిన స్థలము	సాగుభూమి లేక బంజరు
1	2	3	4
ఖస్రా 652/ఇ	పట్టాదారు/ అనుభవదారు గం. రాజయ్య తం. వెంకటరాంలు	ఎ.గుం. 1-21	సాగుభూమి
	మొత్తం :-	1-21	

[సం] జిల్లా కలెక్టర్
(పాంపిక సంక్షేమం)
నిజామాబాద్.

తెలుగు సమాచారం : Ro.No. 2177/Adl/C2/87

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇరిగేషన్ & కమాండ్ ఏరియా డెవెలప్‌మెంట్ [ఇరి-IV-2] డిపార్ట్‌మెంట్

ముసాయిదా ప్రకటన

జి. వో. ఆర్. టి. నెం. 1244 తేది 15-10-86

ఈ దిగువ షెడ్యూలులో నిర్దేశించిన రంగారెడ్డి జిల్లా, దౌరూరు మండలం, అల్లీపూర్ గ్రామంలోని భూమి ప్రజాహిత కార్యాలకు అనగా ఎల్. బి. మొండి కుంట నిమిత్తం అవసరమై వున్నదని భావించినందువల్ల 1923 యొక్క XXXVIII భూసేకరణ సవరణ చట్టంద్వారా సవరించిన 1894 భూసేకరణ చట్టం యొక్క 4(1) సెక్షన్‌లోని నిబంధనల మేరకు యీ విషయంలో యిందుకు సంబంధించిన వ్యక్తులందరికీ ఎరుక నిమిత్తం యిందు మూలంగా నోటీసులు జారీ చేయడమైనది. సదరు చట్టంలోని 4వ విభాగపు (2) సెక్షన్ ద్వారా సక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు భూములను స్వాధీన పర్చుకోవడానికి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వికారాబాదు డివిజను గారిని. ఆయన నిబ్బంది మరియు పనివారలను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అదే చట్టంలోని సెక్షన్ 3 (సి) క్రింద కలెక్టర్ విధులు నిర్వహించుటకు అసిస్టెంట్ కలెక్టర్ వికారాబాదు డివిజన్‌ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ నియమిస్తున్నారు. ఆ చట్టంలోని 17వ సెక్షన్ 4వ సబ్ సెక్షన్ క్రింద యీ కేసు యొక్క అవశ్యకతని దృష్టిలో వుంచుకొని సదరు చట్టంలోని 5(ఎ) విభాగం యొక్క నిబంధనలు యీ కేసు విషయంలో పర్తించవని ఆదేశిస్తున్నాడు.

షెడ్యూలు

జిల్లా : రంగారెడ్డి. మండలం : దౌరూర్. గ్రామం : అల్లీపూర్

భూమి వివరణ మెట్ట లేదా మాగాణి ఇనాంలేకపోరంబోకు సర్వే నెం. సైమాష్ నెం.	యజమాని/ఆక్రమణ దారుని పేరు	భూమి హద్దులు ఉ. ప. ద. ప.	తీసుకోవున్న విస్తీర్ణం
24 మెట్ట	1. మానయ్య ఎర్పుల		3.00
	2. చంద్రయ్య ఎర్పుల (పట్టాదార్లు & వ్యవసాయదార్లు)		
139 మెట్ట	1. వెంకయ్య తుమ్మలపల్లి		
	2. లక్ష్మయ్య తుమ్మలపల్లి (పట్టాదార్లు)		0-10
	3. రామయ్య బండారి		
	4. బుగ్గయ్య తుమ్మలపల్లి (వ్యవసాయదార్లు)	మొత్తం	3-10

(సం) ఓ. ప్రభాకరశాస్త్రి
ప్రభుత్వ అసిస్టెంట్ సెక్రటరీ

తెలుగ

లలితసంగీతపోటీలు

హైదరాబాద్, మే 27 :
పోతుకూచి బృందం ఆధ్వర్యంలో లలిత సంగీత పోటీలు నిర్వహించబడతాయి. ఈ పోటీల్లో అందరు సంగీత కళాకారులు పాల్గొన వచ్చును.

ఈ పోటీల్లో పాల్గొనేవారికి ఎత్తమ బహుమతులు రు. 101/- వంతున నాలుగు బహుమతు లివ్వబడును.

పోటీలో పాల్గొనేవారు తమ దరఖాస్తులో రు. 5 ప్రవేశ రుసుముగా పంపారి.

పోటీల సమయంలో ప్రతి కళాకారుడు ఒక వాయిద్యం తమ వెంట తెచ్చుకోవచ్చు.

ఎంట్రీలు మే నెలాఖరులోగా పంపవచ్చు. వివరాలు పోతుకూచి సాంబశివరావు, డైరెక్టర్, పోతుకూచి బ్రదర్స్ 6-3-195 న్యూ బోయిగూడ, నికింద్రాబాదుకు స్వయంగా సంప్రదించవచ్చు.

జి.డి.ఆర్. బృందం హిందుస్తాన్ కేబుల్ ఫాక్టరీ సందర్శన

హైదరాబాద్, మే 27 :
జి. డి. ఆర్. డిప్యూటీ చైర్మన్, సెలికమ్యూనికేషన్లమంత్రి శ్రీ రూడాల్ఫ్ షూల్డ్ నాయకత్వంలోని ప్రతినిధి వర్గం హిందుస్తాన్ కేబుల్స్ కంపెనీని సందర్శించింది. కంపెనీ చైర్మన్ శ్రీ డి. కె. గుప్తా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు శ్రీ కె. కె. ఘోష్, ఇతర సీనియర్ మేనేజర్లు అతిథులకు స్వాగతం చెప్పారు. తరువాత వారిలో సాంకేతిక చర్చలు జరిపారు. అప్టికల్ ఫైబర్ కేబుల్ విభాగం, ఆర్ అండ్ డి., రెండో కేబుల్ ఫాక్టరీని వారు సందర్శించారు. ఈ కేబుల్ ఫాక్టరీ ఆసియాలో అతిపెద్ద ఫాక్టరీలో ఒకటి.

ఓ తాతా! రావా? మనవలను కాపాడవా?

హైదరాబాద్, మే 27 :
దేశం బజారులో విద్యుచ్ఛక్తి దోడ్డికి సంబంధించిన ఇ.ఆర్.ఒ-V అఫీసు 1979 వరకు నిక్షేపంగా పనిచేసింది. అందులోని సిబ్బంది చల్లగా వుండేవారు. పనిపాటలు సదాపుగా సాగిపోతూ ఉండేవి.

హఠాత్తుగా ఆ ఆఫీసు విజయనగర్ కాలనీకి మారింది. మారిన వెంటనే ఏలినాటి శని పట్టుకొంది. అది 7ఏళ్ళు 6మాసాల నుండి సిబ్బందిని పీడిస్తోంది. సిబ్బంది కష్టాలు ఏని అ అది వచ్చేగాలిహూడా విషప్రాయంగా ఉంది. కాట్లు మొదలు కన్నీళ్లు కార్చారు. కిటకిటం గుండా ఆ వాయుదేవుడు ప్రసే "ఏపద్రా ఈ పట్టు చూసేది!" జడ్డీ ఇంచి జేబుళ్ళ పైన కూర్చుంటాడు. జులాబ్' అని గిర్రగా నేపబడిడుండు పోరా బాబు అంటే పోడు. కుర్చీలో అవదాడు నాన అట్టహాసం చేశాడు. ఆఫీసుకు వచ్చిన కూర్చున్న ప్రతివ్యక్తికి తంగొప్పో. పట్టుగా వేదిచూసి నేదో రేపో గుంటెదొప్పో తప్పదం లేదు. ఆర్డర్లు వత్తాడని, ఆ శనిగ్రహంనుండి రక్షించి పడుతుంది. ఆఫీసు ముందు మూన్‌హోల్ ద్వారా పెద్దలదికి చెడు నీరంతా ప్రవహిస్తోంది. అసలు ఆఫీసులో వాటర్‌కనెక్షన్లు పని చేయవు. ఆఫీసు మేడ మీద ఉండటం ఇన్ని కష్టాలు భరిస్తూ ఈదుకొస్తూ ఉండే రికార్డు పెట్టుకోడానికి తగినంత స్థలంలేదు. ప్రజలు అర్జీలలాగ అవి సిబ్బంది పాదాలవద్దనే అంటాయి. మా కష్టాలు ఎన్ని చెప్పమంటారు? ఏవి చెప్పమంటారు?

తూర్పువైపు నైబర్స్ ఆఫీసు కిటికీల కర్ణంగా గోడకట్టడం, ఫిర్యాదు చెయ్యగా ఎం.సి.హెచ్ వాడుగానే పడగొట్టడం, వాళ్ళు కాస్తదూరంవెళ్ళగానే మళ్ళీ ఆ గోడను మొలిపించడం ఇట్లు అనేకం మంజూరు ఆఫీసు నిర్మాణం కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిలోనూ అనుక్యవసాయపు భూములుగా విభజించబడి కొంటున్నట్లు రెవెన్యూ మంత్రి శ్రీ నల్లపు రెడ్డి శ్రీనివాసులురెడ్డి చేసిన ఆరోపణల్లో నిజంలేదనీ, రాజకీయపరమైన బ్లాక్ మెయిల్ చేయటానికే తనపై ఇలాటి నిందలు వేస్తున్నారని మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు శ్రీ నేదురుమిల్లి జనార్దనరెడ్డి తెలిపాడు.

బుధవారం మధ్యాహ్నం జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో తనపై శ్రీ శ్రీనివాసులు రెడ్డి చేసిన ఆరోపణలన్నిటినీ ఖండిస్తూ శ్రీ జనార్దన రెడ్డి పైవిధంగా అన్నాడు. విద్యాసంస్థలకు ఈ భూమిని ఇచ్చినప్పుడు తాను పార్లమెంటు సభ్యుడిని కాదనీ, 1969 మే 28న ఈభూమిని విద్యాసంస్థలకు ఇవ్వటం జరిగిందనీ, 1972లో తాను పార్లమెంట్ సభ్యుడనయ్యానని, 78లో మంత్రి నయ్యానని ఆయన వివరించాడు.

"రాజకీయంగా నన్ను దెబ్బతీయాలని ప్రజల్లో నన్నున్యూనత పరచాలని, ఆరోపణ చేశారని, వచ్చిన అభియోగాలపై విచారణ జరిపించమని తానే స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్‌కు లేఖరాశానని శ్రీ రెడ్డి తెలిపాడు.

తాను రాసిన లేఖమేరకు అప్పటి జిల్లా కలెక్టర్ కుమారి సుజాతారావు చేర్యత్తు జరిపించారనీ, ఆమె సమర్పించిన నివేదికలో తనమీది ఆరోపణలు నిరాధారమైనవిగా పేర్కొనటం జరిగిందని ఆయన అన్నాడు.

అయినప్పటికీ 1982 మే 16న

(మిగతా 8 వ పేజీలో)

రుజువు కాకపోతే రెవెన్యూమంత్రి క్షమాపణ చెప్పుకొంటారా?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 27:
ప్రధాని రాజీవ్‌గాంధి కాంగ్రెస్ పరిపాలన రాష్ట్రంలో వెంకొన్న అక్కర పైపరిత్యాలకు కోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ విపక్షనాయకుడు నవతితల్లి ప్రేమ కనబడస్తున్నారని ముఖ్యమంత్రి శ్రీఎన్టీ రామారావు అన్నాడు.

మంగళవారం సాయంత్రం గాంధీపేటలోని పార్టీకార్యాలయం తెలుగు నిలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పైవిధంగా అన్నాడు.

అనావృష్టి వరదలు, యూరియాపై ప్రభుత్వం సహాయ నిరాకరణ విషయంలో విమర్శనిర్మాయక వైఖరి చేసిన ముసాయిదా తీర్మానాలను పత్రికలవారికి విడుదల చేసారు. ఈ ప్రతిపాదనను ఎల్లుండి మహానాడు సమావేశాలలో చర్చించి ఆమోదిస్తారు.

కాంగ్రెసేతర రాష్ట్ర ప్రభుత్వాల వల్ల ఆయా రాష్ట్రాల ప్రజలపట్ల యూనియన్ ప్రభుత్వం కక్షతో ప్రకృతి వైపరీత్యాలు కరువు కాటకాలు సంభవించినపుడు నిర్లిప్తంగా కళ్ళప్పగించి కాతిన్యనైనారిని అవలంబిస్తున్నది. కాంగ్రెసేతర రాష్ట్రాలలో ప్రజలు ఎన్నుకొన్న నాయకత్వాలను అప్రతిష్టపాలు చేయాలని దురుద్దేశంతో యూనియన్ ప్రభుత్వం తనవద్దగల ప్రతాధనాన్ని అయుధంగా వినియోగిస్తున్నది. రాష్ట్ర ప్రజలకు న్యాయంగా అందచేయవలసిన సహాయాన్ని నిరాకరిస్తూ కుటిల రాజకీయం నడపడాన్ని ఈ సభ తీవ్రంగా ఆక్షేపిస్తున్నదని ముసాయిదా తీర్మానంలో పేర్కొన్నాడు

అదేవిధంగా గతఆగస్టులో ఎప్పుడూ కనివినీ ఎరుగనంత ఉధృతంగా గోదావరి వరదలు వచ్చాయి. రాష్ట్రంలో ఉభయ గోదావరి జిల్లాలతోపాటు ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాలలోని అనేక ప్రాంతాలలో వరద ప్రభావం మూలంగా కోట్లాది రూపాయలు నష్టం సంభవించింది. పేలాది ప్రజలు నిర్వాసకులయ్యారు. పంట నష్టం 1600కోట్ల రూపాయలు కాగా కేంద్రప్రభుత్వం యిచ్చిన సహాయం 30కోట్లు మాత్రమే. అయినా స్థానిక కాంగ్రెస్ నాయకులు వరద బాధితులకు సహాయ కార్యక్రమాల నిర్వహణలో సహకరించక కేంద్రంలో అధికారంలోఉన్న తమ పార్టీపై వత్తిడి తెచ్చి మరింత సహాయం పొందడానికి కృషి చేయడం మాని స్వార్థ రాజకీయ ప్రయోజనాలను ఆశించి కుశంకలు, కుతర్కాలకు దిగడం శోచనీయమని, ఇది వారి దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమని ముసాయిదా తీర్మానంలో పేర్కొంది.

అనావృష్టి ప్రాంతాల ప్రజలను ఆదుకోవడానికి సహాయం మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం 1986 సెప్టెంబర్, డిసెంబర్ నెలలో రెండు దపాలు కేంద్రాన్ని కోరింది. 1987 జూన్ నెలాఖరు వరకుకరువు ప్రాంతాలలో సహాయ పనుల నిర్వహించడానికి 591.28 కోట్లరూపాయల సహాయాన్ని మంజూరు చేయవలసిందిగా కోరింది మార్చి 1987 వరకు 23కోట్లు, జూన్ 87వరకు 25కోట్ల రూపాయలకుమించి కరవు పనుల నిమిత్తం బడ్జ చేయరాదని కేంద్రం కాస్తించింది.

రాష్ట్ర ప్రభుత్వం 591.28కోట్ల రూపాయల సహాయాన్ని కోరగా కేవలం 48 కోట్ల వ్యయం చేయడానికి మాత్రమే కేంద్రం అంగీకరించడం ఆవేదనలోని ప్రజలపట్ల అన్యాయం కేంద్రానికి గల అలక్ష్యాన్ని చిన్నచూపును ప్రతిబింబిస్తున్నదని ఈ ముసాయిదా తీర్మానంలోని పేర్కొంది.

రెండు ప్రేలుళ్లలో 12 మంది మృతి

లక్నో, మే 27 :
అలీఘడ్, బులంద్‌షార్ జిల్లాలలో సంభవించిన రెండు ప్రేలుళ్లలో 12 మంది చనిపోయారు.

అలీఘడ్ జిల్లా నేలంపూర్ గ్రామంలో ఒక ఇంటిలో ప్రేలుడు సంభవించి, ఆ ఇంటిలోని పేడుగుడు పిల్లలు, వారి తండ్రి చనిపోయారు. వారు టపాసులు తయారు చేస్తుండగా ప్రేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో మంటలు లేచి రెండు ఇళ్లు కూడా కాలిపోయాయి.

బులంద్‌షార్ జిల్లా, సికిందరాబాద్‌లో ఒక ఇంటిలో బాంబు ప్రేలి నలుగురు చనిపోగా ఒకరు గాయపడ్డారు. నాటు బాంబులు, చేతి బాంబులు చేస్తుండగా ఈ ప్రేలుడు సంభవించింది. గాయపడిన వ్యక్తి పరిస్థితి తీవ్రంగా వుంది

ఆంధ్ర నుండి రష్యాకు బాక్సైట్ ఎగుమతి

(ఆంధ్రపత్రిక విలేఖరి)
న్యూఢిల్లీ, మే 27 :
ఆంధ్రప్రదేశ్ నుండి రష్యాకు బాక్సైట్‌ను ఎగుమతి చేసే విషయమై పరిశీలన జరుపుతున్నారు. ప్రస్తుతం మాస్కోలో జరుగుతున్న ఆర్థిక, శాస్త్ర, సాంకేతిక సహకారాలకు సంబంధించిన భారత్-రష్యా సమిష్టి సంప్రదింపుల సమావేశంలో ఈ విషయాన్ని చర్చించనున్నారు.

ఇందునిమిత్తం గనుల శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ వి. కె. తపార్ మాస్కోకు వెళ్ళారు.

స్విస్ టూరిస్టుది దొంగ పాస్‌పోర్టు

గోరఖ్‌పూర్, మే 27 :
గత గురువారం యిక్కడ మెడికల్ కాలేజీలో చనిపోయిన స్విస్ టూరిస్టు హోరికర్టెక్ దొంగ పాస్‌పోర్టు అని సీనియర్ ఎస్. పి. శ్రీ అహ్మద్‌హసన్ చెప్పాడు.

రాష్ట్రంపట్ల రాజీవ్ సవతితల్లి ప్రేమ: ఎన్.టి.ఆర్. విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 27:
ప్రధాని రాజీవ్‌గాంధి కాంగ్రెస్ పరిపాలన రాష్ట్రంలో వెంకొన్న అక్కర పైపరిత్యాలకు కోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ విపక్షనాయకుడు నవతితల్లి ప్రేమ కనబడస్తున్నారని ముఖ్యమంత్రి శ్రీఎన్టీ రామారావు అన్నాడు.

మంగళవారం సాయంత్రం గాంధీపేటలోని పార్టీకార్యాలయం తెలుగు నిలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పైవిధంగా అన్నాడు.

అనావృష్టి వరదలు, యూరియాపై ప్రభుత్వం సహాయ నిరాకరణ విషయంలో విమర్శనిర్మాయక వైఖరి చేసిన ముసాయిదా తీర్మానాలను పత్రికలవారికి విడుదల చేసారు. ఈ ప్రతిపాదనను ఎల్లుండి మహానాడు సమావేశాలలో చర్చించి ఆమోదిస్తారు.

కాంగ్రెసేతర రాష్ట్ర ప్రభుత్వాల వల్ల ఆయా రాష్ట్రాల ప్రజలపట్ల యూనియన్ ప్రభుత్వం కక్షతో ప్రకృతి వైపరీత్యాలు కరువు కాటకాలు సంభవించినపుడు నిర్లిప్తంగా కళ్ళప్పగించి కాఠిన్యనైనారిని అవలంబిస్తున్నది. కాంగ్రెసేతర రాష్ట్రాలలో ప్రజలు ఎన్నుకొన్న నాయకత్వాలను అప్రతిష్టపాలు చేయాలని దురుద్దేశంతో యూనియన్ ప్రభుత్వం తనవద్దగల ప్రతాధనాన్ని అయుధంగా వినియోగిస్తున్నది. రాష్ట్ర ప్రజలకు న్యాయంగా అందచేయవలసిన సహాయాన్ని నిరాకరిస్తూ కుటిల రాజకీయం నడపడాన్ని ఈ సభ తీవ్రంగా ఆక్షేపిస్తున్నదని ముసాయిదా తీర్మానంలో పేర్కొన్నాడు

అదేవిధంగా గతఆగస్టులో ఎప్పుడూ కనివినీ ఎరుగనంత ఉధృతంగా గోదావరి వరదలు వచ్చాయి. రాష్ట్రంలో ఉభయ గోదావరి జిల్లాలతోపాటు ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాలలోని అనేక ప్రాంతాలలో వరద ప్రభావం మూలంగా కోట్లాది రూపాయలు నష్టం సంభవించింది. పేలాది ప్రజలు నిర్వాసకులయ్యారు. పంట నష్టం 1600కోట్ల రూపాయలు కాగా కేంద్రప్రభుత్వం యిచ్చిన సహాయం 30కోట్లు మాత్రమే. అయినా స్థానిక కాంగ్రెస్ నాయకులు వరద బాధితులకు సహాయ కార్యక్రమాల నిర్వహణలో సహకరించక కేంద్రంలో అధికారంలోఉన్న తమ పార్టీపై వత్తిడి తెచ్చి మరింత సహాయం పొందడానికి కృషి చేయడం మాని స్వార్థ రాజకీయ ప్రయోజనాలను ఆశించి కుశంకలు, కుతర్కాలకు దిగడం శోచనీయమని, ఇది వారి దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమని ముసాయిదా తీర్మానంలో పేర్కొంది.

అనావృష్టి ప్రాంతాల ప్రజలను ఆదుకోవడానికి సహాయం మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం 1986 సెప్టెంబర్, డిసెంబర్ నెలలో రెండు దపాలు కేంద్రాన్ని కోరింది. 1987 జూన్ నెలాఖరు వరకుకరువు ప్రాంతాలలో సహాయ పనుల నిర్వహించడానికి 591.28 కోట్లరూపాయల సహాయాన్ని మంజూరు చేయవలసిందిగా కోరింది మార్చి 1987 వరకు 23కోట్లు, జూన్ 87వరకు 25కోట్ల రూపాయలకుమించి కరవు పనుల నిమిత్తం బడ్జ చేయరాదని కేంద్రం కాస్తించింది.

రాష్ట్ర ప్రభుత్వం 591.28కోట్ల రూపాయల సహాయాన్ని కోరగా కేవలం 48 కోట్ల వ్యయం చేయడానికి మాత్రమే కేంద్రం అంగీకరించడం ఆవేదనలోని ప్రజలపట్ల అన్యాయం కేంద్రానికి గల అలక్ష్యాన్ని చిన్నచూపును ప్రతిబింబిస్తున్నదని ఈ ముసాయిదా తీర్మానంలోని పేర్కొంది.

కార్మిక సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి: ఎ.ఐ.సి.టి.యు. తీవ్ర నిరసన

హైదరాబాద్, మే 27 :
కార్మికులసమస్యలపై ప్రభుత్వంతక్షణం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు జూన్ 1 నుండి 7వరకు వారం రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో పారిశ్రామిక వాడలలో ప్రదర్శనలు దర్నాలు జరిపి జిల్లా కలెక్టర్లకు సంబంధించిన ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎఐటియుసి రాష్ట్ర కమిటీ రాష్ట్ర కార్మిక వర్గానికి పిలుపు నిచ్చింది.

నేడు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో వెంకొనివున్న తీవ్రపరిస్థితిని గమనించినట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్షమంది కార్మికులు కేవలం ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు వారి తప్పుడు అవగాహన వల్ల ప్రభుత్వ దూరదృష్టిలోపంవల్ల అనేక పరిశ్రమలు లే-ఆఫ్‌కు గురి అయినాయి. మేనేజ్‌మెంట్లు, అసమర్థతో తప్పుడు అవకతవకలవల్ల మూతపడి వేలాదిమంది కార్మికులు ఉపాధి కోల్పోయి నిరుద్యోగులు అయినారు. ఈ పంథాలో విషయములో ప్రభుత్వం తప్పుడువాగ్దానాలు హామీలు ఇచ్చినప్పటికీ కార్మికులకు ఏ విధమైన ప్రయోజనాలు కలుగలేదు. ఈ విషయంలో తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అఖిలభారత కార్మికసంఘాలకేంద్రం (ఎఐటియుసి) విమర్శించింది.

ఇదిలా వుండగా మూలిగే నక్కపై తాటి కాయ పడినట్లు కరెంటు సరఫరా కోత వలనా అనేక ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమలు తిరిగి, మూసి వేతలకు లే-ఆఫ్‌లకు గురి అయినవి. బి. హెచ్. ఈ.యి. నామ మాత్రంగానే పని చేస్తున్నది. హైద్రాబాద్ లోని హెచ్.యం.టి ల్యాంప్ డివిజన్స్, హెచ్.యం.టి. వేరింగ్స్‌లోని 1800 మంది కర్మికులు జిల్లాలోని రాయలసీమ పేపరు మిల్లు, పాన్యం సిమెంటు పరిశ్రమలోని వేలాది కార్మికులు లే-ఆఫ్‌కు గురి అయినారు. మెదక్ జిల్లాలో కరెంటు కోతను, సాకుగా చూపిస్తూ వెంట్రాలోకోమోటివ్స్ కార్మికుల న్యాయమైన కోర్కెలను, బోనస్‌ను ఇవ్వటానికి తిరస్కరిస్తూ గత జనవరి 87 నుండి జీతాలు చెల్లించక కార్మికుల ఐక్యతను నిచ్చినం చేయటకు, యాజమాన్యము ప్రయత్నిస్తోంది కరెంటు కోతసాకుతో మెదక్ జిల్లాలోని లక్ష్మి పార్కిలిన్ ఫ్యాక్టరీలో 150మంది కార్మికులను లే-ఆఫ్‌కు గురి చేయుటకు అక్కడి యాజమాన్యం ప్రయత్నిస్తోంది మరియొక వైపు వటాన్ చెరువులోని డివిజన్ హైడ్రాలిక్ యిండియా లిమిటెడ్ ఫ్యాక్టరీలో పవర్ ప్యాక్ సెక్షన్‌లో పనిచేస్తున్న అనేకమంది కార్మికులను రిటైర్‌మెంట్ చేసి, ప్రస్తుతం కార్మికులు పొందుతున్న వేతనాల నుండి 30శాతం కోత విధించుటకు యాజమాన్యం పూనుకుంది. మరియొకవైపు కరెంటు కోతను ఆసరాగా తీసుకొని మిలిటెంట్ వైర్ యూనియన్ కార్య కర్తపై పోలీసు అక్రమ కేసులు విధింపులకు దెనినన్ యాజమాన్యం గురిచేస్తున్నది. ఇదే అదునుగా భావించి ఫ్యాక్టరీల నుండి సామాగ్రిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.

కరెంటు కోత వలనా యింతటి తీవ్ర పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్షమంది కార్మికులు ఉపాధి కోల్పోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తి నట్లుగా వున్నారు.

ఎఐ.ఐ.సి.టి.యు. సూచనలు :- కావున ఈక్రింది సూచనలను వెంటనే పరిశీలించి తక్షణమే తగినచర్య తీసుకోవలసిందిగా ఎ.ఐ.టి.సి.యు. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

ఫ్యాక్టరీలు మూసివేతలను నెలకొల్పుకోవటంపై వున్న ప్రస్తుత ఆంక్షలను తొలగించాలి. లే-ఆఫ్‌లకు గురి అయిన కార్మికులకు చెల్లిస్తున్న లే-ఆఫ్ జీతములు క్యాజువల్ రంప్రాట్ కార్మికులకు కూడా వర్తింపచేయాలి. లే-ఆఫ్ సాకుతో ఆ యాజమాన్యాలు విధించే రెట్రెంచ్‌మెంట్‌లను ప్రభుత్వం నిషేధించాలి. పారిశ్రామిక వివాదాల చట్టం 25 ని లే-ఆఫ్‌లానును సవరణ చేయాలి. కేవలం 45రోజులవరకే లే-ఆఫ్ జీతము యివ్వాలని వున్న ప్రస్తుత చట్టమును కరెంటు కోతకు గురైన మొత్తం కాలానికి పూర్తిజీతం ఇవ్వాలి.

కార్మిక మంత్రి సలహాపై ఖండన

హైదరాబాద్, మే 27 :
పరిశ్రమలు లే ఆఫ్ ప్రకటించినప్పుడు కార్మికులకు 50 శాతం వేతనం ఇవ్వవలసిందిగా ప్రభుత్వానికి సూచించినట్లు కార్మిక మంత్రి శ్రీ ఇంద్రారెడ్డి అంటే అసలు చట్టంలోనే ఉంటి కదా ఈయన చెప్పేదేమిటని బి.ఎన్.టి.యు.సి. రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. మల్లేష్ విమర్శించాడు.

ఇటువంటి సూచన ఇవ్వడానికి బదులు యజమానులను విరిపించి కార్మికులకు పూర్తివేతనాలు ముట్టేటట్టు కార్మికమంత్రి కృషి చేస్తే బాగుంటుందని శ్రీ మల్లేష్ అన్నారు.

ప్రమోషన్‌లో కుంభకోణం

హైదరాబాద్, మే 27 :
వాణిజ్య-పన్నులశాఖ, హైదరాబాద్ రూరల్ డివిజన్‌లో, హరిజన, గిరిజనులకు కేటాయించిన రిజర్వ్‌డ్ స్థానంలో, హరిజన, గిరిజనేతరుడు, అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్, ఆఫీసరు ప్రమోషన్ విషయంలో కమీషనర్ వాణిజ్య పన్నులశాఖ అవినీతి కుంభకోణంపై న్యాయ విచారణ జరిపి హరిజన గిరిజనులకు న్యాయం చేకూర్చ గలరని ప్రభుత్వానికి రాష్ట్ర హరిజన గిరిజన సేవా సంఘం అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు.

వాణిజ్య పన్నులశాఖ, హైదరాబాద్, రూరల్ డివిజన్‌లో పనిచేయుచున్నది. శ్రీరాములు 2. ఎ. లక్ష్మయ్య, హరిజనులు 3. తుల్సారాం గిరిజనుడు, అసిస్టెంటు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ (సిటిఒ) పదోన్నతి (ప్రమోషన్) కు అర్హులు, వీరు 1985 సంవత్సరం నుండి దరఖాస్తు చేస్తునే వచ్చారు. భారత రాజ్యాంగ రీత్య హరిజన గిరిజనులకు కల్పించిన అవకాశం రిజర్వేషన్ స్థానాలలో నాన్‌రిజర్వ్‌డు (జని) క్యాటగిరి వారికి, వారిలో అవినీతికి పాల్పడి రిజర్వ్ స్థానాలు, హరిజన గిరిజన సంక్షేమశాఖ ద్వారా ఎలాంటి అనుమతి తీసుకోకుండా భర్తీ చేయడం రాజ్యాంగ రీత్య నేరమని తీర్కన్నారు.

మళ్లీ మారిన హరిజన, గిరిజన సెల్ డైరెక్టర్ గిరిజన సంక్షేమ మంత్రికి హరిజన గిరిజన ఉద్యోగుల సంఘం వాడ ఎన్నిసార్లు అభ్యర్థన పెట్టుకున్నా, పరిశం లేదు: ముఖ్యంగా క్రింది స్థాయి ఉద్యోగులు నెగ్రెటరీ, కమీషనర్ దృష్టికి లేకుండా ఏవో విషయాలు కావాలని కాలయాపన చేస్తున్నారని వారారోపించారు.

కమీషనర్ కార్యాలయములో కుంభకోణం పై సమగ్ర న్యాయ విచారణ జరిపించి, అన్యాయానికి గురి అయిన వారికి, తొందరగా ప్రమోషన్ ఇప్పించి న్యాయం చేకూర్చగలరని విజ్ఞప్తిచేశారు.

మంచినీటికోసం మలక్‌పేట ప్రాంతంవాసుల యుద్ధం. తమ ప్రాంతానికి కొన్నిరోజులుగా నీరు సరఫరా కానందుకు నిరసనగా ఈ ప్రాంతంవారు అస్మాన్‌గడ్ సర్వీస్ రిజర్వాయర్ వద్దకు వెళ్ళి అక్కడి సిబ్బందిని మంగళవారంనాడు ఘెరావ్ చేశారు. పోలీసులు వచ్చి ప్రదర్శనను పంపివేశారు.



ఆంధ్రప్రదేశ్ పంచాయతీ, కోళ్ళ పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమింపబడి శ్రీ కావేటి లక్ష్మీ నారాయణ

మంత్రికి ఖాళీకుర్చీల స్వాగతం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 27 :
విధులను ఎగ్గొట్టి పెర్సనల్ పనులను చక్కబెట్టడంలోనే ప్రభుత్వాధికారుల సంధ్య వారికి పెరుగుతూనే వుంది. పనివాయంలో అయితే మరీనూ. ఈ మధ్యకాలంలో న్యాయశాఖ అధికారులెవరూ సీట్లలో లేకపోవటం చూసి న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్.బి. నర్సేగౌడ్ బంగురున్న సంగతి తెలియవచ్చింది.

గత నెలలో తన శాఖను ఆకస్మికంగా తనిఖీ చేయడానికి శ్రీ నర్సేగౌడ్ వెళ్ళినప్పుడు ఖాళీ కుర్చీలే స్వాగతం చెప్పాయి తప్ప అధికారులెవరూ అగపడ్డారు.

ఒక జాయింట్ సెక్రటరీ, ఆరుగురు డిప్యూటీ సెక్రటరీలు, ఇద్దరు అసిస్టెంట్ సెక్రటరీలు, నలుగురు సెక్షన్ ఆఫీసర్లు, 13గురు సిబ్బందిలో సహా ముగ్గురు అటెండర్లు ఆ రోజు వైర్‌హాజరయ్యారట. దాంతో మంత్రిగారు న్యాయశాఖ కార్యదర్శిని నిండా లుడిగారని తెలిసింది.

నగర శివారులో బందిపోట్లపై పోలీసు కాల్పులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 27:
గత అర్ధరాత్రి నగర శివారుల్లో దొంగతనానికి ప్రయత్నించిన ఐదుగురు దొంగలపై పోలీసులు గాలిలో కాల్పులు జరపటంతో వళాయనం చిత్తగించిన భంగతి తెలియవచ్చింది.

వనాల్ పరిసరాలలోని ఎస్. బి. ఐ. కాలనీలో వుంటున్న వి. మల్లికార్జునరావు అనే వ్యక్తి ఇంటిని కొల్లగొట్టడానికి మారణాయుధాలు ధరించిన 20 మంది దొంగలు ఇంటి ఆవరణలో వెలుగుతున్న లైటును పగులగొట్టాడు. ఆ శబ్దానికి తమవారి కేకలు వేయటంతో పెట్రోలింగ్ తిరుగుతున్న పోలీసులు అటువేపువరిగెత్తాడు. దాంతో దొంగలు వారి మెహాలపై బ్యాటరీ లైటు వేసి పోలీసులని నిర్ధారించుకొని ఒక రౌండ్ కాల్పులు జరిపాడు. కాస్ పోలీసులు బెదరకుండా మూడుసార్లు గాలిలో కాల్పులు జరపటంతో దొంగలు తమ ఆయుధాలను వదిలేసి హయత్‌నగర్ వైపు పారిపోయారు.

పహాడ్‌నగర్ పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

పాత ఢిల్లీ ప్రశాంతం

న్యూఢిల్లీ, మే 27 :
పాత ఢిల్లీలో బుధవారం ఉదయం రెండున్నర గంటలసేపు కర్ఫ్యూ పరిలించారు. అసహనం ప్రశాంతంగా గడిచిపోయింది.

అల్లర్లు జరిగిన ప్రాంతాలలో కర్ఫ్యూ నుల్లి విధించారు, ఇంత వరకు మొత్తం 600 మందిని అరెస్టు చేశారు.

తీవ్రవాదుల కాల్చివేత

అమృతసర్, మే 27 :
లోపోక పోలీస్‌స్టేషన్ పరిధిలోని ద్రార్ గ్రామంలో ఒకయువకుని యిద్దరు గుర్తుతెలియని వ్యక్తులు కాల్చిచంపారు.

అతడు పోలీసులకు సహకారం అందిస్తున్నాడనే ఆరోపణతో తీవ్రవాద సంస్థలు కొన్ని బెదిరింపు ఉత్తరాలు వ్రాశాయని పోలీసులు తెలిపారు.

ఇదిలావుండగా ఫరీద్‌కోట జిల్లాలోని జోగేవాల్ గ్రామం వద్ద పోలీసుల ఎదురుకాల్పులలో ఇద్దరు తీవ్రవాదులు మరణించారు. ఒక చెక్‌పోస్టు వద్ద వారిని అటకాయించటంతో వారు కాల్పులు ప్రారంభించారు. జలంధర్ జిల్లా సర్నే గ్రామం వద్ద కూడా పోలీసుల ఎదురు కాల్పులలో యిద్దరు అనుమానిత తీవ్రవాదులు చనిపోయారు. మూడవ తీవ్రవాది తప్పించుకు పోయాడు.

ఫరీద్‌కోట్ జిల్లాలోనే రమూవాలియా గ్రామంవద్ద ఒక చెక్‌పోస్టు సమీపంలో పోలీసులు ఇద్దరు తీవ్రవాదులను అటకాయించగా వారు కాల్పులు జరిపారు. పోలీసుల ఎదురు కాల్పులలో ఒక తీవ్రవాది మరణించగా మరొకడు పారిపోయాడు. మోగాలో పోలీస్ కానిస్టేబుల్ అవతార్‌సింగ్ హత్యకూ వీరికీ సంబంధం వుందనే భావిస్తున్నారు.

తెలుగుగంగకు కేంద్రం అనుమతి యివ్వటంలో జాప్యం

నంద్యాల, మే 27 :
తెలుగుగంగ కాలువ అటవీప్రాంతం గుండా పోవడంవల్ల కేంద్ర ప్రభుత్వం అనుమతి రావలసి వుందని మంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి చెప్పాడు. కేంద్రం అనుమతిలో జరుగుతున్న ఆలస్యానికి రాయలసీమ వాసులు ప్రతిఘటిస్తే కేంద్రమే బాధ్యత వహించాల్సి వుంటుందని ఆయన హెచ్చరించారు. అడవి ప్రాంతం మినహా మిగతాచోట పని చురుకుగా సాగుతోందని శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి చెప్పాడు.

తెలుగుగంగ ప్రాజెక్టును పూర్తి చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని శ్రీ కృష్ణమూర్తి చెప్పారు.

30న బస్సుల సదస్సు

నల్లగొండ, మే

సరిండాపేట్ సృష్టిస్తున్న మరో ప్రతిష్టాత్మక చిత్రం. దేశమంతటా

రేపే బ్రహ్మాండమైన విడుదల

క్రైమ్‌పార్టనర్, పదిమంది చిన్నారి బాలలు కలిసి మీకు మధురానుభూతిని పొందే విహారయాత్రా! తాలోకానికి తీసుకొని వెళతారు.

"మిస్టర్ ఇండియా"

బా॥ అనిల్ కపూర్, శ్రీదేవి, అరుణ్ పక్వేనా మరియు అమ్రిష్‌పూరి అశోక్ కుమార్, అన్నుకపూర్, హుమాఖాన్ ఆదివారం వరకు రోజు 4 ఆటలు

మహేశ్వరి 70mm
11.00 2.30 5.45 9.00

రామకృష్ణ 35mm
11.30 3.00 6.15 9.30

మిలన్ తిరుమల 70mm
మంజు రాజాడీలక్స్
11.15 2.45 5.45 & 9.00

శ్యామ్ 11.45 | ఆషా 3.30 | విమల్ 6.30 | శ్రీదేవి 9.30

అడ్వాన్సు బుకింగ్ మమ్మరంగా సాగుతున్నది. మహేశ్వరిలో ఉ. 11 గం॥ నుండి మ. 1 గం॥ వరకు & సా. 4 గం॥ నుండి 5 గం॥ వరకు మిగతా థియేటర్లలో ఉ॥ 11 గం॥ నుండి మ. 1 గం॥ వరకు & సా. 4 గం॥ నుండి 6 గం॥ వరకు. —వందనా విలింస్ రిలీజ్

రేపే విడుదల! ఉదయం ఆటతో ప్రారంభం!

గమనిక: నవుంగ్, సురేష్, జ్యోతి (రామచంద్రాపురం) నందు మొదటి వారం రోజు 4 ఆటలు. జ్యోతి (రామచంద్రాపురం) నందు మొదటి రోజు 5 ఆటలు.
శుక్ర, శని, ఆదివారం రోజు 4 ఆటలు

ప్రకాష్ స్టూడియోస్



సంధ్య 70ఎంఎం ఎ/సి హైదరాబాద్ 11.00 | రాజేశ్వర్ ఎ/సి సికింద్రాబాద్ 2.15 | మీరా థియేటర్ ఎ/సి హైదరాబాద్ 6.00 9.00

రామ్ థియేటర్ ఎ/సి లాలాపేట 11.00 2.15 6.00 9.00 | సురేష్ 70ఎంఎం ఎ/సి సికింద్రాబాద్ 12.00 3.00 6.45 9.45 | రాజధాని 70ఎంఎం ఎ/సి దిల్‌సుక్‌నగర్

నవరంగ్ ఎ/సి కాందాగ్ 11.45 3.00 6.45 9.45 | సత్యం 70ఎంఎం ఎ/సి అమీర్‌పేట 11.00 2.00 6.00 9.00 | శోభన థియేటర్ ఎ/సి బాలానగర్ సోమవారం నుండి

కుమార్ 70ఎంఎం కాచిగూడ రోజూ 2 ఆటలు ఉ. 10.30 గం॥ మ. 1.30 గం॥ | శాంతి థియేటర్ ఎ/సి నారాయణగూడ ఉ॥ 11.30 గం॥

జ్యోతి థియేటర్ ఎ/సి రామచంద్రాపురం 9.30 12.00 3.00 7.00 10.00 | జెమిని ఎ/సి వరంగల్లు | సునీల్ ఎ/సి వరంగల్లు

శ్రీదేవి ఎ/సి కూనకాంత | సుందర్ ఎ/సి ఖమ్మం | అన్నపూర్ణ ఖమ్మం

నటరాజ్ నిజామాబాద్ | వెంకటేశ్వర కోదాడ | శకుంతల కోదాడ

అడ్వాన్సు బుకింగ్: సంధ్య 70ఎంఎం ఎ/సి నందు ఉ॥ 11 నుండి 1.00 వరకు 4.00 నుండి 5.00 వరకు గలదు. —దీప్తి పిక్చర్స్ విడుదల

విజయవంతమైన 17వ సంయుక్త వారం

గమనిక: ఈ చిత్రంలో క్రొత్తగా రాజేంద్రప్రసాద్‌పై ఒక పాట చేర్చబడినది. రోజూ 3 ఆటలు



అలపాటి రంగారావు సమర్పించు శ్రీసాధ్ ఆర్ట్ ప్రొడక్షన్స్

నాకూ పెళ్ళాం కావాలి

నిర్మాత: జి.మురళీమోహన్ నిర్మాత: యస్.పి.శివలింగేశ్వరరావు

శ్రీనివాస 35mm నారాయణగూడ 2.30 6.00 9.00 | సత్యరాజ్ 70ఎంఎం సికింద్రాబాద్ ఉదయం 11.30 గం॥కు

సత్యం 70ఎంఎం అమీర్‌పేట 2.30 6.30 9.30

మీరా ఎ/సి (హైదరాబాద్) ఉ॥ 11.15 గంలకు

రేపటి నుండి రామచంద్ర ఎ/సి మల్కాజ్‌గిరి 2.15 6.00 9.00

కాకతీయ 35ఎంఎం వరంగల్ ఉదయం ఆటలు | సుందర్ ఖమ్మం | అన్నపూర్ణ ఖమ్మం ఉదయం ఆటలు

—సురేష్ మూవీస్

విజయవంతమైన 50 వ రోజు

రోజూ 3 ఆటలు

గమనిక: ఈ చిత్రంపై ప్రసారమయ్యే ప్రత్యేక రేడియో కార్యక్రమాన్ని రేపు రాత్రి 9.30 గం॥కు హైదరాబాద్ వివిధభారతిలో వినే అనందింపగలరు.

శాంతి ఎ/సి హైదరాబాద్ 2.30 6.00 9.00

రాజేశ్వర్ సికింద్రాబాద్ ఉ॥ 11.30 గం॥కు | శ్రీదేవి ఎ/సి చిలకలగూడ 2.45 6.45 9.45

కాకతీయ 35ఎంఎం (వరంగల్) | కిన్నెరసాని ఖమ్మం

నటరాజ్ నల్గొండ | బాలకృష్ణ ఎ/సి కరీంనగర్ | నర్తకి ఎ/సి మహబూబ్‌నగర్

రేపటి నుండి వెంకటేశ్వర పటాన్‌చెరు

—సురేష్ మూవీస్

బుజుపు కాకపోతే...

(1 వ పేజీ తరువాయి)

శాసనసభలో సర్వశ్రీ శ్రీనివాసులురెడ్డి పూల సుబ్బయ్య, ఎం. శంకర్ ఇదే విషయమై ప్రశ్నించినప్పుడు ఈ అరోపణలు అన్నీ నిరాధారమైనవని ముఖ్యమంత్రి జవాబిచ్చారని అయన తెలిపాడు.

"మళ్ళీ ఇప్పుడు ఆ విషయాలనే మరోరకంగా తిరగదోడుతున్నారాయన విచారణ జరపమనండి. మరేం భరవా లేదు. రుజువుకాకపోతే అయన్ని రాజీనామా చేయాలని కోరను. పత్రికా ముఖంగా బహిరంగ క్షమాపణ చెప్పమని కోరుతున్నా" అని అయన అన్నాడు.

మాజీ శాసన సభ్యుడు శ్రీ వి. రామచంద్రారెడ్డిపై చేసిన అరోపణ కూడ అర్థరహితమైనదనీ. ఆ విషయం రామచంద్రారెడ్డి తనకు ఫోన్ లో చెప్పారని అయన సే. కొన్ని టూ భూసంస్కరణల అమలులో భాగంగా రామచంద్రారెడ్డి కొంత భూమి నీ, తాను 18 ఎకరాల భూమిని ప్రభుత్వానికి స్వాధీనం చేశామని చెప్పారు.

"మరి జమీందారు వంశానికి చెందినవాళ్ళం. నాతండ్రి జమీందారు అని చెప్పకానే శ్రీనివాసులురెడ్డి ఎంత భూమిని ప్రభుత్వానికి అప్పగించాడో చెప్పమనండి చూద్దాం" అని అయన ప్రశ్నించారు.

మాజీ శాసన సభ్యుడు, మాజీపార్లమెంటు సభ్యుడు శ్రీ వేమారెడ్డి శ్రీ పెంచలయ్య, శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ శ్రీనివాసులు రెడ్డి కొనసాగిస్తున్న అవినీతి కార్యకలాపాంపై దర్యాప్తు జరిపించమని గత కొద్ది నెలల క్రితం ముఖ్యమంత్రికి ఒకవిజ్ఞాపన పత్రాన్ని సమర్పించానని, అయినా దర్యాప్తుజరపకపోవడం, ఆ కోపంతోనే తమపై ఈ రకంగా దాడిచేస్తున్నారని శ్రీనివాసులు రెడ్డి పాల్పడుతున్నారని శ్రీ జనార్దనరెడ్డి విమర్శించాడు.

శ్రీ శ్రీనివాసులురెడ్డి ఇరిగేషన్ విభాగానికి ట్రాన్స్‌ఫర్లకు సంబంధించి 400 సిఫారసు ఉత్తరాలు రాశారనీ, అ ఉత్తరాలు ఇప్పటికీ అ డిపార్టుమెంట్‌లో వున్నాయనీ, అ ఫైల్స్ పరిశీలిస్తే ఎవరినుంచి ఎంత డబ్బు ఆయన సంపాదించాడో తెలుస్తుందని అయన పేర్కొన్నాడు.

నెల్లూరుజిల్లాలో నెలకు 20 రోజులు వుంటూ ఇప్పటి వరకు సుమారు 4 వేల శంకు స్థాపనలు చేసి ఒక్కొక్కటి రూపాయలు ప్రభుత్వదనాన్ని శ్రీ శ్రీనివాసులురెడ్డి దుర్వినియోగంచేస్తున్నాడనీ సహకార సంస్థలఎన్నికల సందర్భంగా ఓటర్ల తాలిబాను తారుమారు చేయవలసిందిగా అధికారులపై వత్తిడి తెస్తున్నారని అయన ఆరోపించాడు.

రవీంద్ర భారతిలో

28-5-87 గురువారం | సా॥ 6-30 గం॥లకు

'కూచిపూడి నృత్యం' కుమా॥ యామినీ కృష్ణమూర్తి, న్యూఢిల్లీ

అందరూ ఆహ్వానితులు

తెలుగు సమాచారము
ఆర్.పి./11/87

కమీషనర్
సాంస్కృతిక వ్యవహారాలశాఖ

నేడు టి.వి.లో

ఉ. 7.30 వందేమాతరం
ఉల్టాపుల్టా
హిందీ వార్తలు
వారానికో ప్రముఖ వ్యక్తి
గవ్ బే
ఇంగ్లీషు వార్తలు
మ. 12-45 యు. జి. సి. కార్యక్రమాలు
సా. 6.30 భాగ్యదర్శిని
6.55 సాహిత్యంలో శ్రీ
7.10 యువ-ప్రోగాం
7.20 బాప్ రె బాప్
7.30 తెలుగు వార్తలు
7.40 'ఆగదు ఉదయం'
8.10 చిత్రలహరి
8.40 హిందీ వార్తలు
9.00 అమృత్
9.30 ఇంగ్లీషు వార్తలు
9.50 నెహ్రూ
10.45 వాద్యసంగీతం
11.15 ప్రముఖ వార్తలు

తప్పకచూడండి

పాలికమంజులెట్టి సమర్పించు ఆర్టిస్టులంట్ ప్రొడక్షన్స్

తాయారమ్మ బాంధవయ్య

కామెడీ * హాస్యకావ్యం

ప్రమాదంలో మాతృదేశం!

దేశభక్తులారా కదలిరండి

ప్రతిపక్షాల ఐక్యత పేర దేశంలో అస్థిరత, అరాచకము సృష్టించడానికి సాగుతున్న మరో కుట్రను భగ్నంచేయండి. దేశసమగ్రత ప్రజాస్వామ్యాల పరిరక్షణకు యువత నడుంబిగించండి

రాజీవ్‌గాంధి నేతృత్వాన్ని బలపరచండి



ఈ క్లిష్ట కాలంలో దేశ ప్రజలను జాగృతంచేయడానికి ప్రదేశ్ కాంగ్రెస్[ఐ]యువజన కాంగ్రెస్ కమిటీఆధ్వర్యంలో తేది 30-5-1987 న సా॥ 3-30 గంటలకు ఎగ్జిబిషన్ మైదానం నుండి బ్రహ్మాండమయినప్రజా ప్రదర్శన.

సాయంత్రము 5-30 గం॥ రేడియో స్టేషన్ హాకా మైదానంలో బహిరంగ సభ

అఖిల భారత యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ అనంద్ శర్మ యం.పి.
కేంద్ర పరిశ్రమల మంత్రి, పి.సి.సి. అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు
పి. సి. సి. సంయుక్త కార్యదర్శి శ్రీ వి. హన్మంతరావు
ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రసంగించెదరు.

—వాలిన సూర్య భాస్కరరావు [అం.ప్ర. యువజన కాంగ్రెస్ అధ్యక్షులు]

ముఖ్య ప్రకటన!

ప్రస్తుతం తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని నివారించేందుకు నిర్మాతలమండలి తీసుకున్న నిర్ణయాల పట్ల నా సందేహాలను వ్యక్తం చేస్తూ..... నేను ఆంధ్రపత్రికలో ప్రచురించిన ఆర్టికల్ పరిశ్రమలోని పెద్దల మనసు నొప్పించినదని తెలుసుకొని మిక్కిలి విచారిస్తున్నాను! పరిశ్రమలో నా స్థానం మిక్కిలి స్వల్పమైనదని నాకు తెలుసు! అలాగే - పరిశ్రమ పట్ల నాకుగల విధేయత గురించి కూడా పెద్దలందరికీ తెలుసు! నిర్మాతలమండలి నిర్ణయాలను నేను ప్రశ్నించినది - కేవలం అవగాహనలోపం వల్లనే కానీ... పరిశ్రమ నిర్ణయాలను ప్రతిఘటించాలన్న ఉద్దేశం కాదు!

ఏది ఏమయినా—
నా ప్రకటన తొందరపాటుతో కూడుకున్నదన్న నిర్మాతల మండలి తీర్మానంతో ఏకీభవిస్తూ.... కార్యనిర్వాహక కమిటీకి.. నా క్షమాపణను సవినయంగా తెలుపుకుంటున్నాను! పరిశ్రమ శ్రేయస్సు దృష్ట్యా... నిర్మాతల మండలి తీసుకొనే - ఏ నిర్ణయానికయినా - సదా బద్ధుడనై వుంటానని సవినయంగా మనవి చేస్తూ... సెలవు తీసుకుంటున్నాను!

మీ— గీతాకృష్ణారావు

గీతా పబ్లికేషన్స్ • సుధా అడ్వర్టైజర్స్

మన "అన్న" నందమూరి తారకరామారావు గారు, అవతరించిన ఈరోజు, తెలుగుజాతి తరించిన రోజు, తెలుగు వెలుగు జనించిన రోజు, "నటరత్న"కు శుభాభివందనాలు అందిస్తున్నాడు "యువరత్న" నటించిన "ముద్దుగోపాలుడు"

త్వరలో!

S. గోపాల్ రెడ్డి B.Sc (Ag)

K.V. మహాదేవన్, K.S. కోటి, గణేష్ పాత్రో, పి.నారాయణ, K. సత్యం, సాయిచంద్, శివనుబ్రమణ్యం, పెదకామలింగేశ్వరరావు, C. వెంకటేశ్వరరావు

కోడి రామకృష్ణ